ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, ఏప్రిల్ 4, 2007

1వ శా. ప. I స. వాల్యూం -- I నంబరు --3

శక సంవత్సరము - 1929, చైత్రం - 14

**WEDNESDAY, THE 4th APRIL, 2007**

**1 L.C. I S. VOL-- I No. - 3**

**14 - Chaitra, 1929 - S.E.**

#

శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పాలడుగు వెంకటరావు<br>శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీమతి పుల్లా పద్మావతి<br>శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు

అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )

(మొదటి సమావేశము ః మూడవ రోజు )

**బుధవారము, ఏప్రిల్ 4, 2007**

సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది

( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. సభా సమక్షము నందు పెట్టబడిన పత్రము
3. సభా కార్యక్రమం
4. ప్రకటనలు
    1. ఉపాధ్యక్షుల ప్యానల్ గురించి
    2. 3వ తేదీ గవర్నర్‌గారు చేయు ప్రసంగం గురించి
    3. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఎమెండ్‌మెంట్స్ స్వీకరించు గడువు గురించి
5. సభా కార్యక్రమము
6. గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మరియు చర్చ
7. సభా కార్యక్రమము
8. అధికార తీర్మానము

    తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సెస్పెన్షన్ గురించి
9. గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)
10. ప్రభుత్వ తీర్మానములు

    ఒ.బి.సి. మరియు ముస్లిం రిజర్వేషన్‌ల గురించి (ఆమోదించబడినవి)
11. గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)


--------

## సభా కార్యక్రమము

MR. CHAIRMAN: I have received one adjournment motion. The Adjournment Motion given notice of by Sri Bommidi Narayana Rao and Sri Y.V.B. Rajendra Prasad regarding the need to express solidarity for the State Bandh organized for implementation of OBC Reservations has been disallowed.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO TELUGUDESAM PARTY)

Yesterday, we have discussed at length. ఈ వాయిదా తీర్మానాలకు తావివ్వకుండా కొత్త పద్ధతిలో పోదామనుకున్నాం . అయినప్పటికీ మామూలుగా వాళ్లు వాయిదా తీర్మానం ఇచ్చారు, సంతోషం . కాని I am disallowing the adjournment motion. అందరూ కూడా ఈ పాలసీకి, ఓబిసి రిజర్వేషన్‌కు మద్దతు తెలుపుతున్నారు. ఇప్పుడు మనం గవర్నర్ అడ్రస్‌కు ధన్యవాదాలు తెలిపే విషయంపై మాట్లాడుదాం . దీంట్లో వివరంగా అన్ని విషయాలు సావధానంగా మాట్లాడుకోవచ్చు . అందువల్ల I am going to give maximum time so as to enable you to discuss the subject raised under adjournment motion. Now, let us go to the agenda item. మిమ్ములందరినీ సిన్సియర్‌గా అప్పీల్ చేస్తున్నాను, ఇలాంటి వాటికి తావివ్వకుండా మనం కొత్త పంథాలో పోదాం, మంచి సంప్రదాయాలు నెలకొల్పుదాం . ఎగువ సభ ఉన్నతంగా వుంది, ఉన్నత ప్రమాణాలతో ముందుకు సాగుతోందని నలుగురికి తెలిసేలా మనం వ్యవహరించాలని నిన్ననే అనుకున్నాం కదా . గవర్నర్స్ అడ్రస్‌కు ధన్యవాదాలు తెలిపే విషయంపై చర్చ వుంది కాబట్టి అందులో అన్ని విషయాలు మాట్లాడండి . దీనికి మనం రెండు రోజులు కేటాయించాం , దాదాపు ఏడు గంటల సమయం కేటాయించాం కాబట్టి అందులో మాట్లాడండి.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, ఈ సభా సాంప్రదాయాలకు లోబడి, ప్రస్తుతం ఈ అంశం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఓబిసి రిజర్వేషన్‌పై ............

శ్రీ ఆర్ . గోపీనాథ్ : సార్, మేము కూడా బి.సి. లమే. అక్కడ అసెంబ్లీలో ఎంఎల్‌ఏలు ఆవిధంగా చేస్తున్నారు , కాని మనం ఇక్కడ అలా చేయకూడదని అనుకున్నాం . ఆవిధంగా అనుకున్న తర్వాత మళ్లీ ఈవిధంగా వ్యవహరించడం ఎంతవరకు న్యాయం? మేము కూడా బి.సి. లమేనండీ.

MR.CHAIRMAN : No discussion on the adjournment motion.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : సార్, ఇటువంటి ఆరోపణలు చేయడం చాలా తప్పు . ఈరోజు ఓబిసి రిజర్వేషన్‌కు సంబంధించి రాష్ట్రమొత్తం కూడా బంద్ పాటిస్తోంది........

MR. CHAIRMAN: I have disallowed your adjournment motion. The entire House including the Government is behind the rule of reservation.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను, మనమందరమూ ఛైర్మన్‌గారు చేసిన అప్పీల్‌ను గౌరవించాలి. ఇప్పుడు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపై తీర్మానంపై చర్చ జరగాలి.

మీరిచ్చిన వాయిదా తీర్మానం ఇప్పటికే తిరస్కరించబడింది . Please, cooperate with the Chair. లేకుంటే మేము కూడా అదే సబ్జెక్ట్ మీద మాట్లాడవలసి వస్తుంది.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : మాట్లాడాలనే కదా చెప్పేది. అధ్యక్షా, ఈరోజు రాష్ట్రం మొత్తం కూడా ఓబిసి రిజర్వేషన్ మీద ఆందోళన వ్యక్తం చేస్తూ బంద్ పాటిస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో మనం ఇక్కడ సభ జరుపుకుంటే పబ్లిక్‌కు ఎటువంటి మెస్సేజ్ పోతుందో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. Please allow me to take up the business as per the agenda.

(INTERRUPTIONS)

Now, the Paper listed on the agenda is deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షములో పెట్టబడిన పత్రము

1. A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 3rd April, 2007.

## సభా కార్యక్రమము

మిస్టర్ ఛైర్మన్ : ఎగువ సభను ఉన్నత ప్రమాణాలతో నడుపుకోవాలని మనమందరమూ నిన్ననే అనుకున్నాం, ఆవిధంగా అనుకుని 24 గంటలు కూడా కాలేదు, ఈవిధంగా వ్యవహరించడం సమంజసం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన అంశం .

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, బలహీన వర్గాలకు సంబంధించిన అంశంపై మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సభ్యులు – ఓబిసి రిజర్వేషన్ యధాతథంగా అమలు చేయాలి, బడుగు బలహీన వర్గాలకు తిరోగమనం – కాంగ్రెస్‌కేమో పురోగమనం ..... అని వ్రాసి వున్న ప్లకార్డులను సభలో ప్రదర్శించారు.)

మిస్టర్ ఛైర్మన్ : సభను హుందాగా నడుపుకుంటూ, ఎగువ సభ సమున్నతమైన, ఆదర్శవంతమైన సభ అని మనమందరమూ ఎస్టాబ్లిష్ చేద్దాం . మీరు ఇచ్చిన వాయిదా తీర్మానం చాలా పవిత్రమైనది, ఆ తీర్మానానికి సంబంధించి you have expressed your solidarity. The entire House is expressing its solidarity and they are behind the adjournment motion and supporting the rule of reservation.

(INTERRUPTIONS)

The entire House including the treasury benches are supporting the cause. Now, please allow me to take up the agenda item. Now, I have an announcement to make.

(INTERRUPTIONS)

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, మీమీద గౌరవంతో ఈ ప్లకార్డులను క్రింద పెడుతున్నాం . అయితే ఈ ఓబిసి రిజర్వేషన్‌కు సంబంధించి........

MR. CHAIRMAN: I express my thanks for taking new stand in this House.

శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్ : (కృష్ణా) అధ్యక్షా, రాష్ట్ర ప్రజలందరి అభిప్రాయాలను గౌరవిస్తూ ఈరోజు మనం సభను వాయిదా వేసుకుంటే బాగుంటుంది. ఎలాగూ రాష్ట్ర ప్రభుత్వం కూడా తన సంఘీభావాన్ని ప్రకటించింది కాబట్టి .....

మిస్టర్ ఛైర్మన్ : రాత్రంతా రామాయణం విని రామునికి సీత ఏమవుతుందని అడిగినట్లుగా వుంది మీ వ్యవహార శైలి. ఉన్నతంగా వ్యవహరించాలని నిన్ననే అనుకున్నాం కదా . చాలా ఉన్నతంగా మాట్లాడారు, ఆవిధంగా పోతే బాగుంటుందని I have received number of calls from different districts and from all over the state. చాలా బాగుంది, ఆవిధంగా ముందుకు వెళ్లండన్నారు. ఆ బాధ్యత నాకు ఇచ్చారు. ఆ దిశలో సభను కండక్ట్ చేస్తున్నాను, మీరందరూ కూడా చెప్పారు ఆవిధంగానే నడుచుకుందామని. Let us not deviate from that. Please resume your seats.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : ఓబిసి రిజర్వేషన్‌కు రాష్ట్రం మొత్తం సంఘీభావాన్ని వ్యక్తం చేస్తోంది కాబట్టి ఈ పెద్దల సభ కూడా తన సంఘీభావాన్ని వ్యక్తం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పొంగలేటి సుధాకర్ రెడ్డి : శాసనమండలే అనవసరమన్న మీ నాయకుణ్ణి ............

శ్రీ బొమ్మిడి నారాయణరావు : సభలో లేని వారి గురించి మాట్లాడడం భావ్యం కాదు.

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ చెరుపల్లి సీతారాములు : ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని తీసుకోండి అధ్యక్షా .

MR. CHAIRMAN: I am going to give adequate time for speaking on this subject. Now, all of you please resume your seats.

శ్రీ బి. మోహన్ రెడ్డి : (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ అండ్ కరీంనగర్) అధ్యక్షా, ఈరోజు స్కూల్స్, కాలేజీలకు సెలవులిచ్చి, చివరికి పరీక్షలు కూడా వాయిదా వేశారు, ప్రభుత్వానికి ఓబిసి ల మీద గౌరవం ఉందని చెప్పడానికి ఇదే మంచి నిదర్శనం . ఓబిసి రిజర్వేషన్‌కు కట్టుబడి వున్నాం, సభ సజావుగా జరగాలని కోరుతున్నాం .

మిస్టర్ ఛైర్మన్ : మీ అందరి సహకారంతో ... yesterday, I have deviated and accommodated all of you for participating in the discussion. Let us set a new example and new path. I am appealing, please resume your seats. I will talk to the Chief Minister, I will talk to the Government and I will try to give maximum time.

డా. కె. నాగేశ్వర్ :(మహబూబ్‌నగర్,ఆర్.ఆర్. అండ్ హైదరాబాద్) అధ్యక్షా, ఇక్కడ మనమే ఒక తీర్మానం చేద్దాం . ఓబిసి రిజర్వేషన్‌కు సంబంధించి శాసన మండలి కూడా తీర్మానాన్ని ఆమోదించిందనే పేరు వస్తుంది.

శ్రీ చుక్కా రామయ్య : (వరంగల్, ఖమ్మం అండ్ నల్గొండ) ప్రభుత్వం వైపు నుంచే ఈ విషయంపై ఒక తీర్మానం పెట్టి ఆమోదించమని చెప్పండి.

మిస్టర్ ఛైర్మన్ : ఈ ఎగువ సభ కొత్త పంథాలో నడవడానికి, సమాజానికి ఈ సభ ద్వారా ఒక మంచి మెస్సేజ్ పోవడానికి గౌరవ సభ్యులందరూ సహకరించండి . Please resume your seats.

(INTERRUPTIONS)

ఉ.10.10

మనం కొత్త పంథాలో పోదామని అనుకున్నాము కదా. 24 గంటలు కాలేదు what is the message that will go to the people? Please resume your seats.

శ్రీ కె. రోశయ్య: గౌరవ సభ్యులకు మనవి చేసేది ........

(అంతరాయం)

SRI PUVVADA NAGESHWARA RAO: The House is not in order.

మిస్టర్ ఛైర్మన్: మనం ఇద్దరం కూడా హౌస్‌లోకి రాకముందు మాట్లాడుకున్నాము. మీరు సీనియర్ లీడర్. కొత్త పద్ధతిలో పోదాము . అయినా ఇలా చేస్తే ఎలా? The Government is fully aware of the situation. Today, they have declared holiday and they have expressed solidarity for this Bandh on OBC Reservations.

శ్రీ పి. నాగేశ్వరరావు: మీ ద్వారా టిడిపి సభ్యులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం ఇక్కడ ఉన్న పార్టీలు, వ్యక్తులు, మేధావులు అందరూ కూడా మన రాష్ట్రంలో దేశంలో కూడా 27 శాతం రిజర్వేషన్సు కూడా అంగీకరించారు. వారి ఆవేదన ఎక్కువగా తెలపాలని దే హేవ్ ప్రొటెస్టెడ్. నేను ఒకసారి చెప్పాను. When the Leader of the House is on his feet, everybody should honour him. Now, we do not have Leader of Opposition, they will nominate him tomorrow or day after tomorrow. When the Leader of Opposition rises to speak, certainly all of us will honour him. When the Hon'ble Minister for Finance & Legislative Affairs is on his feet, you have given given him permission and he must be given a chance. అప్పీల్ చేసిన తరువాత వారు కూడా ఏదైనా ప్రతి స్పందన ఉంటే చూసి ప్రొటెస్ట్ చేయవచ్చు. ప్రొటెస్ట్ చేయాలంటే చాలా మార్గాలున్నాయి. హౌస్‌ను నడవనివ్వక పోవడమే ప్రొటెస్ట్ కాదు. మనం కొత్త సాంప్రదాయం సృష్టించుదాము. మన కోపతాపాలుంటే, ఆగ్రహం ఉంటే ఇన్ ది సేమ్ టైమ్ బిజినెస్ నడవడానికి కావలసిన ఏర్పాట్లు చేద్దాము. వారు చెప్పవలసింది చెప్పని వ్వండి. వారికి అవకాశం ఇవ్వండి. Let the people know as to what we are doing here.

శ్రీ కె. రోశయ్య: నేను తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేసేది ఏమిటంటే, ఏదైనా భిన్నమైన అభిప్రాయం ఉంటే వాదప్రతివాదాలు గట్టిగా మాట్లాడడం కాని నిరసనలు మొదలైనవి ఉంటాయి. ఈ విషయానికి సంబంధించినంత వరకు ఒబిసి రిజర్వేషన్సు పైన మనకు ఎవరికీ భిన్నమైన అభిప్రాయం లేదు. ఈ ప్రభుత్వం ఒబిసి రిజర్వేషన్ కావాలని కోరడమే కాకుండా రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో శాసనసభ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుగారు మిగిలిన అనేక మంది నాయకులను వెంట పెట్టుకొని వెళ్లి ప్రధాన మంత్రిని కలిసి సుప్రీంకోర్టులో ఇంటీరియమ్ ఆర్డర్ వచ్చిన తరువాత ఒబిసి రిజర్వేషన్ యొక్క సంధిగ్ధ పరిస్థితిని సరిదిద్దడానికి గట్టిగా ప్రయత్నం చేయాలని కోరి రావడం జరిగింది. మనం శాసనసభలో తీర్మానం కూడా చేశాము. ఇక్కడ గౌరవనీయులు చుక్కారామయ్యగారు, నాగేశ్వరరావుగారు మనం కూడా ఒక తీర్మానం చేద్దామని పెద్దలు ఒకే మాట అన్నారు. తమ అనుమతితో చేసుకుందాము. జరుగుతున్న సమ్మెకు సంబంధించినంత వరకు ప్రభుత్వం సానుభూతిని ప్రదర్శించి నిన్న మన ప్రాంగణంలో సానుభూతితో బ్యాక్‌వర్డ్ క్లాస్ మినిస్టర్ శ్రీనివాస్‌గారు మాట్లాడుతూ ఆర్‌టిసి సర్వీసులను రద్దు చేయమని చెప్పారు. ఎగ్జామినేషన్సును పోస్ట్‌పోన్ చేయమని ముఖ్యమంత్రిగారు ఉత్తర్వులు ఇచ్చారు. ఇక్కడ మనం బంద్‌కు వ్యతిరేకం కాదు. సాలిడారిటీ ఎక్స్‌ప్రెస్ చేయడానికి రెండు, మూడు పద్ధతులున్నాయి. మనం కొత్తగా సభ పెట్టుకున్నాము. ఈ రోజు బంద్ ఉంటుందని మనం అనుకోలేదు. ఇవన్నీ కౌన్సిల్ వచ్చిన తరువాత పరిణామాలు. మనం మొన్నటి రోజు ప్రమాణస్వీకారోత్సవం పెట్టుకున్నాము. నిన్న ఛైర్మన్‌గారి ఎన్నిక, సాయంత్రం ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్‌గారి ప్రసంగం జరిగింది. శాసన మండలి కొత్తగా ఏర్పడింది. కొంతమంది ఇది ఉపయోగం లేదని అంటున్నా, ఉపయోగం ఉందని అంటూ శాసనమండలిని ఏర్పాటు చేశాము. దీనికి ఉన్న ప్రాధాన్యత తొలి రోజున ఇలా చేస్తే , ఒకపక్క భిన్నమైన అభిప్రాయాలుంటే మనం వాటికి దోహదపడే విధంగా వ్యవహరించవద్దని నా మనవి. మనందరం కూర్చుని తప్పకుండా తీర్మానం చేద్దాము. అంతేకాదు, గౌరవనీయులైన గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఒకరు ప్రతిపాదించి మరొకరు దానిని బలపరిచిన తరువాత ప్రధానంగా అన్ని పార్టీల వారు మాట్లాడాలి. న్యాచురల్‌గా తెలుగుదేశం పెద్ద పార్టీ అని అనుకుంటున్నాము. దానికి సంబంధించిన నాయకులు ఒకరిద్దరు మాట్లాడుతారు. ఏడు గంటలు ఫుల్‌టైమ్ ఉంది. మనం మాట్లాడే మొదటి మాట ఈ రిజర్వేషన్ గురించి చెప్పండి. ఎవరూ అభ్యంతరం చెప్పరు. మనం ప్రధానమంత్రికి చెప్పింది మనం తీర్మానం చేసిన దానికి తోడుగా పటిష్టమైన దానిని చెప్పండి. It helps the Government of India to proceed further. వారు స్పష్టంగా చెబుతున్నారు. మేము ఉన్నత స్థాయిలో ప్రధానమంత్రి, అర్జున్ సింగ్‌గారిని కలిసి మాట్లాడాము. వారు ప్రముఖులతో మాట్లాడుకొని దీనిని ఎలా రిజాల్వ్ చేయాలో , ఒబిసి రిజర్వేషన్ అమలు జరిగేలా చూడడానికి ఏర్పడిన అవరోధాన్ని తొలగించడం ఎలా? అనేదాని మీద కాన్‌సంట్రేట్ చేసి పరిశీలన చేస్తున్నప్పుడు దానికి మద్దతుగా ఉందాము. మద్దతు అనేది మనం ఇక్కడ నుండి ఢిల్లీకి ప్రయాణం చేయనక్కర లేదు. Let us proceed with the business. శాసనమండలిలో తొలిరోజే చర్చ లేకుండా అడ్జర్న్ చేస్తే బయటకు ఏమి సంకేతాలు వెళతాయి? శాసనమండలి ఇందుకేనా ఉంది? అని అంటారు. ఎవరైతే ఉపయోగం ఉండదని అన్నారో వారి వాదనలు, వారి ఆలోచనలకు మనం కూడా బలపరిచిన వారం అవుతాము. దానిని దృష్టిలో పెట్టుకొని లెటజ్ ప్రొసీడ్. అడ్జర్న్‌మెంట్ మోషన్ నిబంధనలు మీకు తెలుసు. నిన్న కూడా అనుకున్నాము. ఈ రోజు క్వశ్చన్ అవర్ లేదు. కాబట్టి తొలుత అడ్జర్న్‌మెంట్ మోషన్ ప్రస్తావన వచ్చింది కాబట్టి క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఏదైనా ప్రధానమైన అంశం మరొక విధానంలో చర్చించడానికి ప్రస్తావనలోకి తీసుకురావడానికి వీలు లేని అంశానికి మాత్రమే మనం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాలి. కొత్త కల్చర్ ఏర్పాటు చేద్దాము. ముఖ్యంగా అందరి మాటలు వింటూ ఉన్నాము. తెలుగుదేశం పార్టీ

వారికి మనవి చేసేది మీరు కూడా సహకరించి మీరు మాట్లాడే సంధర్భంలో మీ వాదన గట్టిగా వినిపించండి. మీ ధోరణి ఎలా అయితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది, ఎలా ఒబిసిలకు న్యాయం జరుగుతుందనే మాట స్పష్టంగా చెప్పండి. మనం హుందాగా ఉండి, గౌరవాన్ని పెంచుకుందాము.

ఉ. 10.20

మిస్టర్ ఛైర్మన్: దీనిపైన మళ్లీ చర్చ అంటే అడ్జర్న్‌మెంట్ మోషన్ పైన చర్చ అన్నట్లు ఉంటుంది. వారు చాలా చక్కగా చెప్పారు. ఒ.బి.సి రిజర్వేషన్స్ కావాలి, బంద్ సక్సెస్ కావాలని సభ ఏకగ్రీవంగా చెప్పిన తరువాత ....

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్, మా పార్టీ తరపున మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: Please sit down. దీని మీద డిస్కషన్ అంటే ఎట్లా? I have not allowed your Adjournment Motion. దాని పై కన్సర్న్డ్ మినిస్టర్ గారు తమ అభిప్రాయాన్ని చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా ఉన్నారు. అందరి ఎదుట ఈ ఒ.బి.సి రిజర్వేషన్స్ కావాలి, బంద్ సక్సెస్ కావాలని చెప్పారు.

(అంతరాయం)

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : మా ఆల్టర్నేట్ సజెషన్స్ మీరు వినండి.

మిస్టర్ ఛైర్మన్: అందరూ దీని పైన మాట్లాడడం ఎందుకండి? I am not allowing. Please sit down. All of you please sit down.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, సభ అభిప్రాయాన్ని గౌరవించాలనే ఆలోచన మాకు కూడా ఉంది. మా మాట కూడా వినాలి కదా. ఇది దాదాపు కోట్లాది మంది పీడిత, దాడిత ప్రజానీకం ....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: రాజేంద్రప్రసాద్ గారు I am not allowing.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: ఎగ్జామినేషన్స్ పోస్ట్‌పోన్ చేశారు. శాసనసభ అడ్జర్న్ అయ్యింది. దీని మీద తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలి.

## ప్రకటనలు

### 1. ఉపాధ్యక్షుల ప్యానల్ గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice Chairmen for the First Session:

1. Sri Paladugu Venkata Rao
2. Sri Mohammad Jani
3. Smt. Pulla Padmavathi
4. Sri P. Yadagiri

## 2. 3వ తేదీ గవర్నర్‌గారు చేయు ప్రసంగం గురించి

(2) I have to acquaint the House that on 3rd April, 2007, the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House."

## 3. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఎమెండ్‌మెంట్స్ స్వీకరించు గడువు గురించి

(3) I have to announce to the House that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature upto 1.00 PM on 9th April, 2007.

Now, Sri Palvai Govardhan Reddy proposes the Motion.

(అంతరాయం)

పల్లె రఘునాథరెడ్డి గారు! ఇది బాగోలేదండి.

(అంతరాయం)

I am not allowing. Please resume your seat. మనం ఒక సాంప్రదాయం ప్రకారం వెళ్దాము. I think it will be ...

(అంతరాయం)

## సభా కార్యక్రమము

It is up to you. Let the ...

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్, సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: నేను మాట్లాడతాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: ఏకగ్రీవంగా .....

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మనం ప్రొసీజర్‌ను ఫాలో అవుదాము. గవర్నర్ గారి ప్రసంగం అయిన తరువాత ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రపోజ్ చెయ్యడం, దానిని సెకండ్ చెయ్యడం ఉంటుంది. శాసనసభలో చేసినట్లుగా తీర్మానాన్ని ప్రతిపాదిస్తాము. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఇంకొకటి ఏమిటంటే, ఆలస్యం చేసినందు వల్ల ప్రభుత్వానికి వచ్చే లాభం ఏమీ లేదు. అట్లాంటి అపేక్ష లేదు. మనం సభని, కొన్ని ప్రొసీజర్స్‌కి అనుగుణంగా నడుపుకోవాలి. మనకు కొన్ని నిబంధనలున్నాయి. నిబంధనలలో భాగంగా గవర్నర్ గారి ప్రసంగం అయిన తరువాత, ప్రభుత్వంలో ఎవరున్నా కూడా ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించడం,

దానిని బలపరచడం సాంప్రదాయంగా, చట్టపరంగా వస్తున్నటువంటిది. అది అందరికీ తెలుసు. తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. తీర్మానం ప్రతిపాదన, దానిని బలపరచడం అవ్వగానే వారు కోరిన విధంగానే చేద్దాము. పెద్దలు రామయ్య గారి తీర్మానాన్ని ప్రవేశపెట్టమన్నారు. ఇదివరకూ శాసనసభలో చేసాము. అదే తీర్మానాన్ని శాసన మండలిలో కూడా చేద్దాము. జాప్యం అనే ప్రశ్నే లేదు.

(INTERRUPTIONS)

MR. CHAIRMAN: You await couple of minutes. మోషన్ మూవ్ చేస్తారు, సెకండ్ చేస్తారు. తరువాత మనం మాట్లాడదాము. Now, P. Goverdhan Reddy ......

(INTERRUPTIONS)

అవును మూవ్ అవుతుంది. It takes a couple of ....

## గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మరియు చర్చ

SRI P. GOVERDHAN REDDY: Sir, I beg to move:

That the Address be presented to the Governor as follows:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this First Session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Members of Legislative Council on 03.04.2007."

SRI MOHAMMAD JANI: Sir, I am seconding the Motion.

MR. CHAIRMAN: Motion moved. Now discussion on the Motion.

(INTERRUPTIONS)

Please sit down. మీరు కూర్చోండి. Please resume your seats. Rajendra Prasad garu, please sit down. If you sit down I will ....

మహ్మద్ జాని: అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని గోవర్ధన్ రెడ్డి గారు ప్రవేశపెట్టారు. దానిని బలపరుస్తూ మోషన్ మూవ్ చేసాను. మీరు పర్మిషన్ ఇస్తే నేను డీటెయిల్డ్‌గా కొన్ని విషయాలు మాట్లాడుతాను.

(INTERRUPTIONS)

మిస్టర్ ఛైర్మన్: తీర్మానం వస్తుందని నేను చెబుతున్నాను కదా.

(INTERRUPTIONS)

SRI P. GOVERDHAN REDDY: As regards the Council, many other States like Punjab are following ....

(INTERRUPTIONS)

మిస్టర్ ఛైర్మన్: మీరు కూర్చోండి తరువాత తీర్మానం వస్తుంది.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి: అధ్యక్షా, నాతో మీకున్న ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి అంతరాయం కొనసాగిస్తూనే ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: గౌరవ మంత్రివర్యులు హామీ ఇచ్చారు. Entire House has agreed. The Resolution is already drafted. It is coming with the covering letter. It takes some more time. Meanwhile, ......

(INTERRUPTIONS)

శ్రీ కె. రోశయ్య: నారాయణ రావు గారు, మీరు చాలా పెద్దలు. సాయంకాలం దాకా మాట్లాడడం అనేది దేవుడెరుగు. మనకు ఒక పద్ధతి ఉంది. తీర్మానం రెడీగా ఉంది. దీనికి కవరింగ్ లెటర్ పెట్టి ఇవ్వాలి, టైప్ చెయ్యాలి కదా!

(INTERRUPTIONS)

మేము అక్కడ ప్రకటించలేదు. మీ లాంటి వాళ్ల ఆగడాల వల్ల శాసనసభ అడ్జర్న్ అయ్యింది.

ఉ.10.30

## సభా కార్యక్రమము

అధ్యక్షా, మీరు మాట్లాడుతున్నప్పుడు సభ ఆర్డర్‌లో ఉండాలి గదా. వారు సీట్లో కూర్చోలేదు. 5 నిమిషాలు ఓపిక పట్టలేరా?

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ పిసుధాకరరెడ్డినుంచి అంతరాయం)

శ్రీ బొమ్మిడి .నారాయణరావుః అధ్యక్షా, రాష్ట్రంలో బీసీల జనాభా 80 శాతంవరకు ఉన్నారు. శాసనసభలో ప్రభుత్వం ఓబీసీల రిజర్వేషన్లకు సంబంధించి మద్ధతు పలికి శాసనసభను వాయిదా వేసి ఇక్కడకు వచ్చారు. అదే సాంప్రదాయాన్ని ఇక్కడ కూడా పాటించవచ్చు కదా.

శ్రీ కె.రోశయ్యః మీలాంటివారి ఆగడాల వల్ల శాసనసభ వాయిదా పడింది.

శ్రీ వై.బి.రాజేంద్ర ప్రసాద్ః అధ్యక్షా, ఓబీసీల గురించి మాట్లాడితే ఆగడాలు చేసినట్లా?

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ః (కృష్ణా అండ్ గుంటూరు ) అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఇలా మాట్లాడడం భావ్యమా?

(అంతరాయం)

శ్రీ వై.బి.రాజేంద్ర ప్రసాద్ః అధ్యక్షా, ఆయనకు ఆ అర్హత ఉందా?

MR. CHAIRMAN: Please resume your seats. Assurance is given by the Government in respect of OBC. Now, discussion on the Motion of Thanks. Please resume your seats.

శ్రీ పల్లె .రఘునాథరెడ్డిః అధ్యక్షా, రాష్ట్ర ప్రజలు దీనికోసం ఎదురు చూస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ః మోషన్ మూవ్ అయింది. సెకండ్ చేశారు. దాని తరువాత motion is coming before the House.

డా.కె.నాగేశ్వర్ః అధ్యక్షా, అందరికీ ఆమోదయోగ్యమైన సజెషన్ చెబుతున్నాను.

(శ్రీ పి.సుధాకరరెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ పి.యాదగిరిః అధ్యక్షా, మాటి మాటికీ మా నాయకుడి పేరు ఇక్కడ తీసుకరావద్దు.

డా.కె.నాగేశ్వర్ః అధ్యక్షా, ఏకాభిప్రాయం ఉన్న అంశంమీద రాజకీయం చేయడం బాగాలేదు. ప్రపోజ్ చేసేవారు, బలపరచేవారందరూ దయచేసి సంక్షిప్తంగా తెలపమని ప్రపోజ్ చేసినట్లయితే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది. కావాలంటే తరువాత డిబేట్ చేయవచ్చు.

(అంతరాయం)

Sri K.Bapi Raju: Chairman Sir, Through you I request the Hon'ble Members ఎందుకంటే తీర్మానం ప్రవేశపెట్టడం, బలపరచడం జరిగింది. నాగేశ్వర్ గారు కూడా ఈ రకంగా మాట్లాడం ఆశ్చర్యంగా ఉంది. సభ ఈ రోజే మొదలయింది. Let us have a very useful starting. ..........

మిస్టర్ ఛైర్మన్ః మీకు ఒక విషయం చెబుతున్నాను. You please sit down. Please resume your seats. You are standing continuously, whereas the other Members....................

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, తీర్మానాన్ని గోవర్ధనరెడ్డిగారు ప్రవేశపెట్టడం, మహ్మద్ జానీగారు బలపరచడం జరిగింది. గవర్నర్ ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపేందుకు చర్చ మొదలైంది.

మిస్టర్ ఛైర్మన్ః మీరు అలా అనుకుంటే ఎట్లా?

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, ఇప్పుడున్న ఓబీసీల రిజర్వేషన్ల సమస్య చాలా సున్నితమైనది. రాష్ట్రానికి కూడా సంబంధించిన సమస్య. దీనిమీద ఏకగ్రీవ తీర్మానం చేయండి. ప్రతి పార్టీ నుంచి ఒక్కరిని ప్రసంగించడానికి అనుమతించండి.

Mr. Chairman: Please resume your seats. If you want to insist, I will adjourn the House. మీరు కూర్చోండి.

శ్రీ వై. వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ః అధ్యక్షా, ఓబీసీల సమస్యకన్నా పెద్ద సమస్య ఏముంది? అటువంటి సమస్య ఏదైనా ఉంటే సభలో చర్చించండి, లేదా వాయిదా వేయండి.........

Mr. Chairman: I am asking all of you. Kindly resume your seats, so that Sri Goverdhan Reddy....

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, వారు పట్టిన పట్టుకు మార్పు లేకుండా, ప్రభుత్వం చెప్పినా, సభలో ఉన్న పెద్దలందరూ చెప్పిన తరువాత కూడా వారు వినడానికి సిద్ధంగా లేరు. వారు అధికారంలో ఉన్నప్పుడు వారెప్పుడూ ఓబీసీల రిజర్వేషన్ల గురించి ఒక్కసారి కూడా ఎత్తలేదు. కానీ ఇప్పుడు సభా కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. వారు సభా కార్యక్రమాలను నిర్వహించడానికి తోడ్పాటు నందిస్తారా, లేదా సభను ఆర్డర్‌లోకి తీసుకరావడానికి మీరు అనుమతించండి. సభా కార్యక్రమాలను అడ్డగిస్తున్నవారిని బయటకు పంపి సభా కార్యక్రమాలను నడుపుకుందాం .

(తెలుగుదేశం సభ్యులనుంచి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః నారాయణరావుగారూ, మినిస్టర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం, అధికార పక్షం ఏకాభిప్రాయంమీద ఉన్నారు. తరువాత మోషన్ మూవ్ చేసి సెకండ్ కూడా చేశారు. నాలుగు మాటలు మాట్లాడిన తరువాత మీకు ఇష్టం లేకుంటే ఏమి జరుగుతుందో వారు చాలా స్పష్టంగా చెప్పారు. కాబట్టి మీకు అవకాశం ఇస్తాను, దయచేసి కూర్చోండి.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ః అధ్యక్షా, ఒకసారి మాకు అవకాశం ఇవ్వండి.

Mr.Chairman: Please resume your seats.

శ్రీ చుక్కా రామయ్యః అధ్యక్షా, శాసనమండలిలోని సభ్యులందరినీ ఒక కోరిక కోరుతున్నాను. సభ మొదలవగానే సస్పెన్షన్‌లు లేకుండా కొత్త సాంప్రదాయాలను పెట్టదలచుకొన్నాము కాబట్టి దయచేసి ప్రభుత్వానికి అవకాశం ఇద్దామని మనవిచేస్తున్నాను. కావున సభ్యులందరూ దయచేసి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ః మాకు ఒకసారి అవకాశం ఇవ్వండి.

MR. CHAIRMAN: I am not allowing. I am going as per Agenda. రామయ్యగారు కూడా చెప్పారు. డా.నాగేశ్వర్‌గారు కూడా చెప్పారు.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ః అధ్యక్షా, వారు మాట్లాడిన తరువాత మాకు అవకాశం ఇస్తారా.

ఉ 10.40

CHAIRMAN: Please sit down.

(అంతరాయం)

ఒక గౌరవ సభ్యుడు : సంప్రదాయాలు కావాలి. వాటితోబాటు ముందుగా ఒ.బి.సిల పై చర్చ కావాలి.

(అంతరాయం)

చైర్మన్:- మీరు పట్టువిడవకపోవడంలో అర్థం లేదు. నేను మీకు వదిలివేస్తున్నాను. మీ ఉద్దేశ్యం ఏమిటో దాని కన్నా ఎక్కువగా గవర్నమెంట్ చెప్పింది. దానికన్నా ఎక్కువగా మినిస్టర్ గారు చెప్పారు. అన్నిటి కన్నా ముఖ్యంగా అందరు సభ్యులు చెప్పారు. మీరు మాత్రం పట్టువిడవను అంటే , I cannot help. మీకు చాలా అవకాశం ఇచ్చాను.

(అంతరాయం)

దేనికి చేస్తారు? ఎందుకు చేస్తారు? ఇలా అయితే లాభం లేదండి.

డాక్టర్ కె. నాగేశ్వర్:- అధ్యక్షా, నా అపీల్ ఏమంటే ఇంత సమయం వృధా చేసుకునే లోపల తీర్మానం చేసుకుంటే అయిపోయేది. అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడేవారు. తప్పనిసరిగా మాట్లాడేవారికి శాసన మండలి మంచి వేదిక కావాలి అని మాకు వోట్లు వేసి గెలిపించి పంపించిన పట్టభద్రులు మమ్ములను క్షమించరు. ఇది పద్ధతి కాదు.

చైర్మన్:- మిస్టర్ గోవర్ధన్ రెడ్డి.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్:- కోట్లాది మంది బిసిలు కూడా మమ్ములను క్షమించరు.

(అంతరాయం)

MR.CHAIRMAN: I request you to please resume your seats.

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచీ అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- అధ్యక్షా, 1959 లో కౌన్సిల్ కాన్స్టిట్యూట్ అయిన సమయంలో మీరూ, నేనూ ఇద్దరం కూడా కాలేజీలల్లో చదువుకుంటున్నాము.

శ్రీబొమ్మిడి నారాయణ రావు:- 90 శాతం ఉన్న బిసిల గురించి చర్చించకపోతే వారు కూడా మమ్ము లను క్షమించరు. తీర్మానం పెట్టిన తరువాత చర్చ చేసిన తరువాత అజెండాలోకి వెళదాము. దానికి సమాధానం చెప్పమనండి.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ---

(అంతరాయం)

చైర్మన్:- తరువాత నేను మినిస్టర్ గారిని రిక్వెస్ట్ చేస్తాను to moov the motion. గవర్నరు గారి ప్రసంగం పైన ముందు మాట్లాడదాము. నేను మీ అందరికీ చాలా అవకాశం ఇచ్చాను. కాదూ మీరు బయటకు పోవాలనుకుంటే పంపడానికి Government రెడీగా ఉంది.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్:- గవర్నమెంట్ అన్నిటికీ రెడీగానే ఉంటుంది. ఒ.బి.సి సమ స్యలను సాల్వ్ చేయడానికి మేము దేనికైనా సిద్ధం.

చైర్మన్:- తెలుసు కదా?

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి:- ఛైర్‌ను వారు గౌరవించడం లేదు.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు:- మాకు ఛైర్ మీద గౌరవం ఉంది.

## అధికార తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల సెస్పెన్షన్ గురించి

(Interruptions)

SRI K. ROSAIAH: Mr. Chairman, I beg to move:

"That under the Adhoc Sub Rule 1 of Rule 308 of the Andhra Pradesh Legislative Council, the following Members named by the Hon'ble Chairman be suspended from the service of the House for one day"

"Sarva Sri P. Raghunath Reddy, Bommidi Narayana Rao, Chigurupati Varaprasad, Mundla Venkatasiva Reddy, Yalamanchili Venkata Babu Rajendra Prasad, Siddha Raghava Rao, P. Yadagiri and Smt. Masala Padmaja"

(Interruptions)

MR.CHAIRMAN: Motion moved. Even at this juncture, I am once again requesting you to please resume your seats and co-operate with the Chair.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- ఛైర్మన్ గారూ ప్లీజ్ రోశయ్య గారూ మూవ్ చేసిన తీర్మానాన్ని మీరు వోటింగ్‌కు పెట్టవద్దు.

MR.CHAIRMAN: What can I do. I have done my maximum best to convince the Members. I have given them ample time.

శ్రీబొమ్మిడి నారాయణ రావు:- ఇది చాలా చాలా అప్రజాస్వామ్యం సార్. సమాజంలో 80 శాతం ఉన్న ప్రజల కోసం మాట్లాడుతుంటే సభ నుంచి బయటకు గెంటేయడం భావ్యం కాదని చెప్పి కోరుతున్నాము. ఇవ్వాళ ఈ కమ్యూనిటీని ఎంత నిర్లక్ష్యంగా చూస్తున్నదో దానికి ఇదే తార్కాణం.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్:- మాకు మాట్లాడడానికి ఒక్క సారి కూడా అవకాశం ఇవ్వకుండా సస్పెండ్ చేయడానికి ప్రిపేర్ అవుతున్నారు. రాష్ట్రం అంతా బి.సి ల మీద ప్రేమ చూపిస్తుంటే ఇక్కడ మీరు చూపించే ప్రేమ ఇదా అధ్యక్షా? బస్‌లు ఆపు చేశారు. అసెంబ్లీ ఆపు చేశారు.

(అంతరాయం)

ఛైర్మన్:- ఒక్క నిముషం. నేను అందుకే అవకాశం ఇచ్చాను. నాగేశ్వర రావూ గారూ మీరు చాలా చక్కగా చెప్పారు. చుక్కా రామయ్య గారు చెప్పారు. అందరూ చెప్పారు. టీచర్స్ తరపున చెప్పారు. గ్రాడ్యుయేట్స్ తరపున చెప్పారు. మోహన్ రెడ్డి గారు చెప్పారు. I have tried my best to convince them.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- One submission Sir.

శ్రీ సిహెచ్. సీతారాములు:- సి.పి.ఎమ్ పార్టీ తరపున నేను కూడా అపీల్ చేస్తున్నాను. మీరు సస్పెండ్ చేయడానికి తీర్మానాన్ని పెడుతున్నారు. మొదటి రోజే ఎందుకు ఈ విధమైన నిర్ణయం తీసుకోవడం?

(అంతరాయం)

శ్రీ పి. యాదగిరి:- మమ్ములను కావాలని సస్పెండ్ చేస్తున్నారు. సమయం వృధా చేయాలని మాకూ లేదు. ఈ పాటికి తీర్మానం అయిపోయేది అధ్యక్షా.

CHAIRMAN: Please take your seats. Please resume your seats.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- అధ్యక్షా, ఇది ఒక దురదృష్టకరమైన సంఘటన. ఇటువంటి తీర్మానం మొదటి రోజే ప్రతిపాదించవలసిన అవసరం వస్తుందని నేను భావించలేదు. ఆ పరిస్థితి వస్తే మేము ముందు బయటకు వెళతాము. మీరు తరువాత పాస్ చేసుకోండి. మా ఎదుట పాస్ చేయడానికి వీలు లేదు. అది మా రిక్వెస్ట్. ప్రధాన ప్రతిపక్షం మంచి రోల్ ప్లే చేయాలి అని అందరమూ ఆశించాము. Yesterday when Mr. P. Raghunath Reddy spoke, I felt very happy that something good is going to be done for this House of Elders. అన్‌ఫార్చ్యునేట్లీ ఏదో ఇష్యూ వచ్చిందనుకుంటే అందరమూ కలసి equally we are all concerned. నాకు తెలిసి బయట ప్రభుత్వం కూడా సహకరించింది. పిల్లల ఎక్జామ్స్ ఆపు చేశారు. బస్‌లు ఆపు చేశారు. ట్రైన్స్ మన వాళ్లు ఆపు చేశారు. దేవేందర్ గౌడ్ గారు అరెస్ట్ అయ్యారు. మా నాయకులు అరెస్ట్ అయ్యారు. సి.పి.ఎమ్ వారు అరెస్ట్ అయ్యారు. యూత్ కాంగ్రెస్ వారు అరెస్ట్ అయ్యారు. ఇంకా చాలా మంది Various sections of the people are arrested. This has equally concerned us. చర్చిద్దాము అని చెప్పారు ప్రభుత్వం. కాకపోతే 5 నిముషాలు ఆలస్యం అయినా సరే చర్చిస్తే విలువ ఉంటుంది అనే అభిప్రాయంతో ఉన్నాము. కానీఅసలు చర్చ జరగకుండా ఈ సస్పెండ్ చేసే మోషన్ ఒకవేళ మూవ్ చేయవలసి వస్తే - రోశయ్య గారు పెద్దలు, నాకు కూడా పెద్దలే. నాకంటే సీనియర్ ఇందులో ---

చైర్మన్:- Oldest Member in this House.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు:- మోషన్ మూవ్ చేశారు కానీ పాస్ కాలేదు. I request the Hon'ble Chairman to kindly stay it for some time. మా రిక్వెస్ట్ ఏమంటే దానిని కొనసాగించి దయచేసి వారు సహకరించి తరువాత 5, 10 నిముషాలలో ఆ మోషన్ డెరెక్టుగా తీసుకుందాము. తీసుకుని డిస్కషన్ చేద్దాము. అందరూ వారి వారి అభిప్రాయాలు చెప్పుకోవడానికి స్వేచ్ఛ ఉంది. మీరు తగిన సమయం ఇస్తారని అశిస్తున్నాను. ప్రధాన ప్రతి పక్షాన్ని విజ్ఞతతో వ్యవహరించమని రిక్వెస్ట్ చేస్తున్నాను బాధతోనే.. వారు ఒకవేళ సస్పెండ్ కావలసి వస్తే ఆ పరిస్థితి వస్తే, మేము మాత్రం ఇప్పుడు ఈ సభలో ఇక్కడ కొనసాగం.

ఉ. 10.50

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, నాకు అవకాశం యిస్తామన్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా,

చైర్మన్: నేను మర్యాదపూర్వకంగా చెబుతున్నాను. సీనియర్ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావు వున్నారు. వారు ప్రొటెం స్పీకర్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. వారు సజెషన్ యిచ్చారు కదా. Motion has to be carried out. నేను ఓటింగ్ పెట్టలేదు , ఎందుకు? ఇంకా సమయం యిద్దామని ఆఖరు నిముషం వరకు అవకాశం యిచ్చాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, ఒక్కసారి అవకాశం యివ్వండి.

చైర్మన్: అందరికీ అవకాశం యిచ్చాను. వారు సజెషన్ చేసినప్పుడు యాక్చువల్ మోషన్ చదవకుండా పేర్లు మాత్రం చదివి అవకాశం యిచ్చాను. అందరూ ఒప్పుకున్నారు. గవర్నమెంట్ తరఫున రోశయ్య గారిని అడిగాను. వారు చెప్పిన తరువాత నేను చెబుతాను. దీనిపైన డిస్కషన్ లేదు. ఆ తరువాత అందరికీ యిస్తాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా,

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ బొమ్మిడి నారాయణరావు: అధ్యక్షా, తమరు అనుమతించి వుంటే ఈపాటికి తీర్మానం అయిపోయి వుండేది కదా.

CHAIRMAN: If you are very particular about your Adjournment Motion, I am sorry, I cannot help you as I have already disallowed that. Therefore, I request you to please cooperate with the Chair.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రభుత్వ పక్షాన ఇలాంటి తీర్మానం చేయవలసి రావడం బాధాకరం . అత్యంత ఆవేదనతో చేశాను తప్ప మరొకటి కాదు. సభను నడిపించే వుద్దేశం తప్ప, సభను నడిపించడానికి చేసిన ప్రయత్నం తప్ప వేరే వుద్దేశం కాదు. పెద్దలందరు చేసిన ప్రయత్నం, మేము చేసిన ప్రయత్నం ఫలించనందున యింకా సమయం వృధా చేయకూడదనే ఆవేదనతో చేశాను తప్ప, తీర్మానాన్ని ప్రవేశపెట్టి కొందరు సభ్యులను బయటకు పంపించడం ఏమాత్రం అంగీకారం కాదు. ఏమాత్రం ఉత్సాహం యిచ్చేది కాదు. నేను పదేపదే మనవి చేస్తున్నాను. ఎవరు ఏమి కావాలన్నా చర్చించండి, అభ్యంతరం లేదు. కానీ దానికి ఒక పద్ధతి వుంటుంది. నిన్న చూశాము, ఈరోజు, రేపు చూస్తాము. మీరు ఏ అంశం గురించయినా చర్చించాలని అనుకున్నప్పుడు ప్రభుత్వం నుండి ఆభ్యంతరం వస్తే you can raise , ఫలానా విషయంలో అభ్యంతరం పెట్టారని చెప్పండి. కానీ దానికి ఒక పద్ధతి వుంటుంది, ఆ పద్ధతిలో రాండి. వారు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వగా తమరు డిజ్ఎలౌ చేశారు. ఆ తరువాత నిబంధనలు తమకు తెలుసు. దాని మీద చర్చ వుండదు. కానీ విషయానికి వున్న ప్రాధాన్యత దృష్ట్యా ఆలోచించవలసి వుంటుంది. ఇది ఒక రాష్ట్రానికి, ఒక జిల్లాకు పరిమితం కాదు. ఇది దేశవ్యాప్తంగా ప్రజానీకాన్ని కలవరపరుస్తున్న సమస్య. దేశం అంతా ఆందోళనపడుతున్న సమస్య. కేంద్రంలో కాని, రాష్ట్రాలలో కాని, మనకు సంబంధించినంతవరకు మనం

ఏకాభిప్రాయంతో వున్నాము. పొలిటికల్ పార్టీలలో కూడా బేదాభిప్రాయం లేదు. అందరం ఒకే భావంతో వున్నాము. మనకున్న అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అనేక అవకాశాలు వున్నాయి అని మరీమరీ ఎన్నోసార్లు చెప్పాను. మనం కొంచెం భిన్నంగా, కొంచెం పద్ధతిగా నడుపుకుందాము. తీర్మానం పెట్టండని పెద్దలు రామయ్య గారు, యింకా ఒకరిద్దరు సభ్యులు చెప్పారు, మేము కాదనలేదు. తీర్మానం చేద్దామన్నాము. తీర్మానం తయారుచేస్తున్నాము. కవరింగ్ లెటర్ తయారు చేస్తున్నాము. ఎప్పుడు తీర్మానం పెట్టాలో ఒకసారి ఆలోచించండి. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద , దాన్ని బలపరుస్తూ రెండు మాటలు మాట్లాడిన తరువాత చేద్దాము. ఇంకా ప్రధాన ప్రతిపక్షం మొదలుపెట్టలేదు. మీరు మాట్లాడడానికి ముందే ముఖ్యమంత్రిగారు తీర్మానం ప్రవేశపెడతారు. తీర్మానానికి అభ్యంతరం లేదు. అది లోయర్ హౌస్‌లో చేసిన తీర్మానమే. ఆ రెండింటిని యిక్కడ మరలా ప్రవేశపెట్టి మన సాలిడారిటీని కూడా మనం యునానిమస్‌గా ఎక్స్‌ప్రెస్ చేద్దాము. ఆ తరువాత కార్యక్రమాలు నడుపుదాము. ఈ తీర్మానాన్ని నేను ప్రెస్ చేయడం లేదు. మరొకసారి, మరొకసారి చెబుతున్నాను. వారందరు వుండడం శోభాయమానంగా వుంటుంది. చర్చలు అర్థవంతంగా వుంటాయని ఆశించేవారమే గాని ఒంటెత్తు పోకడతో ప్రభుత్వం వుండాలనుకునే వారము కాదు. మాకు సంఖ్యాబలం వుంది కాబట్టి మిగతా వారిని బయటకు పంపుతామనే నీచమైన ఆలోచన, నీచమైన పద్ధతి అనుసరించడానికి మేము తయారుగా లేము. సభను నడిపించే బాధ్యత సభాపతిగా తమకు ఎంత వుందో, సభ నడవడానికి సహకరించి తీర్పు యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి, అందరికంటే కూడా ఈ సభలో వున్న పార్టీలకు ఎక్కువగా వుంటుంది. ఆ బాధ్యతను విస్మరించలేము కదా. సభను పెట్టుకొని, గంపెడు ఆశతో మనం యిక్కడికి వచ్చిన తరువాత చర్చ లేకుండా నిబంధనలకు అనుగుణంగా కాకుండా చేయలేము. నేను ఒక విషయం సభ దృష్టికి తీసుకువచ్చి అది జరిగి తీరాలంటే సభ అంగీకరిస్తుందా? అంగీకరించదు. అలాగే ఒక ఆలోచన మీరు చేశారు. దాన్ని పెద్దలందరు గౌరవించి తీర్మానం చేసుకుందామంటే, కొద్దిగా వెయిట్ చేయండని అన్నాము. దయచేసి వెయిట్ చేసి కోఆపరేట్ చేయండి. ఈ తీర్మానాన్ని నేను ప్రెస్ చేయడం లేదు. నాగేశ్వరరావు గారు చెప్పినట్లుగా విత్‌డ్రా చేసుకోవడానికి అభ్యంతరం లేదు. వెయిట్ చేయమంటే వెయిట్ చేస్తాను. సభను సజావుగా నడుపుకుందాము. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద సాంప్రదాయబద్ధంగా ప్రపోజర్, సెకండర్ రెండు మాటలు మాట్లాడిన తరువాత వెంటనే తీర్మానం ప్రవేశపెడదాము.

చైర్మన్: ఇది చాలా సమంజసంగా వుంది. దీనిపైన మరలా సమయం యిచ్చాను, మాట్లాడారు. దీనిపైన మీరు మాట్లాడితే వేరే విధంగా వుంటుంది. దాదాపు 40 సంవత్సరాల క్రితం యిదే హౌస్‌లో రోశయ్య గారు అడుగుపెట్టారు. ఆయనకు తెలుసు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఎవరికీ అవకాశం లేదు. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన ప్రపోజర్, సెకండర్ మాట్లాడడం కానీయండి. ఆ తరువాత తీర్మానం చేసుకుందాము. మీరు దయచేసి కూర్చుంటే బాగుంటుంది. మనం అనుకున్న దానికి మీరు కట్టుబడి వుండాలి.

శ్రీ సిద్దా రాఘవరావు:అధ్యక్షా, మాకు అవకాశం కావాలి.

చైర్మన్: ఇదంతా అయిపోయిన తరువాత సంక్షిప్తంగా మాట్లాడితే బాగుంటుందని చెబుతున్నాను. నేను మరలా రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రపోజర్, సెకండర్ మాట్లాడడం పద్ధతి. ఆ తరువాత రిజొల్యూషన్ హౌస్ ముందుకు వస్తుంది.

( ఇంటరప్షన్స్ )

నేను ఎవరికీ యివ్వను. దయచేసి అందరూ కూర్చోండి. పాత పద్ధతిలో నడవాలంటే అది వేరు.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: కొత్త పద్ధతి ప్రకారమే ఒకసారి మాట్లాడడానికి అవకాశం యివ్వండి. ఒబిసిలకు ప్రభుత్వం సహకరిస్తే అందరు సహకరిస్తారు.

MR.CHAIRMAN: I am sorry, I am not allowing anybody. I request Sri P. Govardhan Reddy to please initiate your speech on the Motion of thanks to the address by His Excellency the Governor of Andhra Pradesh.

(Interruptions)

గవర్నమెంట్ చాలా లిబరల్‌గా గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పైన ప్రపోజర్, సెకండర్ మాట్లాడిన తరువాత ఇది తీసుకోవడానికి రెడీగా వున్నారు. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లంటే ఎలా? దయచేసి కూర్చోండి. మనం యిక్కడ కొత్త సాంప్రదాయం నెలకొల్పుదాము. To-day being the first day of the Session, I request you to please cooperate with the Chair.

( ఇంటరప్షన్స్ )

I have heard enough. Please resume your seats.

శ్రీ ఎలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్: ముందుగా తీర్మానం చేసిన తరువాత గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం తీసుకుందాము.

చైర్మన్: మీరు కూర్చోండి. What is this? I will allow you to speak as soon as the discussion on the Motion of Thanks to the address made by the Governor.
ఉ.11.00

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలబడి ఉండి అంతరాయం కల్గించసాగారు)

శ్రీ బి. మోహన్ రెడ్డి : (మెదక్, నిజమాబాద్, అదిలాబాద్ అండ్ కరీంనగర్)రోశయ్యగారు చెప్పింది వారికి (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) అర్థం కాకనా?

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ ఛైర్మన్ : మీరు నిజంగా if you want the motion moved by Sri K. Rosaiah to be carried, still it is in my hand. Nobody is willing that this should go on record. But still you are insisting. This is going on at your instance. వారు కూడా చెప్పారు కదా !

శ్రీ సిహెచ్. వరప్రసాద్ : మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నిలబడి అంతరాయం కల్గిస్తూనే ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్ : ఎవరికీ అవకాశం లేదు. పువ్వాడ నాగేశ్వరరావుగారు మాట్లాడండి.

శ్రీ పి. నాగేశ్వరరావు : అధ్యక్షా, తమరు చాలా ఓపికగా సభ్యులందరి యొక్క అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని హౌజ్‌ను కొత్త పద్ధతుల్లో అంటే పాత పద్ధతుల్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నారు..........

మిస్టర్ ఛైర్మన్ : అదే నేను ట్రై చేస్తున్నాను. కాని సభ్యులకు కూడా పట్టు విడుపులు ఉండాలి. అది నా ఒక్కరితో కాదు. అది కూడా తెలియాలి. Let the people know.

(ఈ దశలో శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్ మరియు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి)

శ్రీ వై. వి. బాబు రాజేంద్ర ప్రసాద్ : మేము ఓబిసిల గురించి మాట్లాడుతుంటే, వాళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : జాగ్రత్తగా ఉండు. పంచాయితీరాజ్‌లోనూ అదే పద్ధతి, ఇక్కడా అదే పద్ధతా?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి కూర్చోండి.

డా.కె. నాగేశ్వర్ : నేను తెలుగుదేశం పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకవేళ ఈ తీర్మానాన్ని పెట్టి ఉంటే ఉపసంహరించుకోండి. మా అందరి తరఫున తెలుగుదేశం మిత్రులకు నా విజ్ఞప్తి ఏమిటంటే, కాంగ్రెస్ వాళ్లను చూసి కాదు, చుక్కా రామయ్యగారు, మేము అంతా చెప్పాము. మాకు ఎవరి మీద ప్రేమా లేదూ, కోపం లేదు. మా విజ్ఞప్తిని మన్నించి, దయచేసి అతి సంక్షిప్తంగా మాట్లాడిన తర్వాత, మీరు కూడా ఒక టైమ్ చెప్పండి. 15 నిమిషాల తర్వాత ఈ తీర్మానాన్ని తీసుకుందామని చెప్పండి.

MR. CHAIRMAN : You please sit down Sudhakar Reddy Garu.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ముందు తీర్మానం పెడితే ఏదైనా అగౌరవం జరుగుతుందా?

శ్రీ పి. యాదగిరి : ముందే ఓ.బి.సి. ల గురించి తీర్మానం పెడితే ఏదైనా అగౌరవమా?

MR. CHAIRMAN : Hereafter, I am not allowing you. మీ అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్‌అలౌ చేశాను. I have already disallowed the Motion. Still the Government came forward with a broad mind and has come forward to bring the Resolution as per the consensus of the House. . మీరు అడిగారు, వారు ఒప్పుకున్నారు. ఆ తీర్మానం రాకముందే మీరు obstruct చేస్తున్నారు. ఫైనల్‌గా నాగేశ్వరరావుగారు చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు : అధ్యక్షా, బాధాకరమైన పరిస్థితుల్లోనే మాలాంటి వాళ్లం మేము ఏదయితే కోరుకున్నామో ............

(ఈ దశలో ఇంకా తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నిలబడి ఉన్నారు)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా.

(శ్రీ పి. నాగేశ్వరరావు చేసిన సూచనతో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తమ తమ సీట్లోల్లో కూర్చొన్నారు)

శ్రీ పి. నాగేశ్వరరావు : Again and again మీరు విజ్ఞప్తి చేశారు. రోశయ్యగారు విజ్ఞప్తి చేశారు. సభ్యులు తమ అభిప్రాయాల్ని వ్యక్తం చేశారు. అయిదు, పది నిమిషాల పాటు గవర్నర్ అడ్రస్ మీద introduction speech అయిన తర్వాత, డైరక్టుగా తీర్మానం తీసుకుందాము. ఇటువంటి సంఘటనలు బహుశా నేను గతంలో చూడలేదు. ఒకటి పెండింగులో ఉండగా, ఇంకొక తీర్మానం తీసుకోవడం జరగలేదు. ఆల్‌రెడీ తీర్మానం మీద మేము మాట్లాడం. అయినా కూడా ఓ.బి.సి.ల మీద మేమందరం equally concerned. ఏకగ్రీవంగా తీర్మానం చేద్దామనే ప్రతిపాదన వచ్చింది. మరొక్కసారి, వారికి విజ్ఞప్తి చేస్తున్నాను, పదే పదే insist చేయకుండా, ఏదయితే తీర్మానాన్ని రోశయ్యగారు abeyance లో పెట్టారో, దానిని రివోక్ చేసి, ప్రపోజ్ చేసి, ఓటింగ్‌కు తీసుకోండి. అయితే వాళ్లను (తెలుగుదేశం పార్టీ సభ్యుల్ని) బయటకు పంపంచే పరిస్థితి వస్తే, అంత కంటే ముందు మా పార్టీ వాళ్లం బయటకు వెళ్లిపోతాము. I am appealing. It is not against the Government.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

My anxiety is not against the Government. I am appealing to them. I am appealing to the main Opposition also not to provoke the issue. I am appealing to the main opposition not to provoke to the issue.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టిన తర్వాత, మాట్లాడమనండి.

MR. CHAIRMAN : Now, I am asking are you ready or shall I proceed with the proceedings?

(ఈ దశలో శ్రీ బి. మోహన్‌రెడ్డి అంతరాయం కల్గించసాగారు)

మోహన్‌రెడ్డిగారూ, అవసరం లేదు. The point is very simple. I do not want to waste the time of the House. No, I am not allowing. I am only allowing Goverdhan Reddy Garu to speak on the Motion of Thanks to the Governor's Address. Otherwise, I am bent upon to carry the Motion.

MR. CHAIRMAN : Motion moved. Now, the question is:

“That under Rule 308 (2) of the Adhoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, the following Members be suspended from the service of the House for today.

Sri Sidda Raghava Rao
Sri Palle Raghunatha Reddy
Smt. Masala Padmaja
Sri P. Yadagiri
Sri Bommidi Narayana Rao
Sri Chigurupati Vara Prasad
Sri Venkata Siva Reddy Mundla
Sri Y.V.B. Rajendra Prasad.

(PAUSE)

The Motion was carried and the following Members were suspended from the service of the House for today.

Sri Sidda Raghava Rao
Sri Palle Raghunatha Reddy
Smt. Masala Padmaja
Sri P. Yadagiri
Sri Bommidi Narayana Rao
Sri Chigurupati Vara Prasad
Sri Venkata Siva Reddy Mundla
Sri Y.V.B. Rajendra Prasad.

శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి : అధ్యక్షా, గవర్నర్‌గారి అడ్రస్ మీద.....

MR. CHAIRMAN : I request that the Members who were suspended may kindly leave the House.

(తెలుగుదేశం సభ్యులు సభ నుండి నిష్క్రమించారు)

## గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి : అధ్యక్షా, 1958లో శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షతన ఎప్పుడయితే ఈ సభ ఏర్పడిందో, అప్పుడు మనమిద్దరం కూడా ఒకే కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ చేసుకున్నాము. దాని తర్వాత, మీరు ఇదే సభకు 17 సంవత్సరాలపాటు సభ్యులుగా ఉండి, ఆ తర్వాత డిప్యూటీ ఛైర్మన్‌గా వివిధ హోదాల్లో ఈ సభను నిర్వహించిన ఖ్యాతి మీకు ఉంది. అదే విధంగా నేను కూడా అయిదుసార్లు అసెంబ్లీ సభ్యుడిగా ఉన్నాను. పెద్దలు సుందరయ్యగారు, నాగిరెడ్డిగారు, లచ్చన్నగారు, తెన్నేటి

విశ్వనాథంగారు, వావిలాలగారు, ఏ.సి. సుబ్బారెడ్డిగారు, బి.వి. సుబ్బారెడ్డిగారు వంటి ఎంతో పెద్ద మనుష్యుల మధ్య ఈ శాసనసభ సమావేశాల్లో పాల్గొనడం జరిగింది. కాని అధ్యక్షా, ఈ మధ్య మన రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లో శాసనసభ, పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడంలో కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందుకంటే ప్రతిపక్ష పార్టీలు తమ పాత్రను సక్రమంగా పోషించక, కేవలం ప్రచార నిమిత్తం సభా సమయాన్ని వేస్ట్ చేయడం జరుగుతోంది. ఈ రోజు ఇక్కడ కూడా ఒక గంట పైగా సభా సమయాన్ని వృధా చేసుకున్నాము. అధ్యక్షా, మీకు తెలుసు. పది సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో రాక్షస పరిపాలన జరిగింది. ప్రజలు .....

(ట్రెజరీ బెంచీల నుండి హర్షాతిరేకం )

ఎన్నో విధాలుగా నష్టపోయారు.

ఇటీవలనే తెలుగుదేశం పార్టీ 25 సంవత్సరాల సెలబ్రేషన్ చేసుకున్నది. ఈ 25 సంవత్సరాల్లో 17 సంవత్సరాలు వాళ్లే అధికారంలో ఉన్నారు. రాష్ట్రమంతా అస్తవ్యస్థం అయిపోయింది. ఇరిగేషన్ లేకుండా పోయింది. పవర్ అసలే లేకుండా పోయింది. రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. వీకర్‌సెక్షన్స్ అన్ని విధాలుగా నష్టపోయారు. ఆఖరికి ఆడవాళ్లను కూడా సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల పేరిట అప్పులు ఇస్తామని చెప్పి అన్ని విధాలుగా మోసం చేశారు. తీవ్రమైనటువంటి దుర్భిక్ష పరిస్థితుల్ని ప్రజలు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత, రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో పోయిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది.
ఉ.11.10

ప్రజల యొక్క సమస్యలన్నీ దృష్టిలో ఉంచుకుని, ఈ రాష్ట్రాన్ని ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా చేయాలని, రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ బాగా లాభం చేయాలని వారు నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం ప్రకారంగా పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వం డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ టేకప్ చేసింది.

మీకు తెలుసు. రాజశేఖర రెడ్డి గారు గత ఎన్నికల సమయంలో ఒక హామీ ఇచ్చారు. ఉచిత విద్యుత్ ఇస్తామని. తర్వాత క్వాలిటీ పవర్ ఇస్తామని. తర్వాత ఇరిగేషన్ ప్రాజెక్టులు పెండింగులో ఉన్నవి పూర్తి చేస్తామని. తర్వాత మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కొత్తవి ప్రారంభిస్తామని. రాష్ట్రంలో దాదాపు కొన్ని లక్షల ఎకరాలు నీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది. జలయజ్ఞం పేరు మీద రాజశేఖర రెడ్డి గారు టేకప్ చేసిన ప్రాజెక్టులన్నీ ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. కొన్ని ప్రాజెక్టులు చాలా కాలంగా పెండింగు ఉన్నాయి. జంఝావతి, సూరంపాలెం, బ్రహ్మం సాగర్, పెద్ద గడ్డ, పెద్దేరు, సిద్ద వాగు, ఎఎంఆర్ ప్రాజెక్టులు ఇవన్నీ చాలాకాలంగా పెండింగు ఉన్నాయి. వీటి వల్ల 12 లక్షల ఎకరాల ఆయకట్టు రావలసి ఉండింది. కాని ఈ ప్రభుత్వం వచ్చేక సుమారు 12 లక్షల ఎకరాల ఆయకట్టు తెచ్చే విధంగా ప్రాజెక్టులకు రూపకల్పన చేసింది. ఆ ప్రాజెక్టుల పనులన్నీ పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.

మీకు తెలుసు. ఈ రాష్ట్రంలో గతంలో పూర్తి ఫైనాన్షియల్ ఇన్‌డిసిప్లిన్ అయిపోయింది. దాని వల్ల హ్యూజ్ రెవెన్యూ డెఫిసిట్స్ మొదలయ్యాయి. దాని వల్ల ప్రజలు బాగా ఇబ్బంది పడ్డారు. కాని ఈ ప్రభుత్వం వచ్చేక 1990 వరకూ జీరో రెవెన్యూ డెఫిసిట్ బడ్జెట్‌ను పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

ఈ రాష్ట్రంలో  అగ్రికల్చర్ , పవర్, ఇరిగేషన్, ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్‌మెంట్, హెల్త్, హైటెక్ ఇండస్ట్రీస్‌తో బాటు  ప్రజలూ బాగా దెబ్బ తిని ఉన్నారు.  కాని ఈ సంవత్సరం ప్రభుత్వం ఇరిగేషన్ సెక్టారులో రూ.13 వేల కోట్లు ఖర్చు పెట్టడానికి నిర్ణయం తీసుకుంది.  ఆ విధంగా పనులు సాగుతున్నాయి.  అదే కాకుండా తెలుగుగంగ ప్రాజెక్టు  ఎన్‌టి రామారావు గారున్నపుడు టేకప్ చేసింది, దానికి అతీగతీ లేకుండా సాగుతోంది.  అటువంటి ప్రాజెక్టు ఈ సంవత్సరం పూర్తి చేయడానికి రెండున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడపలలో పనులు తయారవుతున్నాయి.  డ్రాట్ ప్రోన్ మహబూబ్‌నగర్ జిల్లాలో స్టేట్ రీఆర్గనైజేషను అయినాక అప్పర్ కృష్ణా, బీమా ప్రాజెక్టులు, ఈ జిల్లాలలో ఇరిగేషన్ ప్రాజెక్టులు టేకప్ చేసి, బీమా కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, లిఫ్ట్ ఇరిగేషన్లను మొదలు పెట్టి, దాదాపు 80 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి ప్రణాళికలను సిద్ధం చేశారు.  నేను ప్రభుత్వాన్ని కోరేది, ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్సుకు బేలన్సింగ్ రిజర్వాయర్సును పెట్టి రివర్ బ్యాక్ ఓవర్‌ఫ్లో అవుతున్నపుడు ఈ బేలన్సింగ్ రిజర్వాయర్సును నింపడానికి బాగుంటుందని మనవి చేస్తున్నాను.  అదే కాక జాయింట్‌గా పెద్ద ఎత్తున ప్రోగ్రామ్ తీసుకుంది.  ప్రాణహిత, చేవెళ్ల, లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల తెలంగాణాలో 12 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చే అవకాశం ఉంది.  ఆ ప్రాజెక్టును అతి త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.  అదే విధంగా, మీకు తెలుసు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో దాదాపు 50 శాతం ఆయకట్టు దెబ్బ తింది.

( డా. కె. నాగేశ్వర్ నుంచి అంతరాయం )

ఈ ప్రభుత్వం 1100 మైనర్ ఇరిగేషన్ ట్యాంక్సును 11 జిల్లాలలో రూ.600 కోట్లు ఖర్చు పెట్టి 32 లక్షల ఎకరాలను స్టెబిలైజ్ చేయడానికి ప్రయత్నిస్తోంది.

( అంతరాయం)

నాగార్జునసాగర్ ఆయకట్టును, పెన్నా డెల్టా మోడర్నయిజేషన్ చేయడానికి వరల్డు బ్యాంక్ రుణాలు కూడా పొంది పనులు మొదలు పెట్టారు.  ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేక ఉచిత విద్యుత్ ఇస్తామని, క్వాలిటీ పవర్ ఇస్తామని రాజశేఖర రెడ్డి గారు ప్రజలకు హామీ ఇచ్చారు.  అదే విధంగా ఉచిత విద్యుత్ ఇవ్వడానికి రైతులకు, పేదవారికి ఉన్న విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం జరిగిందని వేరే చెప్పనక్కర లేదు.  పేద వారి ఇళ్లకు బిల్లు కట్టలేదనే సాకుతో తెలుగుదేశం ప్రభుత్వ హయాములో హరిజన వాడలన్నిటికీ విద్యుత్‌ను తీసివేయడం జరిగింది.  ఈ ప్రభుత్వం బకాయిలను మాఫీ చేసి, ఆ రైతులకు విద్యుత్తును పునరుద్ధరించింది. అదే విధంగా మేము ఎన్నో విధాలుగా తెలుగుదేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం.  శ్రీశైలం టన్నెల్ కావాలని,లిఫ్ట్ ఇవ్వాలని,  3 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని మొర పెట్టుకున్నాం.  లిఫ్ట్ అయితే  5 ఏళ్లు అవుతుందని, టన్నెల్ అయితే 10 ఏళ్లు అవుతుందని, ఆఖరుకి అటు లిఫ్టు, ఇటు టన్నెలూ కూడా లేకుండా చేసి, నల్గొండ ప్రజలకు అన్యాయం చేశారు.  ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజశేఖర రెడ్డి గారు నల్గొండ జిల్లా ప్రజలకు వెంటనే శ్రీశైలం  టన్నెల్ శాంక్షను చేశారు.  ఆ పనులు కూడా మొదలు పెట్టారు.  మెషినరీ కూడా వస్తోంది.  ఈ విధంగా శ్రీశైలం టన్నెల్ కార్యక్రమం కూడా మొదలు పెట్టిన గొప్పదనం రాజశేఖర రెడ్డి గారికి దక్కుతుంది. శ్రీశైలం టన్నెల్ వచ్చేలోపున కొన్ని బేలన్సింగ్ రిజర్వాయర్సును కట్టి, ఫ్లడ్ ఫ్లో బేసిస్‌లో బేలన్సింగ్ రిజర్వాయర్సును నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.  అదే కాకుండా  మీకు తెలుసు, ఈ గవర్నమెంటు 35 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, 17 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు, 69 లక్షల అడిషినల్ ఆయకట్టు ఇవ్వడానికి, 25 లక్షల ఎకరాలు సాగు చేయడానికి జల యజ్ఞం కార్యక్రమం తీసుకుని రాజశేఖర రెడ్డి గారు ముందుకు పోతున్నారు.

వాటికి తగిన డబ్బు శాంక్షను చేయడం జరిగింది. ఆ పనులు నడుస్తున్నాయి. తప్పకుండా అనుకున్న ప్రకారం అవి పూర్తి అవుతాయని నేను ఆశిస్తున్నాను.

అదే కాకుండా గోదావరి నదిపైన చేవెళ్ల ప్రాజెక్టే కాకుండా గోదావరిపై 4 బ్యారేజిలు, 2 మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టడం అవసరమని, దాని వల్ల ఎలక్ట్రిసిటీ ఉత్పాదన, డైరెక్టు ఇరిగేషనుకు అవకాశం ఉంటుంది. లిఫ్టు ఇరిగేషన్‌కు ఎలక్ట్రిసిటీ అవసరం. అప్పుడు ఒక బ్యారేజీ శ్రీపాదసాగర్ టేకప్ చేశారు. పోలవరం మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా టేకప్ చేశారు. ఇంకా ఇచ్చంపల్లి, మరో 3 బ్యారేజెస్ తీసుకోవడం వల్ల దాదాపు 3,500 మెగావాట్ల పవర్ రావడానికి అవకాశం ఉంది. దీనిని ప్రభుత్వం ఆలోచించాలి.

అదే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు వస్తే అపుడు ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి పడిపోయింది. రైతులు విపరీతమైన నష్టాలకు గురి అయ్యారు. 9 గంటలు ఇస్తామని, రైతుల నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్నడూ 4 గంటలు గాని, 5 గంటలు గాని, 7 గంటలు గాని పవర్ ఇవ్వలేదు. ప్రతి సంవత్సరం వరి 50 శాతం ఎండిపోయేది. వానా కాలంలో 25 శాతం ఎండిపోయేది. ఈ ప్రభుత్వం 7 గంటల కరెంటు ఖచ్చితంగా ఇస్తోంది. అక్కడక్కడ చిన్న చిన్న ఇబ్బందులు కలిగితే అది వేరు. ప్రభుత్వం మాత్రం ఫ్రీగా 7 గంటల కరెంటును ఇచ్చేదానిలో ఉందని మనవి చేస్తున్నాను. అదే కాకుండా, మీకు తెలుసు, గత 10 సంవత్సరాలుగా అగ్రికల్చర్ పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. అగ్రికల్చర్ లేదు, హార్టికల్చర్ లేదు. ఏదీ లేదు. తెలుగుదేశం పార్టీది ఒకటే మాట. అగ్రికల్చర్ వేస్తే రైతులకు నష్టం అని. కాబట్టి అగ్రికల్చర్ వేయకండి. మేము చెప్పిన వాటికి లీజ్‌కు ఇవ్వండి.

ఉ 11 .20

శ్రీ సిహెచ్ . సీతారాములు : అధ్యక్షా, సంక్షిప్తంగా మాట్లాడాలని అన్నారు . సంక్షిప్తంగా మాట్లాడకుండా, ఒబిసి పై తీర్మానం చేయని ప్రభుత్వవైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేయాల్సి ఉంటుంది . అప్పుడు తెలుగుదేశం పార్టీ చేసింది, ఇప్పుడు అధికారపార్టీ చేస్తుంది, ఇట్లా అయితే మేము వెళ్లపోతాము . ఒబిసి తీర్మానం చేస్తారా ? చేయకపోతే మేము బయటకు వెళతాము . బయటకు వెళ్లి టిడిపి వైఖరి, కాంగ్రెస్‌పార్టీ వైఖరి బయట ప్రజలకు చెబుతాము . మీరే మాట్లాడుకోండి . మేము బయటకు పోతాము .

( మరికొంత మంది గౌరవసభ్యులు తమ స్థానాలనుండి లేచి అభ్యంతర తెలుపసాగారు )

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, దయచేసి వారే కాదు నేను కూడా గోవర్ధన రెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను . Try to be very brief. ఈ రోజు as an exceptional day గోవర్ధన్ రెడ్డిగారు దయచేసి బ్రీఫ్‌గా మాట్లాడండి . తీర్మానం చేయడానికి ఎలాంటి అభ్యంతరం కానీ , ఆలస్యం చేస్తే వచ్చే ప్రయోజనం కానీ , కక్కుర్తి కానీ లేదు . నా మనవి ఏమిటంటే, గవర్నరుగారి ప్రసంగం అయిన తరువాత, ప్రతిపాదించినవారు, బలపరిచినవారు మాట్లాడిన తరువాత చర్చ సాగుతుంది .

(అంతరాయం )

మీరు చెప్పే మాటనే నేను కూడా చెబుతున్నాను . Try to be very brief. గోవర్ధన్ రెడ్డిగారు ఈ రోజు వరకు వెంటనే ముగించే ప్రయత్నం చేయండి . తరువాత జానీగారు మాట్లాడుతారు .

శ్రీ పి . గోవర్ధన్ రెడ్డి ః అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వం చేసిన ప్రగతి మొత్తం, డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి నాయకత్వంలో చేసిన ప్రగతి గురించి చెప్పాలంటే రెండుమూడు గంటలు పడుతుంది . మొత్తం నా స్పీచ్ గంటన్నర లోపల ముగించాలని అనుకుంటున్నాను . కనీసం 5 నిముషాలలో పూర్తి చేయాలంటే ఎట్లా అవుతుంది ? 20 నిముషాల టైం ఇవ్వండి . నా ఉపన్యాసం ముగిస్తాను .

ఛైర్మన్ ః 5 నిముషాలలో ముగించండి .

శ్రీ పి . గోవర్ధన్ రెడ్డి ః 5 నిముషాలలో కాదు . పండించిన పంటకు మార్కెట్‌ధర కల్పించి, రైతులకు అన్నివిధాల ఆదుకున్న గొప్పదనం ఈ ప్రభుత్వానికి ఉంది . అదేవిధంగా ఆకలిచావులతో హ్యాండ్‌లూమ్ వీవర్స్ నష్టపోతున్నారు . అందుకోసం ఆప్కోను స్ట్రెంగ్తెన్‌చేయడానికి రు . 40 కోట్లు రుణం, రు . 10 కోట్లు సబ్సిడీ ఇచ్చి హ్యాండ్‌లూం ఇండస్ట్రీని ఈ ప్రభుత్వం ఆదుకుంది . నేత ప్రదర్శనలను పెట్టి రు . 215 లక్షలు ఇచ్చి, చేనేతరంగాన్ని ఆదుకోడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది . సెంట్రల్ గవర్నమెంట్ యొక్క సహకారంతో రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీమును 13 జిల్లాల్లో పెట్టుకున్నాము . దీనివలన అగ్రికల్చర్ లేబర్ దాదాపు పనిలేని 100 రోజులలో పని దొరుకుతుంది . దానివలన గ్రామాలలో ఎంతోమంది ప్రజలు, పేదవారు సంతోషంగా ఉన్నారు . సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు పావలా వడ్డీకి రుణాలు ఇవ్వడంతో పాటు, 20 పాయింట్స్ ఎకనామిక్ ప్రోగ్రాం క్రింద ఇందిరాగాంధీగారు చేపట్టిన కార్యక్రమాల గురించి చెప్పాల్సి ఉంది . ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ విషయం గురించి కూడా కొంత చెప్పాల్సి ఉంది . సమయాభావం వలన ఒక విషయం చెప్పదలచుకున్నాను . ల్యాండ్ రిఫాంస్ ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ కావాలి . ఎసైన్డ్‌ల్యాండ్ ఏదయితే పేదప్రజలు సాగుచేసుకోడానికి ఇచ్చామో, ఇప్పటికీ సాగుకాని భూములు ఉంటే పేదప్రజలకు ఇవ్వాలి . మన చీఫ్ మినిస్టరుగారు గొప్ప సాహసం చేశారు . పెద్దలు ఎసైన్డ్ ల్యాండ్, మిగతా ల్యాండ్ తెలియక కొన్నారని ముఖ్యమంత్రిగారు ఆ భూములను హ్యాండెడ్ ఓవర్‌చేశారు . ఇది చాలా గొప్ప విషయం . ఈ సభ దానిని అప్రిషియేట్ చేయాలని కోరుతున్నాను .

(చప్పట్లు )

ఇందిరమ్మ ఆదర్శగ్రామాలు అని చెప్పి, డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు గ్రామాలలోని పేదవాళ్లకు ఇండ్లు ఇవ్వాలని , ముసలివారికి, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని , గ్రామాన్ని బాగా డెవలప్ చేయాలని, ఇందిరమ్మ ఆదర్శగ్రామాలు పెట్టడం జరిగింది . ఇరిగేషన్ ట్యాంకులు అస్థవ్యస్థంగా ఆయకట్టు దెబ్బతిన్నాయి . ప్రతి సంవత్సరం వరదవచ్చి తెగిపోవడం జరిగింది . వాటిని పట్టించుకునే పరిస్థితి లేకుంటే డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ఇందిరమ్మ చెరువులని ఒక ప్రోగ్రాం పెట్టి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీముకు ఇచ్చినదాంట్లో ఖర్చుపెట్టి రిపేరు చేయించాలనే ప్రయత్నం చేస్తున్నారు . అది కూడా పెద్దఎత్తున జరుగుతున్నది . చాలా విషయాలు ఎడ్యుకేషన్, హెల్త్, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ విషయంలో ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ విషయం ఒకటి చెప్పి ముగిస్తాను . పోయిన ప్రభుత్వం , ప్రాఫిట్ మెయిన్‌టెయిన్ చేస్తున్న పరిశ్రమలు, కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్‌మిల్స్, కోపరేటివ్ పరిశ్రమలు , రిపబ్లికన్ ఫోర్జ్, నిజాం షుగర్ ఫ్యాక్టరీలను గుత్తకు అమ్మివేసింది . నిజాం షుగర్ ఫ్యాక్టరీ బాగా లాభాలలో ఉంది .

చాగల్లు ఫ్యాక్టరీ లాభాలలో ఉంది . రిపబ్లికన్ ఫోర్జ్ కంపెనీ రు . 46 కోట్ల విలువ కల ప్రాజెక్టును తెలుగుదేశం రు . 16 కోట్లకు అమ్మింది . నిజాం షుగర్ ఫ్యాక్టరీ మీద హౌస్‌కమిటి రిపోర్టు ఇచ్చింది . తెలుగుదేశం ప్రభుత్వం ఏ విధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీని టెండర్లు లేకుండా, ఒక్క నయాపైసా లేకుండా అమ్మిందీ, ఆ ఫ్యాక్టరీని టేకోవర్ చేయాలని ఈ ప్రభుత్వం ఒక రిపోర్టు ఇచ్చింది. దానిపైన వెంటనే చర్య తీసుకోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీద చెప్పాలి . రు 17 వందల కోట్లపైన మన ఐటి ఎక్స్‌పోర్ట్లు జరుగుతున్నాయి . లా అండ్ ఆర్డరు విషయంలో ప్రభుత్వం చాలా చక్కగా చేస్తుంది . Curbing of leftwing extremists and Terrorism ఇది కూడా ప్రభుత్వం చాలా బాగా చేస్తుంది . అపోజిషన్‌ను నేను కోరేది, కనస్ట్రక్టివ్ క్రిటిసిజం చేయండి . మాకు అభ్యంతరం లేదు . ప్రభుత్వం మంచి కార్యక్రమం చేస్తుంది. అందువలన ప్రజలలో మాకు ఏమీ లేకుండా పోతున్నాము కాబట్టి ప్రభుత్వం చేసే ప్రతి మంచి కార్యక్రమం క్రిటిసైజ్ చేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను . డా . వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు చేసే మంచి కార్యక్రమాలను అప్రిషియేట్ చేయండి . మరొక విషయం తెలంగాణా విషయంలో చెబుతున్నాను . తెలంగాణా డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం కమిట్ కాబడి ఉంది . తెలంగాణా విషయం సోనియాగాంధీగారి చేతులలో ఉంది . ఎప్పుడు అవకాశం వస్తే అప్పుడు తెలంగాణా ప్రజలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది . మేమే తెలంగాణా సాధిస్తాము, ఇంకొకరు ఎవరూ ఏమీ చేయలేరు అనుకుంటే పొరబాటని మనవిచేస్తున్నాను . వెనుకబడిన వారిని ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుంది . ప్రభుత్వం ఏదైతే కార్యక్రమాలు చేస్తుందో, దానికి నేను ముఖ్యమంత్రిగారికి వారి మంత్రివర్గ సహచరులకు అందరికీ ధన్యవాదాలు చెబుతూ, ఈ రాష్ట్రంలో జరిగే ప్రగతి, అదేవిధంగా రాష్ట్రప్రజలు, పేదవారికి లాభం చేయాలని కోరుతూ, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ నేను ముగిస్తున్నాను . జైహింద్ .

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ, గవర్నరుగారి ప్రసంగంలో మెన్షన్‌చేసిన ప్రధానమైన అంశాలను మాత్రమే సభదృష్టికి తేవడం కోసం ప్రయత్నం చేస్తాననే మాట , అది కూడా మీ ఆదర్శాల మేరకు క్లుప్తంగా నా ఉపన్యాసం ఉంటుందనే మాట మొదటిగా మీకు హామీ ఇస్తునాను .

ఉ.11.30

మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైంది. మనకు స్వాత్రంత్యం వచ్చి 60 సంవత్సరాలైనా కూడా ఆంధ్రప్రదేశ్‌లో అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోని పరిస్థితులు వున్నాయి. గ్రామాభివృద్ధి జరిగితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది, రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి చెందుతుంది. మన రాష్ట్రానికి ఆర్థిక పుష్టి జరిగితే దేశం ప్రగతి పథంలో ముందుకు నడిచి, బలవంతమైన దేశంగా ప్రపంచ దేశాలలో నిలుస్తుందనే సంపూర్ణమైన విశ్వాసం వున్న వాడిని. భారత దేశ జనాభాలో 80 శాతం మంది గ్రామీణ ప్రాంతాలలో వున్నారని మనకందరికీ తెలుసు.

వ్యవసాయం, ఇరిగేషన్ ఈ రెండూ గ్రామీణ ప్రాంతాల వికాసానికి రెండు కళ్లు లాంటివి. ఈ రెండు రంగాలనూ కనుక ఏ ప్రభుత్వాలైతే సరియైన అంచనాలను, సరియైన ప్రణాళికలను రూపొందించి ముందుకు తీసుకువెళతాయో, ఆ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందుతాయనే సిద్ధాంతాన్ని నమ్మి ఆనాడు సంజీవరెడ్డి గారూ, బ్రహ్మానందరెడ్డి గారూ నాగార్జునసాగర్ ప్రాజక్ట్‌ను నిర్మాణం చేసి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారు. అదే విధంగా ఈనాటి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రాజక్టులను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టింది. గత ప్రభుత్వంలో

విస్మరించిన గ్రామీణాభివృద్ధిని, గత ప్రభుత్వంలో విస్మరించిన ఇరిగేషన్ ప్రాజక్ట్‌లను, గత ప్రభుత్వంలో విస్మరించిన గ్రామీణ సమస్యలను కాని, ఆర్థిక సమస్యలను కాని, వీటినన్నిటినీ సరిచేసి, ప్రాజక్టులను కట్టి గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యతను మా నాయకుడు తీసుకున్నారు.

ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడం కోసం, సమగ్ర గ్రామీణాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా రాష్ట్రంలో అవైలబుల్‌గా వున్న ప్రతి నీటిబొట్టునూ రైతుల పొలాలలోకి తరలించాలి, తద్వారా సస్యశ్యామలమైన నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం చేయాలని ఈ ప్రభుత్వం సంకల్పించి, అందుకు అనుగుణంగా కార్యక్రమాలను రూపొందించి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నందుకు గాను ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో, సుమారు కోటి ఎకరాల భూమికి సాగునీరు అందించి సాగులోకి తీసుకువస్తామని చెప్పడం జరిగింది. మిత్రులు చెప్పగా నేను పేపర్లలో చూసాను.

జలయజ్ఞమట, కోటి ఎకరాలట, లక్ష కోట్ల రూపాయలు కావాలట, ఎక్కడ నుంచి తీసుకువస్తారని వెటకారంగా మాట్లాడారు. వారి మాటలను, విమర్శలను, వెటకారాన్ని పటాపంచలు చేసి, అభివృద్ధి బాటలో వేగంగా పయనిస్తోంది ఈ రాష్ట్ర ప్రభుత్వం. ఏనాడైతే గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లగలుగుతాయో, ఆనాడే గ్రామాభివృద్ధి నిజంగా జరుగుతుంది. గ్రామాభివృద్ధి జరిగినపుడు అల్టిమేట్‌గా రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లగలుగుతుంది. 35 భారీ, 17 మధ్య తరహా ప్రాజక్టులను నిర్మించడం ద్వారా 69 లక్షల ఎకరాలను అదనంగా సాగులోకి తీసుకురావాలని ప్రణాళికను రచించి, 21 లక్షల ఎకరాల ఆయకట్టను స్థిరీకరించాలనే ప్రణాళికను రూపొందించి మా నాయకుడు ముందుకు పోతున్నాడు.

సంవత్సరానికి అదనంగా కనీసం 12 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మా తెలంగాణా మిత్రులకు మనవి చేస్తున్నాను. ఈ జలయజ్ఞం కార్యక్రమంలో తీసుకుంటున్న ప్రాజక్టుల ద్వారా వెనుకబడిన తెలంగాణా జిల్లాలైన మహబూబ్‌నగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం వంటి జిల్లాలు మొత్తం ప్రయోజనంలో 60 శాతం మేరకు ఉపయోగించుకోగలుగుతాయి. అందువల్ల ఆ విధంగా ప్రాజక్టుల నిర్మాణం శరవేగంతో పూర్తయి, ఆ ఫలితాలను వెనుకబడిన జిల్లాలు పొందాలని, అక్కడ వున్న రైతులు, రైతు కూలీలకు పని దొరికి, వారు ప్రయోజనం పొందాలనే సదుద్దేశ్యంతో ఈ జలయజ్ఞం అనే ప్రాజక్ట్ సాగుతోంది.

అయ్యా, నేను కనీసం గంట, గంటన్నరసేపు మాట్లాడాలని అనుకున్నాను, కాని తక్కువ సమయంలో మాట్లాడమని అన్నారు కాబట్టి నేను ఎక్కువ సమయం తీసుకోకుండా క్లుప్తంగా మాట్లాడే ప్రయత్నం చేస్తాను. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆ రాష్ట్రానికి ఒక సమగ్ర జల విధానం అవసరమని మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మనకు వున్న నదీ జలాలు ఎన్ని, మనకు వున్న సాగు భూమి ఎంత, సాగులోకి వచ్చింది ఎంత, ఇంకా సాగులోకి ఎంత భూమి తీసుకురావాలనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ, సమగ్ర జలయజ్ఞం ద్వారా రూపకల్పన చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూమి 3.89 కోట్ల ఎకరాలు వుంది. ఈ నాడు అనేక సాగునీటి వసతుల ద్వారా సాగులోకి తీసుకువస్తున్నది 1.34 కోట్ల ఎకరాలు. ఈ మహత్తరమైన జలయజ్ఞం ద్వారా సాధించగలిగింది 60 శాతం కాగా ఇంకా 40 శాతం భూమిని సాగులోకి తీసుకురావలసిన పరిస్థితి వుంది. మనకు గోదావరి జలాల మీద హక్కు వున్నా, కృష్ణా జలాల మీద హక్కు వున్నా మనం వాడుకోగా ఇంకా అస్యూర్డ్

వాటర్ మిగిలిపోతోంది. నేను ఒకటే ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికీ మనవి చేస్తున్నాను. మన ప్రణాళికలలో సమగ్ర జల విధానం గురించి రూపకల్పన చేసుకుని ముందుకు వెళ్లినట్లయితే, రేపటి తరాల వారికి అదే మనం ఇచ్చే వరం అవుతుందని మనవి చేస్తున్నాను.

నేను ఇంతకు ముందే చెప్పాను, మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైందని. అయితే ఈనాటికీ అనేక అణగారిన వర్గాల వారూ, దళితులూ, వెనుకబడిన వర్గాల వారు ఇంకా కూలి గురించి అడుగుతున్నారు. మేము కష్టపడతాము, ఒక రోజు పని ఇవ్వండని అడుగుతున్నారు. అటువంటి వారి కోసం ప్రత్యేకంగా ' ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ ' ను ప్రవేశపెట్టినందుకు యు.పి.ఎ. చెయిర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారికీ, మన భారత ప్రధాని శ్రీ మన్‌మోహన్ సింవగ్ గారికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇప్పటికే రాష్ట్రంలో 13 జిల్లాలలో ఈ పథకం అమలులో వుంది. దీనిని మిగతా జిల్లాలకు కూడా వర్తింపజేయవలసిన అవసరం వుంది. పని చేయగలిగే శక్తి, ఆసక్తి వుండి పని లేని వారికి పని కల్పించే ఒక మహత్తరమైన పథకం ఇది.

పని లేక, పని చేయాలనుకునే వారికి పని హక్కును కల్పించడమనేది ఒక గొప్ప విషయం. పని లేని రోజులలో వారికి సంవత్సరంలో కనీసం 100 రోజులు పని కల్పించాలి, పని కల్పించలేని పక్షంలో అటువంటి కూలీలకు రోజువారీ నిరుద్యోగభృతిని కల్పించాలి. ఇక ఇందిరమ్మ గ్రామాల గురించి గోవర్ధన రెడ్డి గారు ఇప్పుడే చెప్పారు. ఇందిరమ్మ గ్రామాలు అనేది ఇంకొక విప్లవాత్మకమైన మార్పు. ఆ కార్యక్రమాలను అమలు చేస్తే, శాశ్వతంగా గ్రామాలలో పోవర్టీ ఎరాడికేషన్ జరుగుతుంది. ఇందిరమ్మ గ్రామాలలో ఇళ్లు లేనివాడికి ఇళ్లు నిర్మించడం జరుగుతుంది. కులాలకు, మతాలకు అతీతంగా అందరికీ నిర్మించి ఇవ్వడం జరుగుతుంది.

మనం మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలలో చూస్తూ వుంటాము. ముసలివాళ్లు ఎవరైనా వుంటే, నీకు పనీ పాటూ లేదని అంటూ విసుక్కుంటూ వుంటారు. వికలాంగులు ఎవరైనా వుంటే వారు తమకు భారం అవుతున్నాడని అంటారు. అట్లాగే వితంతువులను కూడా విసుక్కుంటూ వుంటారు. ఇటువంటి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత పని వారికి సోషల్ సెక్యూరిటీని కల్పించాలని మన రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యక్రమాన్ని తీసుకుంది. వారికి నెలకు రు.200/- పెన్షన్ ఇస్తారు, రేషన్ కార్డు కూడా తీసుకోవచ్చు, దానిపై 40 కె.జి.ల బియ్యం వస్తే, ఆ ముసలాడు, ఆ వికలాంగుడు, ఆ వితంతువు తమతోనే వుంటే బాగుంటుందనే అభిప్రాయానికి ఆ కుటుంబ సభ్యులు వస్తారు కాబట్టి, ఆ విధంగా వారికి సోషల్ సెక్యూరిటీ దొరుకుతుంది. ఇటువంటి చక్కని కార్యక్రమాన్ని చేపట్టినందుకు మన ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

నేను 2, 3 నిమిషాలలో ముగించేస్తాను. అసలు గంటన్నర సేపు మాట్లాడా లనుకున్నాను కాని, సమయాభావం వల్ల నా సమయాన్ని కుదించుకున్నాను. రాష్ట్రంలో 40 లక్షల ఇళ్లను నిర్మించి, అర్హులైన పేదలందరికీ ఇచ్చే బృహత్తరమైన కార్యక్రమం భారత దేశంలో ఎక్కడా లేదు. ఇళ్లు లేని వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమం ఇది.

ఉ.11.40

ఇది ప్రభుత్వాల బాధ్యత అని మనవి చేస్తున్నాను. బడా బడా భూస్వాములు పెట్టుబడిదారులది కాదు. ప్రభుత్వం పేదల పక్షాన ఉందని చెప్పాల్సి ఉంది. ఆ విధంగా ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తున్నది. రాజీవ్ గృహకల్ప ద్వారా మధ్యతరగతి వారికి, జీతంపై ఆధారపడ్డవారికి, చిన్న చిన్న వ్యాపారస్థులకు గృహాలను ఇచ్చే కార్యక్రమాన్ని రూపొందించారు. డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి బుర్రలోకి వచ్చిన మంచి ఆలోచన వల్ల రాజీవ్ స్వగృహ కార్యక్రమం మొదలైంది. 5లక్షలు, ఆరు లక్షల ఆదాయం ఉన్న మధ్యతరగతి వారికి 25శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంటే, 75శాతం లబ్దిదారులు కట్టుకోవాల్సి ఉందని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

ప్రభుత్వం చేసే పనుల్లో తప్పు ఒప్పులు ఉంటే విమర్శించండి. మంచి పనులు చేసేటప్పుడు ఆ మంచి పనులకు ఊతం ఇచ్చే మాట చెప్పాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. నక్సల్‌బరీ పోరాటం నాకు తెలిసినంత వరకు భూమిని ఇప్పించే విధంగా నడిచింది. భూమిలేని వారికి భూమిని ఇచ్చే కార్యక్రమాన్ని ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధీ గారు మొదలు పెడితే, ఈ రోజు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు దానికి ఊతం ఇచ్చారు. భూములును ఇప్పించి పేదలను ఆదుకొన్నారు. నాలుగున్నర లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారు. అసైన్డ్ భూములను ఎవరైతే అట్టేపెట్టుకొన్నారో వారి నుండి భూములను తీసుకొని పేద ప్రజలకు పంచే కార్యక్రమాన్ని చేశారు. డా. రాజశేఖరరెడ్డి గారు తన వద్ద ఉన్న 1300 ఎకరాల భూమిని స్వయంగా ప్రభుత్వానికి ఇచ్చేశారు. ఆయన ఈ కార్యక్రమానికి ఒక ఎగ్జాంపుల్‌గా, మోడల్‌గా నిలబడ్డారు. భూస్వాముల్లారా బయటకు రండి, సొసైటీ కోసం, పేదల కోసం మీరు భూములను ఇవ్వండని విజ్ఞప్తి చేశారు. ఈ పథకం సంపూర్ణంగా అమలు కావాలి. అప్పుడే పేదరిక నిర్మూలను మాట చెప్పగల్గుతామని తెలియజేస్తున్నాను.

మహిళాభ్యుదయం గురించి చెప్పారు. శాసనసభలో ఉర్దూని రెండవ అధికార భాషగా చేశారు. కేవలం రెండవ భాషగా ప్రకటించినంత మాత్రాన ఫలాలు అందవు. కర్నూలు, గుంటూరు, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో మీరు ఉర్దూలో అప్లికేషన్స్ పెడితే అక్కడ చదివే వారు ఉండవద్దా. అధికారులకు ఉర్దూ చదవి, ట్రాన్స్‌లేట్ చేసి చెప్పే వారు ఉండాలి. వారికి కావాల్సిన సిబ్బందిని మీరు ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. వక్ఫ్ ఆస్థుల పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలి. వక్ఫ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ని ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్థిక శాఖ మంత్రి గార్ని కోరుతున్నాను. వేలాది కోట్లాది రూపాయల వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. దీనికి మీరు పైసా కూడా ఇవ్వాల్సిన పని లేదని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం చేసే కార్యక్రమాలను కొందరు ప్రతి దానికి అడ్డుకొంటున్నారు. అసైన్డ్ భూముల విషయంలో అడ్డు పడుతున్నారు. వీరు ఎన్ని అడ్డంకులు కల్పించినా, మన గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆ అడ్డంకులను అధిగమించి ముందుకుపోతున్నారు. శ్రీమతి ఇందిరా గాంధీ, పి.వి.నర్శింహారావు వంటి వారికి కూడా అనేక అడ్డంకులు కల్పించారు. ఈ అడ్డంకులన్నింటిని అధిగమించి పేద ప్రజలకోసం, రాష్ట్ర ప్రజల కోసం ఈయన నిలబడగల్గుతారని తెలియజేస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వడం జరిగింది. ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించి, అది కూడా క్లుప్తముగా చేసి తీర్మానాన్ని ప్రవేశపెడతామని చెప్పాను. ముఖ్యమంత్రి

గారి తరఫున రెండు తీర్మానాలను ప్రవేశపెడతాను. ఈ రెండు తీర్మానాలను శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదనించబడినవే. మిమ్మల్ని కూడా అదే అభ్యర్ధన చేస్తూ తీర్మానాలను చేస్తాను.

## ప్రభుత్వ తీర్మానములు

### ఒ.బి.సి. మరియు ముస్లిం రిజర్వేషన్ల గురించి

(ఆమోదించబడినవి)

SRI K. ROSAIAH (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That this House unanimously resolves to support the initiatives taken by the Government of India in respect of Reservation for the Other Backward Classes and also resolves to request the Government of India to take all steps necessary for its expeditious resolution."

CHAIRMAN: Motion moved.

SRI K. ROSAIAH (ON BEHALF OF THE CHIEF MINISTER): Sir, I beg to move:

"That this House resolves to request the Government of India to take all appropriate measures for reservations to the Socially and Educationally Backward Muslims."

CHAIRMAN: Motion moved.

SRI K. ROSAIAH: Sir, one thing. ఈ రెండు తీర్మానాలను ప్రవేశపెడుతూ, రెండింటిని కలిపి నాలుగు మాటలు చెప్పడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి :( ప్రకాశం, నెల్లూరు అండ్ చిత్తూరు) తెలుగులో తీర్మానాలు చెప్పండి.

శ్రీ కె.రోశయ్య :- సమయం లేకపోవడం వల్ల, ఇప్పటికిప్పుడు తీర్మానాలు తీసుకురండి అంటే తీసుకువచ్చాను. మీకు నాకు తెలుగు అంటే ఇష్టం కాబట్టి రేపటి నుండి మన కార్యక్రమాలు తెలుగులో జరుపుకొందాము. అధ్యక్షా, ఓ.బి.సి. రిజర్వేషన్స్‌కి సంబంధించినంత వరకు, ఈ ప్రభుత్వానికి స్పష్టమైన అవగాహన ఉంది. నిర్ద్వందమైన రీతిలో ఈ సమస్య పరిష్కారం కావాలి. ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో పెల్లు ఉబుకుతున్న అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మొన్న మొన్నటి వరకూ కూడా కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నాం, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా పట్టించుకోలేదు.ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని కేంద్రంలో యు.పి.ఏ. ప్రభుత్వం ఏర్పడిన తరువాత, యు.పి.ఏ. అధ్యక్షురాలు సోనియా గాంధీ గారి నేతృత్వంలో మన్‌మోహన్ సింగ్ గారి ప్రభుత్వం, లెఫ్ట్ పార్టీల మద్దతుతో, మిగిలిన వారి సహాయంతో పనిచేస్తున్నది. ప్రభుత్వం అందరి ఆలోచనలతో కలిపిఒక తీర్మానం చేసి, ఓ.బి.సి.లకు రిజర్వేషన్ ఇచ్చే చట్టం తీసుకురావడం జరిగింది. ఈ చట్టాన్ని తెచ్చినప్పుడు, చాలామంది దీన్ని సాహసోపేతమైన నిర్ణయం అని అన్నారు. అటువంటి నిర్ణయం అర్జున్‌సింగ్ గారు ప్రవేశపెడితే, దురదృష్టవశాత్తు సుప్రీం కోర్టులో ఎవరో.. ఈ రిజర్వేషన్స్‌లు అంటే ఇష్టం లేని వారు... ఎప్పుడూ కొన్ని శక్తులు ఇలా ఉంటాయి. అటువంటి శక్తులు ఈ విషయాన్ని కోర్టుకి తీసుకు వెళ్లడం జరిగింది. కోర్టు తుది తీర్పు రాలేదు. ఇంటీరియం ఆర్డర్స్ ప్రకారం

రిజర్వేషన్స్ చెల్లవని చెప్పారు. దీనికి తోడు కొన్ని కామెంట్స్ కూడా చేశారు. రిజర్వేషన్స్ ద్వారా ఎన్నికల్లో లబ్ది పొందడానికి ఎత్తుగడగా ఉందని అన్నారు. వాటికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ఏమన్నా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇటీవల మన రాష్ట్రం నుండి, బాబ్లీ ప్రాజెక్టుని నిలుపు చేయాలని ప్రధానమంత్రి గారి దగ్గరకు అఖిల పక్షం రాయబారానికి వెళ్లింది. దీంట్లో ఒక ప్రధానమైన అంశంగా, దీన్ని కూడా ప్రధాన మంత్రి గారికి నివేదించడం జరిగింది. మన రాష్ట్రంలో ముస్లీమ్ రిజర్వేషన్లకు సంబంధించి ఐదు శాతం రిజర్వేషన్స్ ఇస్తే, ఇది కూడా న్యాయ స్థానంలో చిక్కుకొని ఉంది. దీనికి పరిష్కారం కావాలి. ముస్లీమ్స్‌లో ఉన్న వెనుకబడిన తనాన్ని చూసి ఇచ్చాము. కుల ప్రాతిపదికనో, మత ప్రాతిపదికనో మనం ఇవ్వలేదు. కోర్టు మరో విధంగా భావించి దానికి అవరోధం కల్పించింది. అ అవరోధం అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం తన వంతు తాను ప్రయత్నం చేస్తూ, కేంద్ర ప్రభుత్వాన్ని కూడా సహాయపడండని కోరింది. ఈ రెండు తీర్మానాలు విభిన్నమైనవనే అభిప్రాయాలు లేవు. రెండవ తీర్మానం పైన కొందరు బాహాటంగా వ్యతిరేకిస్తున్నారు. ఇదేదో కాంగ్రేస్ పార్టీ, కాంగ్రేస్ పార్టీతో ఉన్న మిత్రులు రాజకీయంగా ఓట్లో పొందడానికి ప్రయత్నం చేస్తున్న మాట వారు బరితెగించి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వాటిని ఖాతరు చేయకుండా, చారిత్రాత్మకమైన రీతిలో ఆలోచించి వారిని సముచితంగా పైకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. వారికిరిజర్వేషన్ ఇవ్వాలని చేశాము. మనం ఈ సభ ద్వారా ఈ రోజున తీర్మానాలు ఆమోదించి, మన తోడ్పాటుని సాలిడారిటీని ఎక్స్‌ప్రెస్ చేద్దాము. ఈ రోజు రాష్ట్రంలో సమ్మె జరుగుతోంది. దానికి వ్యతిరేకం కాదు.. ఆ సమ్మెని బలపరిచే ఉద్దేశ్యంతోనే ట్రాన్స్‌పోర్టు సిస్టమ్‌ని ఆపేశాము. పరీక్షలను పోస్టుపోన్ చేయడం జరిగింది. ఇంత చేయడం, డైరెక్టుగా ప్రభుత్వం తరఫున, మంత్రిగా, మా ప్రభుత్వం ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతుని ఇస్తున్నామని చెప్పడం జరిగింది. ఇన్నీ చెప్పిన తరువాత కూడా, కొందరు మిత్రులు ఇది చాలదన్న ఉద్ధేశ్యంతో వ్యతిరేకిస్తున్నారు. వారు పరిపాలన చేసిన కాలంలో ప్రయత్నం చేశారా అంటే అనుచితం కాదని అనుకొంటున్నాను. ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ రాష్ట్రానికి పరిమితమైన పార్టీ, రీజనల్ పార్టీ అయినప్పటికీ ఆనాడు కేంద్రంలో చక్రం తిప్పిన వారు, దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన వారు, నా చేతిపైనే కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని చెప్పిన వారు, ఓ.బి.సి. రిజర్వేషన్స్ గురించి కలలో కూడా ఆలోచించలేదు. ఈ రోజు వారే ఛాంపియన్ అయినట్లు, సభలో కూర్చొన్న సభ్యులందరూ కూడా, సభ అంటే ప్రభుత్వమే కాదు, అనేకమంది పెద్దలు ఉంటారు, సభని సజావుగా నడుపుకొందాము, తీర్మానం ప్రవేశపెట్టుకొందాము అనే మాట చెపితే, కాదు మేము చెప్పినట్లు వినాలి. సభా కార్యక్రమాలను ఆపేసి తీర్మానం చేయాలి అన్నారు. అంటే వారు మాత్రమే ఛాంపియన్లు మిగిలిన వారు కారు అనుకొంటే పొరపాటు. అది వారి తొందరపాటు తనం ఔతుంది. అది ఒక పార్టీ . వారి పార్టీకీ నాయకత్వం ఉంటుంది. ఆ నాయకత్వం చెప్పిన సంకేతాల మేరకు, వారు అలా వ్యవహరించుకోవాలి. కాబట్టి, అలా వ్యవహరిం చారని అనుకొంటున్నాను. వారు సభలో ఉండి ఉంటే సంతోషించేవాడిని. వారు కూడా చర్చలో పాల్గొంటె సంతోషించేవాడిని. వారు లేకపోవడానికి నా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. ప్రభుత్వానికి సమస్యపై చర్చ పనికి రాదు అనే మూర్ఖపు భావనలులేవు. ఏ సమస్యపైన అయినా, మీ అందరి ఆలోచనలతో బి.ఎ.సి.లో కూర్చొని చర్చించుకొని, ఎజం డాలో పెట్టండి. ఎజండాకి మీరు సమయం కేటాయించారు. దాని ప్రకారం చర్చ జరుగుపుకొందాము. ఇది ఒక ఫలప్రదమైన చర్చ అవుతుంది. ప్రయోజనకరమైన చర్చ అవుతుంది. ప్రజలు హర్షిస్తారు. పెద్దల సభ, అప్పర్ హౌజ్ అంటే పేరుకి అప్పర్ హౌజ్‌గా కాదు, నిజంగానే అప్పర్ హౌజ్‌గా ఉండాలి . ఆలోచనా సరళి, పరిపక్వముతో చేసుకొనే విధంగా నడిపించుకొందామని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానంపై ప్రత్యేకంగా మాట్లాడాలని భావిస్తే అభ్యంతరం లేదు. గవర్నర్ గారి అడ్రస్‌పై కలిపి మాట్లాడతాము, కాదని తీర్మానం ప్రవేశ పెట్టారు అంటే, రెండు కలిపి మాట్లాడితే సమయం ఆదా చేసుకొన్న వారమౌతాము. మాట్లాడే సభ్యులు మొదట తీర్మానంపై మాట్లాడి, తరువాత గవర్నర్ గారి ప్రసంగంపై మాట్లాడండి. లేదు, ముందు

గవర్నర్‌గారి ప్రసంగంపై మట్లాడి తరువాత తీర్మానంపై మాట్లాడతామంటే కూడా మీ ఇష్టం. ఛాయిస్ మీదే.. అధ్యక్షా, ఒక్కో సభ్యునికి మీరు ఎంత సమయం కేటాయిస్తున్నారో నిర్ధిష్టంగా చెప్పండి. ప్రభుత్వం తరఫున నేను హామీ ఇస్తున్నాను. నేను మాట్లాడుతున్నప్పుడు, మీరు 'నీవు ఆపు, నీకు ఇచ్చిన సమయం అయింపోయింది అంటే' నేను కూర్చోవాలే తప్ప ' నేను మంత్రిని , పొడవైన మంత్రిని , నేను ఎక్కువ సేపు మాట్లాడతాననే ప్రశ్న లేదు. మిగిలిన సభ్యులు కూడా గౌరవించి, సమర్ధవంతమైన నిర్ణయాలు తీసుకోండి. ఆ విధంగా సమర్ధవంతమైన పద్ధతిలో తీసుకొన్న నిర్ణయాలు సభ యావత్తూ గౌరవిస్తుంది. ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి, మీ సాలిడార్టీని ఎక్స్‌ప్రెస్ చేద్దామని మనవి చేస్తున్నాను.

ఉ. 11.50

శ్రీ జల్లి విల్సన్ :- అధ్యక్షా, గౌరవనీయులైన రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఓ.బి.సి. రిజర్వేషన్స్‌పై, అలాగే ముస్లీమ్‌లకు సంబంధించిన రిజర్వేషన్‌పైన రెండు తీర్మానాలను మా పార్టీ తరఫున సంపూర్ణమైనటువంటి మద్దతును ప్రకటిస్తున్నాను. ఈ ఓబిసి. రిజర్వేషన్స్‌పై మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల్లో తీవ్రమైన ఆందోళన జరుగుతోంది. అందులో భాగంగానే ఈ రోజున, మా పార్టీ తరఫున, మా రాష్ట్ర పార్టీ కార్యదర్శి నారాయణ గారు, కార్యకర్తలను సమీకరించి ఆందోళన చేయడం జరుగుతోంది. ఈ రిజర్వేషన్స్‌ని, కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయం కల్పించే విషయంలో, ఒక భాగంగా దీనిని చేయడం చాలా హర్షదాయకం. కోర్టులు ఈ విషయాలపైన, సామాజిక దృష్టి, పూర్తిగా లేకపోవడం వల్ల, ఇటువంటి సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. దీనిని రాబోయే పరిణామక్రమంలో మనం సరిచేసుకొని, ఒక మంచి నిర్ణాయక సమాజాన్ని రూపొందించడానికి మనం ముందుకు సాగాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు :- అధ్యక్షా, ఈ ఓ.బి.సి. రిజర్వేషన్స్ విషయంలో, ముస్లీమ్ రిజర్వేషన్ విషయంలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పార్టీ సంపూర్ణంగా బలపరుస్తోంది. ఓ.బి.సి. రిజర్వేషన్స్ అనేవి అమలు జరగాలి. దానికి ప్రభుత్వం తగిన బాధ్యత తీసుకోవాలని కోరుతున్నాను. రిజర్వేషన్స్‌కి సంబంధించిన విషయాలు వచ్చినప్పుడు, కోర్టుల్లో కొన్ని కొన్ని సందర్భాల్లో వ్యతిరేకమైన తీర్పులు వస్తున్నాయి. ఇప్పుడు వచ్చిన ఈ తీర్పు కూడా, ఒ.బి.సి.లకు 50 శాతం గా ఉన్న ప్రజలకు అవమానం కలిగించే విధంగా ఉంది. దేశంలో ఉన్న ఓ.బి.సి.లంతా, సుప్రీం కోర్టు యొక్క అభిప్రాయాలకు వ్యతిరేకంగా మూవ్ అవుతున్నారు. మన రాష్ట్రంలో బంద్ జరుగుతోంది. దీనికి తీవ్రమైన స్పందన ఉంది. దీనికి ప్రభుత్వం కూడా మద్దతు తెలియజేయడం జరిగింది. ఇటువంటి సున్నితమైన విషయాలు, సామాజికమైన సమస్యల విషయంలో, కోర్టులు వివిధ సందర్భాల్లో నిరోధించకుండా, పార్లమెంట్‌లో తగిన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. యు.పి.ఏ. ప్రభుత్వం చట్టాలను సవరించింది. ఆ విధంగా చట్టాలు చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా, ఉన్న ఉద్యోగాలే తక్కువ. ఉద్యోగాలే లేని పరిస్థితుల్లో, ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్స్ అమలు చేయాలనే డిమాండ్ వస్తోంది. ఆ డిమాండ్‌ని మేము కూడా బలపరుస్తున్నాము. ప్రయివేటు రంగంలో కూడా రిజర్వేషన్స్ జరగాలి. ఈ తరుణంలో ఉన్న రిజర్వేషన్స్‌ని తీసి వేసే ప్రమాదం ఉంది. అందుకోసం, ఈ విషయంలో ఆందోళన జరుగుతోంది. రాజ్యాంగం ప్రకారం, ఈ రిజర్వేషన్స్‌ని, పది సంవత్సరాల కంటే ఎక్కువ ఉండకుండానే జాగ్రత్తలు తీసుకొని, పది సంవత్సరాల్లో రిజర్వేషన్స్ అమలుజరిగే విధంగా, ప్రభుత్వాలు కొనసాగిస్తామని చెప్పారు. దురదృష్ట వశాత్తు, 60 సంవత్సరాలైనా రిజర్వేషన్స్‌ని మరింత పొడిగించే విధంగా పరిస్థితి వస్తోంది. పాలకపక్షం తగిన విధంగా వ్యవహరిస్తే మంచిగా ఉంటుంది. పాలకపక్షంలో ఇప్పటికైనా

రిజర్వేషన్స్ విధానాన్ని, ఉన్న రిజర్వేషన్స్‌ని సమర్ధవంతంగా అమలు జరిపే విధంగా పార్లమెంట్‌లో చట్టాలు తీసుకురావాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ. 12.00

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ :( వరంగల్, ఖమ్మం అండ్ నల్గొండ)అధ్యక్షా, తెలంగాణా రాష్ట్ర సమితి ఇప్పుడు మంత్రి గారు ప్రవేశ పెట్టిన రెండు తీర్మానాలనూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. ఈ రోజు ఉదయం కూడా నాంపల్లి రైల్వే స్టేషనులో అన్ని పార్టీల వారు రైల్ రోకో, రాస్తారోకోలు చేస్తున్నపుడు అరెస్ట్ అయి వచ్చాము. అయితే దేశ వ్యాప్తంగా ఈ రాష్ట్రంలో కూడా ఈ విషయంలో అందరూ ఆందోళన చెందుతున్నారు. ఇది సమాజంలోని, ఓబిసి వర్గాలకు, ముస్లిం వర్గాలకు ఇచ్చిన రిజర్వేషన్లు ప్రత్యేకించి, ఓబిసిలకు సంబంధించిన, సుప్రీం కోర్టు ఏదైతే స్టే ఇచ్చిందో ఇది అందరకూ ఆందోళన కలిగించింది. అందరూ కూడా దానికి అనుకూలంగా రాజ్యాంగపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని ఈ ప్రభుత్వం మన ప్రభుత్వం రిజల్యూషన్సు పాస్ చేసి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో పార్లమెంటులో వెంటనే దీనిని గురించి చర్చించాలని, చట్టం తీసుకురావలసిన ,సవరణ తీసుకురావలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఇక్కడ చంద్రశేఖర రావు గారి నుంచి కూడా ఇతర అన్ని పార్టీలతో రాస్తారోకో చేయవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

అయితే ఈ సందర్భంగా ఒక చిన్న విషయాన్ని మనందరి దృష్టినీ ఆకర్షించింది. రూలింగు పార్టీ దృష్టిని కూడా ఆకర్షించినటువంటి, ఈ సమస్య మీద నిన్న యూనివర్సిటీ విద్యార్థులు పాపం, శాంతియుతంగా సమ్మె చేస్తూ వుంటే, పోలీసులు విచక్షణా రహితంగా లాఠీ చార్జి చేశారు. గౌ. ముఖ్యమంత్రి గారిని నేను రిక్వెస్టు చేస్తున్నాను. నేను స్వయంగా నాంపల్లి పోలీసు స్టేషనుకు పోయి, విద్యార్థులను చూశాను. వారికి తీవ్రమైన గాయాలు అయ్యాయి. అయితే, అరెస్టు అయిన వారిని త్వరగా వదలిపెట్టడంతో సమస్య సమసి పోయింది. సమస్య ఇంకా ఎక్కువ కాకుండా పోయింది. త్వరగా ఈ తీవ్రమైన సమస్య పరిష్కారం అయ్యేలా ఒక సక్రమమైన మార్గాన్ని కనుక్కొని సవరణ చేయాలని, ఒక పరిష్కారం కనుగొని, ఓబిసి లకు న్యాయం చేసే దిశగా ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Mr. Chairman Sir, we are for O.B.C. reservation. We fully support the resolution and also appreciate the Government's commitment for providing 5% reservation quota for muslims. We really appreciate the Government's action in including that also in the resolution and thank them for that. Sir, the muslim community is deprived of many things. It is a deserving community. The matter is still before the Court. Whatever the procedure is, my request to the Government is to see that my community gets 5% reservation that was promised. So, I request the Government to go through the procedure and kindly get this thing materialised as quickly as possible. I fully support both the resolutions.

Thank you very much, Sir.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఫైనాన్సు మినిస్టరు గారు ముఖ్యమంత్రి గారు వైపు నుంచి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని కేవలం ఉపాధ్యాయులే కాకుండా సామాన్య ప్రజానీకం కూడా హృదయపూర్వకంగా సమర్థిస్తున్నారని సభ దృష్టికి తీసుకురాదలచాను. కేవలం రిజర్వేషన్సు ఇచ్చినంత మాత్రాన సరిపోదు. వాటిని ఉపయోగించుకోడానికి కావలసిన స్తోమతును కూడా మనం ఆ వర్గాలకు కల్పించాలి. కేవలం రాజకీయ పరిష్కారం చూసిస్తే సమస్య పరిష్కారం కాదని నేను మనవి చేస్తున్నాను. ఎస్‌సి లకు 15 శాతం, ఎస్‌టి లకు

7.5 శాతం రిజర్వేషన్సు ఇచ్చారు. అది 20 సంవత్సరాల క్రితమే ఇచ్చారు. కాని, మీ దృష్టికి ఆశ్చర్యకరమైన విషయం తీసుకువస్తాను. ఇప్పటి వరకూ ఐఐటిలలో ఎస్‌సిలు 32 మంది మాత్రమే ఉన్నారు. 620 సీట్లు క్రియేట్ చేయబడితే, 32 సీట్లు మాత్రమే వారికి వచ్చాయి. అది కూడా ఆంధ్రప్రదేశ్ నుంచే ఉపయోగించుకున్నారని మనవి చేస్తున్నాను. అందుకే ముఖ్యమంత్రి గారు దానిని అలోచించి, ఎస్‌సి, ఎస్‌టి ల కోసం ప్రత్యేకంగా కోచింగ్ సెంటర్సును పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఇంటెన్సివ్ కోచింగ్ సెంటర్సు పెట్టాలన్న ఉద్దేశ్యంతో ఆ స్కూల్సు పెట్టడం జరిగింది. అదే విధంగా వారి కోసం 6 స్కూల్సు పెట్టారు. కాని ఇతర పాఠశాలల లాగా దానికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వగ లిగితే ఆ వర్గాలలో ఉన్న వారు దానిని ఉపయోగించుకునే శక్తిని మనం కల్పించిన వారం అవుతాము. కేవలం పొలిటికల్ సొల్యూషన్ కాదు. సామాన్యుడికి తగిన వసతులు కల్పించాలని మనవి చేస్తున్నాను.

ఈనాడు బి.సి.లకు 27 శాతం రిజర్వేషన్సు ఇవ్వడం జరుగుతున్నది. ఇది చాలా శుభసూచకం. పొలిటికల్ డిస్క్రిమినేషన్ ఏదైతే జరిగిందో, దానిని మనం కాంపెన్సేట్ చేసే విధంగా ఈనాడు ఇక్కడ తీర్మానం తెచ్చినందుకు నేను రోశయ్య గారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. మొత్తం దేశం యొక్క ప్రజానీకం యొక్క అందరి కోరికా ఇదేనని తెలియజేస్తున్నాను. బి.సి. ల కోసం మనం 1970లో ఏ.పి. రెసిడెన్షియల్ స్కూల్సును పి.వి. నరసింహారావు గారు స్కూల్సును పెట్టడం జరిగింది. చాలా అమోఘమైన రిజల్ట్సు వచ్చాయి. కాని, మనం కావాలని ఈనాడు వాటిని బలహీన పరచాలని చేస్తున్నాము. ఏ.పి. రెసిడెన్షియల్ స్కూల్సు సొసైటీలని బలోపేతం చేస్తే అవన్నీ బలపడినట్లయితే ఆ వర్గాల వారు దానిని ఉపయోగించుకునే శక్తి చేకూరుతుందని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పటి వరకూ ఆర్.ఇ.సి.లలో ఇంజనీరింగు కళాశాలలు ఏవైతే ఉన్నాయో అవి కేవలం ఈ రెసిడెన్షియల్ స్కూల్సు సొసైటీల కృషి వల్లనే వచ్చాయి తప్ప మరొకటి కాదు. ప్రభుత్వం ఇచ్చిన 27 శాతం రిజర్వేషన్సును వారు ఉపయోగించుకోవాలి. అందుకు ఈ 3 సొసైటీలను మనం బలోపేతం చేసే ప్రయత్నం చేయాలి. అప్పుడే చాలా ఉపయోగకరం అవుతుందని మనవి చేస్తున్నాను.

స్టాఫ్, మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లను పూరించే విధంగా బాధ్యతాపూర్వకంగా దానిని చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. రిజల్యూషను చేస్తే రాజకీయమైన పరిష్కారం జరుగుతుందని గాని, ఆచరణలో మాత్రం అనుభవించే స్థితి లేని పరిస్థితి ఈనాడు ఆ వర్గాల వారికి ఉంది. ఆ విధంగా ఆ వర్గాల వారు అనుభవించే విధంగా ఉన్నపుడే ఈ తీర్మానం అర్థవంతం అవుతుంది.

కాబట్టి మరొకసారి అందరినీ ముఖ్యమంత్రి గారినీ ప్రత్యేకంగా నేను రిక్వెస్టు చేస్తున్నాను. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటును పిలిచి, ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, ఏ విధంగా చేయాలో వారితో చర్చించాలని భావిస్తున్నాను. నేను ఈ రంగంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుడిగా ఆఫర్ చేస్తున్నాను. నా సర్వీసెస్‌ను అందిస్తూ, ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ముందుగా గౌ. రోశయ్య గారి తీర్మానాన్ని సంపూర్ణంగా, పూర్తిగా సమర్థిస్తూ మద్దతు ప్రకటిస్తున్నాను. ఒ.బి.సి.ల రిజర్వేషను అనేది, భారత రాజ్యాంగంలో రిజర్వేషను అనేది సానుకూలంగా ఉండే డిస్క్రిమినేషన్. అవి తాత్విక చింతన నుంచి పుట్టాయి. కనుక భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులు అసమానతలు ఉన్నపుడు అందరికీ సామాజికంగా తాత్కాలికమైన ఉపశమనంగా రిజర్వేషన్సు

పరిష్కారం కల్పిస్తాయని అంగీకరించాలి. ఇప్పటికే మన రాష్ట్రంతో సహా అనేక రాష్ట్రాలలో ఒ.బి.సి. రిజర్వేషన్సు ఉన్నాయి. అమలు చేస్తున్నారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత విద్యాసంస్థలలో ఈ ఓబిసి రిజర్వేషన్సు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నట్లు వారు కూడా దీనిని కొనసాగిస్తే ఇది పూర్తిగా న్యాయ సమ్మతం అవుతుంది. దురదృష్టవశాత్తు న్యాయ వ్యవస్థ అనేది, అమలు చేస్తున్నదానిని మనం సహృదయంతో అర్థం చేసుకోనపుడు ఇది రాజకీయంగా ఓటు బ్యాంకుగా మాత్రమే అని ప్రజాభిప్రాయం ఈనాడు వ్యక్తం చేశారు. ఈనాడు ప్రభుత్వాలు కూడా రిజర్వేషన్సు చేయడమే కాదు, దానికి వ్యతిరేకంగా ఉన్నటువంటి ప్రజాభిప్రాయాన్ని తొలగించడానికి వివరాలు అర్థం కాకపోవడం వల్ల, కొంతమంది రిజర్వేషన్సుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఈ రోజు ఉదాహరణ, Centre for Study of Developing Societies. ఢిల్లీ మహా నగరంలో హిందీ, ఇంగ్లీషు, హెల్త్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ఉన్న 320 decision making జర్నలిస్టులు సామాజిక న్యాయాన్ని అధ్యయనం చేసిన తర్వాత అందులో చెప్పింది ఏమింటంటే, అందులో ఒక దళితుడు గాని, ఒక గిరిజనుడు గాని, టాప్‌కి వెళ్లిన వారు లేరు. ఒబిసిలలో కేవలం 4 శాతం. అందువల్ల ఈ రిజర్వేషన్సు లేకపోతే, అత్యున్నత నిర్ణయాత్మకమైన స్థానానికి దళితుడు, బలహీనవర్గాల ప్రజలు ఉండరన్న దానికి ఇది ఒక నిదర్శనం.

మ.12.10

ఇలాంటి అంశాలను సేకరించి, సమీకరించి ఆ సమాచారానికి ప్రభుత్వం ప్రచారాన్ని కల్పించటంద్వారా రిజర్వేషన్స్ అందించటమే కాదు, ప్రజానీకాన్ని కూడా దానికి మద్దతుగా సమీకరించవలసిన ప్రయత్నాలు ఖచ్చితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని నేను విజ్ఞప్తిచేస్తున్నాను. అదేవిధంగా ముస్లిం రిజర్వేషన్స్‌కు సంబంధించి మత ప్రాతిపదికన రాజ్యాంగం రిజర్వేషన్స్‌ను అనుమతించదని న్యాయవ్యవస్థ తీర్పు చెప్పింది. రాజ్యాంగరీత్యా అది వాస్తవమే. మతప్రాతిపదికపై రిజర్వేషన్స్ లేవు. కాని ముస్లిం సోదరులలో వెనుకబాటుతనం చాలా ఎక్కువనేది మనందరకు తెలుసు. వారిలో ల్యాండ్‌లెస్‌నెస్ ఎక్కువ, నిరక్షరాస్యత ఎక్కువ. ముస్లిం సోదరులు ఈ రకమైన సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనానికి గురైనప్పుడు ఈ సదుపాయాన్ని కల్పించటానికి మతం మాత్రమే వారికి అడ్డంకిగా రాకూడదు. మతం మాత్రమే ప్రాతిపదిక కాదని రాజ్యాంగం చెప్పినప్పుడు మతం మాత్రమే అడ్డంకి కూడా కాకూడదు. ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ముస్లింలలో ఉన్న నిర్దిష్ట సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని గుర్తించటానికి ఒక ప్రాతిపదికను ఏర్పాటుచేసి రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్స్‌ను అమలుచేసే అవకాశాలను ఎక్స్‌ప్లోర్ చేయమని కోరుతున్నాను.

చివరగా మరొక విజ్ఞప్తి కూడా చేస్తున్నాను. మన మిత్రులు, ఇతర సభ్యులను సస్పెండ్‌చేస్తూ మనం తీర్మానం చేసుకున్నాము. ఈ వైఖరి వద్దని మేము కూడా పదేపదే చెప్పాము. మీరు కూడా గమనించారు. అయినా వారు సస్పెండ్ అయ్యారు కనుక ఈ తీర్మానం ఆమోదించిన తరువాత మరుక్షణమే పెద్దలు రోశయ్యగారు సహృదయంతో సస్పెన్షన్‌ను రివోక్‌చేసే తీర్మానం కూడా ప్రవేశపెట్టి సభలో ఉన్నత సాంప్రదాయాలను నెలకొల్పటానికి మనవైపునుండి చొరవ చూపాలని కోరుతున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు: పెద్దలు రోశయ్యగారు ప్రవేశపెట్టిన రెండు తీర్మానాలను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన రిజర్వేషన్‌ను బలపరచటమేకాకుండా పెద్దలు ముఖ్యమంత్రిగారు మొన్న ఢిల్లీకి వెళ్లినప్పుడు కూడా ప్రధానమంత్రిని కలిసి ఆ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరారు. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ రిజర్వేషన్స్ విషయంలో

ముందుకెళ్లాము కాబట్టి దానిపై తగిన చర్య తీసుకోవాలని కేంద్రప్రభుత్వాన్ని కోరాము. ముఖ్యంగా రెండు విషయాలు ఈ సందర్భంగా గుర్తుచేయాలి. ఈరోజు ఓ.బి.సి. రిజర్వేషన్‌గురించి వచ్చిన బంద్, మద్రాస్‌లో కరుణానిధి ప్రభుత్వం చేపట్టిన బంద్, భారతదేశంలో వచ్చిన ఆలోచనలుకానీయండి, ఇవి ఎవరికో వ్యతిరేకంగా, అగ్రకులాలవారికి వ్యతిరేకంగా వచ్చిన భావన కాదు. ప్రజలను ప్రిపేర్ చేయవలసిన అవసరం ఉన్నది. యు.పి.ఎ. ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ఒక రకంగా ఈ ఆందోళన, వ్యతిరేకంగా కాదు అని మనవిచేస్తున్నాను. కావలసిన ప్రిపరేషన్‌గా దీనిని మనం గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది. అందుకోసమే ఈ రోజు బంద్ పిలుపు ఇవ్వగానే రాష్ట్రప్రభుత్వం స్కూల్స్‌లో జరుగుతున్న ఎగ్జామ్స్‌ను కూడా పోస్ట్‌పోన్ చేయటం జరిగింది. ఇంతకుముందు చరిత్రలో ఈవిధంగా జరగలేదు. ఈరోజు ప్రభుత్వం అటువంటి నిర్ణయం తీసుకున్నది. మనం స్వాతంత్ర్యంకోసం పోరాడే రోజుల్లో దళితులకు ఈ దేశంలో అన్యాయం జరిగింది, మతపరంగా అన్యాయం జరిగింది కాబట్టి ఆరోజు అనేక తీర్మానాలుచేసి కాంగ్రెస్‌పార్టీ వెంటనే దళితులకు రిజర్వేషన్స్ ఇవ్వగలిగింది.

వి.పి. సింగ్ గవర్నమెంట్ ఉన్నప్పుడు మండల కమిషన్ రిపోర్ట్ వచ్చిన తరువాత కూడాఅనేకమంది విద్యార్థులు బజార్లలోకి వచ్చి ఆందోళనలు చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, పి.వి. నరసింహారావుగారు అధికారంలోకి వచ్చిన తరువాత మరల మండల కమిషన్ రిపోర్ట్‌ను తీసుకురావటం జరిగింది. అయితే ముందుగా సమాజాన్ని ప్రిపేర్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రిగారు తీసుకెళ్లిన డెలిగేషన్‌ద్వారాగాని, ఇప్పుడు ప్రవేశపెట్టిన తీర్మానాలద్వారాగాని సమాజాన్ని ప్రిపేర్ చేసుకుని అగ్రకులాలకో లేక మరొకరికో వ్యతిరేకం కాదని తెలియచెప్పాలి. ఇక్కడ మేధావులు ఉన్నారు కాబట్టి, టీచర్స్‌కు సంబంధించిన ఒక్క విషయం ఇక్కడ మనవిచేయదలచాను. రిజర్వేషన్స్ బిగినింగ్ పార్ట్‌లో ఉంటాయిగాని ఎండ్ పార్ట్‌లో ఉండే ఎగ్జామినేషన్స్‌లో అర్హత సాధించే విషయంలో మాత్రం రిజర్వేషన్స్ ఉండవు. మెడికల్ కానీయండి, ఐ.ఐ.టి. కానీయండి ఎవరు వెళ్లినప్పటికీ ఎగ్జామినేషన్ అనేది అందరికీ కామన్. అందులో కూడా విచక్షణ ఉండవలసిన అవసరం లేదు. 27% క్వోటా ప్రకారం వారిని పాస్ చేయాలని లేదు. ఎండ్ పాయింట్ అందరికీ కామన్. ఎవరూ ఇబ్బందిపడవలసిన అవసరం లేదు. దేశంలో మెరిట్‌పోతుందని అనుకోవటానికి అవకాశం లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు తీర్మానాలను నేను బలపరుస్తున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు: (కృష్ణా అండ్ గుంటూరు) అధ్యక్షా, భారత రాజ్యాంగ పీఠికలో ఒక అద్భుతమైన వాక్యాన్ని రాజ్యాంగ నిర్మాతలు వ్రాశారు. ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరగాలి. సామాజిక న్యాయం జరగటంకోసమే రిజర్వేషన్స్ ఆనాడు ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. అలాగే ఓ.బి.సి. రిజర్వేషన్‌కు సంబంధించి చూస్తే వాటికి ఒక శాస్త్రీయత ఉన్నది. రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం ఆనాడు మండల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మండల కమిషన్ అధ్యయనంచేసి సుప్రీంకోర్ట్ రిజర్వేషన్స్ 50% మించకూడదని చెప్పింది కాబట్టి 27% రిజర్వేషన్‌ను ప్రతిపాదించారు. కనుక రిజర్వేషన్‌కు కూడా శాస్త్రీయత ఉన్నది. అటువంటి రిజర్వేషన్స్‌ను ఈరోజు సుప్రీంకోర్ట్ వద్దని అనటం విచారకమైన విషయం. గతంలో ముఖ్యంగా రిజర్వేషన్స్‌పై రాజ్యాంగ సవరణ చేసినప్పుడు దానిని తీసుకెళ్లి షెడ్యూల్-9లో చేర్చారు. షెడ్యూల్-9 కూడా జ్యుడిషియల్ స్క్రూటినీకి వస్తుందని సుప్రీంకోర్ట్ చెప్పింది. ఓవరాల్‌గా కేంద్రప్రభుత్వం ఆలోచనచేసి రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. రిజర్వేషన్స్‌పై జరిగిన బంద్‌కు నా పూర్తి మద్దతును ప్రకటిస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. వారికి నా విజ్ఞాపన ఏమంటే వెనుకబడిన తరగతుల విద్యార్థులకొరకు ఎ.పి. స్టడి సర్కిల్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అని స్టార్ట్ చేశారు. అది ఆనందకరమే.

అయితే వాటిలో కేవలం సివిల్ సర్వీసెస్, గ్రూప్–1, బి.ఇడి., డి.ఎస్.సి. పరీక్షలకు మాత్రమే కోచింగ్ ఇస్తున్నారు. నాయొక్క సూచన ఏమంటే వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఐ.ఐ.టి., ఐ.ఐ.ఎమ్. ఎంట్రన్స్‌లకు అప్పియర్ అవ్వటానికై వారికి ప్రత్యేకమైన కోచింగ్ ఇవ్వటానికై ప్రత్యేకమైన శిక్షణా సంస్థలను ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి మనవిచేస్తున్నాను. రిజర్వేషన్స్‌కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. చాలా తీర్మానాల మాదిరిగా ఈ తీర్మానాన్ని కూడా చేయకుండా స్పష్టంగా కేంద్రప్రభుత్వం ఈ మేరకు రాజ్యాంగ సవరణ చేయాలనే పద్ధతిలో ఈ తీర్మానంలో తగు మార్పులుచేస్తే బాగుంటుంది. అందరూ అన్ని వివరాలు చెప్పారు. మరలా వాటినే చెప్పటంకంటే రాజ్యాంగ సవరణ చేయాలనే విషయం స్పష్టంగా ఉండేట్లు తీర్మానంలో సవరణ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. గోపీనాథ్: అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు తీర్మానాలను ఆమోదిస్తున్నాను. గత ప్రభుత్వాల కాలంలో ఎన్నడూ చేయనటువంటి దీనిని, ఈ 27% రిజర్వేషన్స్‌ను యు.పి.ఎ. ప్రభుత్వం తీసుకువచ్చింది. ఢిల్లీలో అర్జున్‌సింగ్‌గారి దిష్టిబొమ్మను కొంతమంది కాల్చటం జరిగింది. మీడియా సృష్టించిన వివాదం ఇది. ఓ.బి.సి. రిజర్వేషన్స్ అనేవి చాలా ముఖ్యం. ఇది మనందరికీ తెలిసిన విషయమే. ఇది చేయవలసినది, ఎప్పుడో చేయవలసినది. అయితే ఇప్పుడు చేసింది మన సోనియాగాంధీగారి ప్రభుత్వం. ఇక్కడి మన రాష్ట్రప్రభుత్వం దీనిని బలపరుస్తున్నది. అప్పుడు కూడా బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బి.సి.లకు రిజర్వేషన్ తీసుకురావటం జరిగింది. తెలుగుదేశంవారికి మనం ఏమి చెప్పామంటే, అయ్యా, మీరు ఆగండి, ఈ తీర్మానం అయిన తరువాత మీకు మాట్లాడటానికి అవకాశం ఇస్తామంటే వారు మాట్లాడే పరిస్థితిలో లేరు.

మిస్టర్ ఛైర్మన్: ఆరోజు బ్రహ్మానందరెడ్డిగారు, కాంగ్రెస్ గవర్నమెంట్ తెచ్చిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఈరోజుకూ నిరాటంకంగా అమల్లో ఉన్నది. ఆరోజు రాష్ట్రప్రభుత్వం తరపున నేను కూడా కావాలని పార్టీగా చేరాను.

శ్రీ ఆర్. గోపీనాథ్: తెలుగుదేశంవారికి ఈ సభద్వారా ఏమి చెబుతున్నానంటే, అయ్యా, ఒక్క నిమిషం ఉండండి, ఈ తీర్మానం అయిపోయిన తరువాత అవకాశం ఇస్తామంటే వినలేదు. నిజాలు చెబుతుంటే ఒక్క నిమిషం వినలేదు.

మ.12.20

కొన్ని నిజాలు చెబుతాను. ఒక్క నిమిషం అందరూ వినాల్సిందే. వాళ్లు ఎప్పుడైతే అంత మంది గెలిచారో అప్పుడే అనుకున్నాను. వాళ్లు అసెంబ్లీలో చేసే సాంప్రదాయాలే ఇక్కడ కూడా చేస్తారు. ఎందుకంటే అది ఎప్పుడూ కంటిన్యూ అవుతుంది.దానిని మీరు కంట్రోల్ చేయాలి. అసెంబ్లీలో గలాటా జరిగితే వెంటనే అక్కడ ఆదేశం తీసుకొని ఇక్కడకు వస్తారు. వచ్చిన వెంటనే అంతా రెడీ చేసుకుంటారు. ఇక మీదట మేం కూడా అంతా రెడీ చేసుకుంటాము. మాకేమీ ప్రాబ్లం లేదు. అయితే దీనికి పరిష్కార మార్గమేమిటో మేమిటో మీరే చెప్పండి. ఎందుకంటే ఇది పెద్దల సభ. గౌరవిస్తామని చెప్పాము. నిన్న మాట్లాడి 24 గంటలు కూడా

కాకముందే  ఇట్లా చేస్తున్నారు. అక్కడ క్లాస్ తీసుకొని వస్తారు. మీరు అడ్డుపడండి...... బెంచీల మీద నిలబడండి..... మాట్లాడితే డెస్క్ దగ్గరకు వెళ్లిపోండి అని..... దీనికి దోవ ఏమిటో చెప్పండి..... ఒబిసిల గురించి వారికేం తెలుసండీ? ..... వారి నాయకులకే తెలియదు. ఆయన మాజీ ముఖ్య మంత్రి. మా జిల్లా వాసి. సభలో లేని వారి గురించి మాట్లాడకూడదంటారు. కాని చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది. అసలు ఒబిసి ల గురించి ఆయనకు ఆలోచనే లేదు. వాళ్లు చేసింది కూడా ఏమీ లేదు. ఆయన ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వుండిరాజ్యసభ సీటు ఒసిలకు ఇచ్చారు. అదేవిధంగా ఎమ్ ఎల్‌సి కూడా ఒసిలకు ఇచ్చారు. మాట్లాడితే అన్నీ అబద్దాలే. సభను హుందాగా నడుపుకుందామని చెబుతారు. కాని ఇక్కడ వారి చర్యలేమిటో చూడండి ఇప్పుడు......

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఒబిసి రిజర్వేషన్ల పట్ల డాక్టర్ రాజేశ్వర రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందనేటటువంటి విషయం మనందరికీ ప్రస్ఫుటంగా తెలుస్తోంది. ముఖ్యంగా ఈ రోజు జరుగుతున్న బంద్‌కు సంఘీభావం తెలియ జేయటమే కాకుండా ఈ రోజు సభ ప్రారంభమైన వెంటనే కొంతమంది మిత్రులు ప్రస్తావన తీసుకువచ్చిన వెంటనే పెద్దలు రోశయ్య గారు ఏమాత్రం తటపటాయించకుండా ఏకగ్రీవ తీర్మానం చేద్దామని ముందుకు రావటమే కాంగ్రెస్ పార్టీ యొక్క చిత్తశుద్ధిని ప్రస్ఫుటంగా తెలియజేస్తుందనే మాటను మీ అందరికీ తెలియజేస్తూ ముఖ్యంగా ఈ రకమైన ఆలోచన కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి చేసినప్పటికి కూడా ఇవ్వాళ ప్రత్యేకంగా న్యాయస్థానం నుంచి ఒక చిన్న ఎదురు దెబ్బ తగిలినప్పుడు ...... ఒక మాట మాత్రం నేను మనవి చేయదలచుకున్నాను. రాజకీయ చిత్తశుద్ధి ఎంత వున్నప్పటికీ కూడా సమాజంలో మార్పు రానంతవరకు, ముఖ్యంగా సమాజం యొక్క ఆలోచనా సరళిలో కూడా కొంత మార్పు రానంతవరకు, ముఖ్యంగా సమాజంలో అంతర్భాగమైన వివిధ స్టేట్ హోల్డర్స్‌లో మార్పు రానంతవరకు .... అందులో న్యాయవ్యవస్థ కూడా వస్తుంది. న్యాయ వ్యవస్థను సైతం ..... ఆ

న్యాయమూర్తులను సైతం సెన్సిటైజ్ చేయవలసిన బాధ్యతను రాజకీయపరంగా కూడా తీసుకొని వారిని సెన్సిటైజ్ చేయడం ద్వారా వారికి తెలియజేసి కేవలం చట్టప్రకారమే కాకుండా కొంతసామాజికపరమైన అంశాలను వారు ఆలోచించి ఇటువంటి నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకున్నప్పుడు సమాజంలో అందర్నీ ముందుకు తీసుకురావాలనే భావనతోటి న్యాయమూర్తులు కూడా ఆరకమైన ఆలోచన చేస్తేనే ఖచ్చితంగా రాజకీయ నాయకులు చేసేటటువంటి ఆలోచనలకు వారు మద్దతు ఇచ్చే అవకాశం దొరుకుతుంది గనుక ఆ రకమైన వాతావరణం రావటానికి పబ్లిక్ ఫోరమ్స్ కాని, ఒపెన్ ఫోరమ్స్ కాని ఆర్గనైజ్‌చేయటం ద్వారా వారిని ఇన్వాల్వ్ చేసి అందరు స్టేట్ హోల్డర్స్‌ని ఇన్వాల్వ్ చేసి వారి భావజాలాన్ని మార్చేందుకు మనందరం ప్రయత్నం చేయాలనే మాట తో ముఖ్యంగా పెద్దలు రోశయ్య గారు ప్రవేశపెట్టిన తీర్మానాలు రెండింటికి కూడా పూర్తి స్థాయిలో మా మద్దతు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానిః సార్, రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఒబిసి రిజరేషన్స్ తీర్మానాన్ని, అలాగే ముస్లిం రిజర్వేషన్స్ తీర్మానాన్ని కూడా సంపూర్ణంగా బలపరుస్తున్నాను. దీనికి కావలసిన రాజ్యాంగపరమైన చర్యలను కేంద్రప్రభుత్వం తీసుకోవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని సీరియస్‌గా తీసుకొని పర్స్యూ చేయవలసిన అవసరం వుంది. పర్టికులర్‌గా ముస్లిం రిజర్వేషన్స్ విషయానికి వచ్చేసరికి ఇక్కడ హైకోర్టులోనే దానికి అడ్డంకి రావటం, మరల సుప్రీం కోర్టుకు వెళ్లటం, ఆ సుప్రీం కోర్టులో కూడా అది కాన్‌స్టిట్యూషనల్ బెంచ్‌కు పోవటం వలన దాని విషయంలో పర్స్యువేషన్ అన్నది అవసరం. మా నాయకులు రాజశేఖర రెడ్డి గారు ముస్లింలకు

కూడా రిజర్వేషన్లు కల్పిసూ చట్టం తీసుకొచ్చారు. ప్రస్తుతం అవి కోర్టులో వున్నాయి కనుక ఆ పర్సు్యేషన్ విషయంలో కూడా దీక్షతో కార్యక్రమాలు చేసి ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్స్ ఇచ్చేటట్లుగా చేయాలని, చేస్తారని ఆశిస్తూ ఈతీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కనుమూరు బాపిరాజుః చైర్మన్ సర్, మన ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించినటువంటి ఒబిసి రిజర్వేషన్ల బిల్లు మరియు ముస్లిం రిజర్వేషన్ల బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తూ ఈనాడు దేశవ్యాప్తంగా కనీవినీ ఎరుగని రీతిలో ఇప్పటిదాకా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆల్ పొలిటికల్‌పార్టీస్ యునానిమస్‌గా, ఒక్క మాట మీద దీనికి దేశవ్యాప్తంగా నడుం కట్టటమనేది చరిత్రాత్మకమైన విషయం. దురదృష్టకరమైన విషయమేమంటే సుప్రీం కోర్టులో వ్యతిరేకమైన కామెంట్ రావటం. ఈనాడు దేశంలో త్రీటైర్ సిస్టం నడుస్తున్నది. అవి పార్లమెంటరీ, జుడీషియరీ, బ్యూరాక్రసీ అయితే స్వాతంత్ర్య వచ్చి 60 సంవత్సరాలైనప్పటికీ ఇటువంటి పరిస్థితి వచ్చిందంటే, ఈ మూడు ultimately they have to serve the society. సమాజానికి సేవ చేయటానికి వచ్చిన ఈ కాన్‌స్టిట్యూషనల్ త్రీ టైర్ సిస్టంలో ఈనాటికి కూడా ఇందులోఎవరు గొప్ప అనేది కూడా అనుమానపడాల్సి వస్తున్నది. ఇది ఫాల్స్ ప్రిస్టేజా లేక ఇంకొకటా, దీనిని ఎలా సాల్వ్ చేయాలనే విషయం కూడా ఆలోచించాల్సిన అవసరముంది. అధ్యక్షా, ప్రజలు కూడా సలహా ఇచ్చారు. అన్‌లెస్ వుయ్ గో ఫార్ పార్లమెంటరీ అమెండెడ్ బిల్ తీసుకుంటే తప్ప అది సాల్వ్ కాదు. ఏమైనప్పటికి కూడా నా దృష్టిలో ఈ త్రీ టైర్ సిస్టంలో వున్నటువంటి వారికి ఇగో అనేది అడ్డం వస్తున్నది అనుకుంటున్నాను. ఆ ఇగో అనేది అడ్డం రాకుండా ఎక్ట్రార్డినరీగా పార్లమెంటులో అమెండ్ చేసి ఇటువంటి కార్యక్రమం రెవ్యూ చేస్తే బాగుంటుంది. అది కాకుండా ఇక్కడ రామయ్య గారు సలహా ఇచ్చారు. పేపర్ల మీద ఉండే విధంగా కాక వాటిని ఇంప్లిమెంటేషన్ చేయకపోతే తగిన న్యాయం జరగదు. ఎప్పుడో ఇటువంటి హాస్టల్స్ పెట్టివున్నాము. కాని తగిన రీతిలో స్టాఫ్ లేకపోతే న్యాయం జరగదు. అటువంటి దానికి.. I think our Hon'ble Chief Minister is always cool and have a realistic and positive approach. స్ట్రాంగ్ విల్ వున్న మనిషి కాబట్టి ఆ పెద్దలన్న మాటలను మనసా వాచా రెస్పెక్ట్ చేసి దానిని ఇంప్లిమెంట్ చేసే అవకాశముంది. కాబట్టి దీనిని ఒక కార్యక్రమంగా ఆయన చేస్తారన్న సంపూర్ణమైన విశ్వాసంతోటి నేను ముగిస్తున్నాను.

శ్రీ జి.తిప్పేస్వామిః అధ్యక్షా, గౌరవ నీయులైన పెద్దలు రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఒబిసి రిజర్వేషన్ల బిల్లు మరియు ముస్లిం రిజర్వేషన్ల బిల్లును సంపూర్ణంగా బలపరుస్తున్నాను. ఈనాడు ఉదయం సభలో జరిగిన సంఘటనలపై, సభ్యులు చేసిన ప్రవర్తనపై చాలా ఆవేదన చెందుతున్నాను. 22 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈనాడు అన్ని కూలాల వారికి ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాలకు చెందిన అన్ని కులాల వారికి ఈ నాడు శాసన మండలిలో స్థానం కల్పించి తద్వారా రాష్ట్ర సమస్యలను పరిష్కరించటానికి అవకాశం కల్పించిన సందర్భంలో ఈ సభను రద్దు చేస్తామని చెప్పే వారు ఈ రోజు ఒబిసిల గురించి మాట్లాడడం చాలా అవమానకరమైన విషయం. భ విష్యత్తులో కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ గారి నాయకత్వంలో కేంద్రంలోనూ, రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలోనూ ఒబిసిలకు భవిష్యత్తులో గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎక్కువ మద్దతు ఇచ్చేవిధంగా ప్రయాణిస్తుంది. దీనికి అందరూ మద్దతు ఇవ్వాలని నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ రెండు తీర్మానాలకు నా మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

## Passing of Resolutions

**CHAIRMAN :** Now, I will put to vote the Resolutions moved by the Finance and Legislative Affairs Minister on behalf of the Chief Minister.

Now, the question is :

1) " This House unanimously resolves to support the initiatives taken by the Government of India in respect of Reservation for Other Backward Classes and resolves to request the Government of India to take all steps necessary resolution."

2) " This House resolves to request the Government of India to take all appropriate measures for reservations to the socially and educationally Backward Muslims."

(Pause)

The motion was adopted and the Resolutions were Passed.

## గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ (కొనసాగింపు)

CHAIRMAN : Now, Puvvada Nageswara Rao Garu, you kindly initiate the discussion on the Governor's Address.

SRI PUVVADA NAGESWARA RAO : Sir, I need nearly 30 minutes of time. I will not go into other things but only confine to Governor's Address.

CHAIRMAN : Yes, you can proceed.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా,ఒక ప్రత్యేక పరిస్థితుల్లో ఈ సమావేశాన్ని జరుపుకుంటున్నాం . నేను నిన్న కూడా చెప్పాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకంటె ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకున్న దానిని అమలు పరచటంలో చిత్తశుద్ధిని ప్రదర్శించడం వల్ల 22 సంవత్సరాల క్రితం రద్దయిన శాసన మండలి తిరిగి పునరుద్ధరించబడింది. కాకపోతే ఎలక్షన్ ప్రాసెస్‌లో కొంత ఆలస్యం అయినందువల్ల ఉభయ సభలు ఒకేసారి సమావేశం కావాలని వారు ఎంత అనుకున్నాసరే ఆ సభలో అప్రాప్రియేషన్ బిల్లు పాస్ అయ్యిందాకా కాని ఈ సభ సమావేశం జరగలేదు.

మ. 12.30

అందుకని ఆంధ్రదేశ హిస్టరీలో నాకు తెలిసినంతవరకు ఒకే సంవత్సరం గవర్నర్‌గారు రెండుసార్లు సభనుద్దేశించి ప్రసంగించడమనేది ఒక అసాధారణమైన విషయం . అయినా ఆ అవకాశం వచ్చింది మనకు, It is an exmaple. 1958 నుంచి ఈనాటి వరకు ఇటువంటి అవకాశం దొరకలేదు, అవసరం రాలేదు కూడా. ఈరోజు ఇంతకుముందే మనం తీర్మానం పాస్ చేసుకున్నాం, అది కూడా ప్రత్యేక పరిస్థితుల్లో . బయట ప్రజలంతా అనేక విషయాల మీద, ముఖ్యంగా ఓబిసి కోటా మీద అన్ని పార్టీలు ఆం దోళనలు చెందుతుంటే, ఆవేదన చెందుతుంటే మనం ఇక్కడ కూర్చుని ఏదో ఆనందంగా గడపాలనే అభిప్రాయంతో కాదు. ఇంతకు ముందు బయటకు వెళ్లిన మన మిత్రులు మాట్లాడుతూ – ఇక్కడ కూర్చోలేము, ఇక్కడ కూర్చుంటే బయట వారికి అన్యాయం జరిగినట్లవుతుంది, అందుకే న్యాయం చేయడానికి బయటకు వెళుతున్నామని చెప్పి వెళ్లిపోయారు. It is already left to their wisdom. నేను పదేపదే ఎందుకు విజ్ఞప్తి చేశానంటే, ఏదైనే sanity prevail అవుతుందేమోనని. మొదటి సమావేశంలోనే బయటకు పంపించి మనకై మనం ఇక్కడ చర్చించునే సాంప్రదాయం మంచిది కాదనే విజ్ఞప్తి చేశాను. ఒక సామెత వుంది, దాన్ని ఇక్కడ వాడడం మంచిది కాదు గానీ వాడవలసిన అవసరం వచ్చింది. చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు – మాలాంటి వారి మాటలు కూడా వినడానికి వాళ్లకి ఇష్టం లేదు. కొన్నిసార్లు మనకు ప్రియమైనవి, అప్రియమైనవి కూడా మాట్లాడుతుంటాం . ఇప్పుడు కూడా గవర్నర్‌గారి ప్రసంగంపై పరిమితమైన ఉపన్యాసంలోనే మంచి విషయాలను మంచి విషయాలుగా, అలాగే ఇంకా ఏదైనా మెరుగుపరచవలసిన అవసరం వుంటే, లేకుంటే మాకు ఏవైనా అంశాల మీద అనుమానాలుంటే వాటిని కూడా ప్రస్తావించి ఈ ప్రభుత్వాన్ని ప్రభావితం చేయాలని, ఈ ప్రభుత్వం ఇంకా ప్రజలకు మంచి చేయడంలో, ప్రజలకు సామాజిక న్యాయం చేయడంలో మా పాత్ర వహిస్తూ, కమ్యూనిస్టు పార్టీ తరపున హౌస్‌లో కూర్చున్న సందర్భంలో తిరిగి ఇటువంటి తీర్మానం ప్రవేశపెట్టడం అరుదైన అవకాశం , లేకపోతే వచ్చేది కాదు. మళ్లీ మాట్లాడవలసిన పరిస్థితి వచ్చింది.

అధ్యక్షా, ఈ కొత్త సంవత్సరంలో, సర్వజిత్ నామ సంవత్సరంలో మనం సమావేశమయ్యాం . సభ కూడా ఈ సంవత్సరం వచ్చిన తర్వాతే సృష్టించబడింది, అఫీషియల్‌గా నోటిఫికేషన్ ఇచ్చారు. Now, we are functioning. అందరికీ శుభం జరగాలని కోరుకుంటున్నాం . బయటకు వెళ్లిన మిత్రులు బుద్ధి మార్చుకోవాలని, వారు కూడా మంచి ప్రవర్తనతో సభలో జరిగే చర్చల్లో పాల్గొని మనల్ని ప్రభావితం చేయాలని కోరుతున్నాను. వారిది మంచి మార్గమైతే వారి మార్గాన్ని అనుసరించడానికి, ఆలోచించడానికి అవకాశాలున్నాయి. కాని వారు ఈరోజు అనుసరించిన మార్గం సరైన మార్గం కాదని మనవి చేస్తూ, నేను గవర్నమెంటుకు నాలుగు మాటలు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గత ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం వచ్చింది. రేపు మే 14 నాటికి రాష్ట్రంలో మూడు సంవత్సరాలు పరిపాలన చేసినటువంటి ఘనత రాజశేఖర్‌రెడ్డిగారికి దక్కుతుంది. ఈ సందర్భంగా విజయోత్సవాలు జరపడానికి ప్రయత్నం చేస్తున్నారు. పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత గత ప్రభుత్వం మీద ప్రజలకు మొహం మొత్తో, లేకపోతే ఆ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంలో వైఫల్యం చెందో రాష్ట్రంలో రాజకీయ మార్పులు జరిగి ఈ ప్రభుత్వం ఏర్పడింది. మాకు రాష్ట్రంలో 20 ఏళ్లు తిరుగులేదని వాళ్లు చెబితే,

20 ఏళ్లు కాదు కదా పదేళ్ల లోనే అడ్డంకులు వచ్చాయి. ఆయన పై మార్గాన, ఆకాశం వైపు తలెత్తి చూస్తే, క్రింద సామాన్యప్రజలు వేరేగా ఆలోచించారు. నిత్యమూ కష్టపడే వాళ్లు, రైతులు, కార్మిక వర్గం, ఇతర సామాన్య ప్రజలు భిన్నంగా ఆలోచించారు. సరిగ్గా వ్యాక్యూమ్ క్రియేట్ అయ్యే టైములో political situation lead చేసే వ్యక్తిగా రాజశేఖర్‌రెడ్డిగారు అసాధారణమైన పాదయాత్ర చేపట్టారు. తెలంగాణాలో భిన్నమైన అభిప్రాయాలున్నాయి, నాకు తెలుసు . నేను ప్రతి చోటికి వెళ్లొచ్చాను. కాని అన్నింటికీ భిన్నంగా వారు కాంగ్రెస్ పార్టీలో ఐక్యమత్యాన్ని తీసుకొచ్చారు, పార్టీని పటిష్టపరిచారు, ప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. మూడేళ్లు పరిపాలన చేశారు. వారు అక్కడ ఎంఎల్‌ఏ గా వున్నపుడు నేను ఇక్కడ ఎంఎల్‌సి గా వున్నాను. When he was the Congress Party President, I was the leader of my party. ........ ఒక భిన్నమైన పరిస్థితుల్లో ఇక్కడ పరిపాలన కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారు, ముఖ్యంగా వ్యవసాయం . అందరూ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు గురించి చెబుతున్నారు. ఐటి గురించి కొంతమంది మాట్లాడారు. హైదరాబాదు చాలా డెవలప్ అవుతోంది . ఇతర ప్రాంతాలకు కూడా ఐటి ఫలాలు అందాలని వైజాగ్, విజయవాడ, తిరుపతి, కాకినాడ, వరంగల్‌లో ఐటి పార్కులు పెడతామని ప్రభుత్వం గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా చెప్పడం జరిగింది. ఐటి ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం కాదు. గతంలో ప్రభుత్వంలో వున్నవారికి ఈ విషయం చెప్పాం, వినలేదు, పెడ చెవిన పెట్టారు. అన్నింటికీ ఇదే పరిష్కారం కాదు. తప్పకుండా ఐటి కావాల్సిందే, సైన్స్ అండ్ టెక్నాలజీ రెవల్యూషన్‌లో సైన్స్ ప్రొడక్టివ్ ఫోర్స్ కావాలి. సైన్స్‌ను ఉపయోగించాలి, మానవ శ్రమ కంటె మేధో శ్రమతోటే ఎక్కువ పనులు అయ్యే అవకాశాలున్నాయి. We should utilize it. అయితే ఇంకా మానవ శ్రమ చేయవలసిన అవసరం వుంది. కల్లు గీసుకునే వాడు ఐటి ను ఉపయోగించుకోలేడు, చెట్టు ఎక్కాల్సిందే. నేత మగ్గం మీద ఆధారపడిన వాళ్లకి, కూలీ చేసే వాళ్లకి, కలుపు తీసే వాళ్లకి, నాట్లు పెట్టేవాళ్లకి కంప్యూటర్స్ ఉపయోగపడవు, ఇవన్నీ కంప్యూటర్లు చేసే పనులు కావు. ఆంధ్రదేశంలో ఇంకా 60 నుంచి 65 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు, ఆ శాతాన్ని ఇంకా తగ్గించవలసిన అవసరం వుంది. ఇంతమంది వ్యవసాయం మీద ఆధారపడవలసిన అవసరం లేదు. ప్రభుత్వం ఆ దిశలో ప్రయత్నం చేస్తోంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటులో, కేపిటలిస్ట్ డెవలప్‌మెంటులో ఇదొక భాగం . ఇంకా మరింత మంది వ్యవసాయం గాకుండా సర్వీస్ సెక్టారు, ఇండస్ట్రీస్, లేక ఇతర రకాలైన ఉపాధి లోకి మారాలి. ఆమారే క్రమంలో మనం ఉన్నాం . కారణాంతరాల వల్ల కొన్ని సెక్టార్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు అయింది. వాళ్లు 17 సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేశారు, rest of the period goes to the Congress Party అంటున్నారు, రాష్ట్రంలో వాళ్లే ఎక్కువ కాలం అధికారంలో వున్నారు, మేము కాదని అంటున్నారు. ఎందుకు చెబుతున్నానంటే, నీలం సంజీవరెడ్డిగారు , కాసు బ్రహ్మానందరెడ్డి గార్ల హయాంలో శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు వచ్చాయి. మళ్లీ తిరిగి ఈనాడు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రదేశంలో పెద్ద ఎత్తున జలయజ్ఞం చేపట్టింది. ఆ నీటిని ఉపయోగించుకోవాలి, సద్వినియోగం చేయాలి. పంట పొలాలకు నీరివ్వాలి. గ్రామీణ ప్రాంతాలలో పంటలు పండించే రైతులకు, వ్యవసాయం మీద ఆధారపడి బతుకున్న వ్యవసాయ కూలీలకు ఎక్కువ పని దొరకాలి. దాని కోసం ఒక పెద్ద యజ్ఞమే తలపెట్టారు . ఆ జలయజ్ఞం జయప్రదం కావాలని మేము మా పార్టీ తరపున మనసా వాచా కోరుకుంటున్నాం . నీటికి సంబంధించి విధాన ప్రకటన చేశారు, అది అమలుజరుగుతోంది, అది జయప్రదం కావాలని మాపార్టీ కోరుకుంటోంది. లోపాలుంటాయి, ఏమి చేస్తున్నా, లోపాలు వస్తుంటాయి. సిస్టంలో వున్న లొసుగుల వల్ల ఈలోపాలు వస్తుంటాయి. వాటిని అధిగమించాలి. విమర్శలొస్తే, వాటిల్లో సద్విమర్శలను తీసుకోవాలి. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు కట్టమని అడిగాం .

మ. 12.40

మా పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో సమతుల్యతతో అభివృద్ధి చేయాలని కోరుతుంది. దురదృష్టవశాత్తో, అదృష్టవశాత్తో అక్కడ బ్రిటిష్ పాలన, ఇక్కడ నిజాం పాలన జరిగింది. దీనికి ఉన్న చారిత్రక బ్యాక్‌గ్రౌండ్ వేరు అది మీ అంద రికీ తెలుసు. మనందరం అనుభవించాము. ముందుగా కాటన్‌దొర అక్కడ ప్రాజెక్ట్స్ కట్టడం జరిగింది. ఆ ఛీఫ్ ఇంజనీర్ చనిపోకుండా ఉంటే ఇక్కడ కూడా ప్రాజెక్ట్స్ కట్టి ఉన్నట్లయితే ఈ పేచీలు వచ్చేవి కాదేమో. But here it could not be done. అక్కడ ప్రాజెక్టు కట్టి 130 సంవత్సరాలు అయింది. విజయవాడ దగ్గర ఆనకట్ట కట్టారు. కోస్తా ఆంధ్రా అంతా ముందే నీళ్లు ఉపయోగించుకోవడానికి అవకాశం దొరికింది. వారు ఉపయోగించుకున్నారు కాబట్టి మాకు అవసరం లేదు. ఉపయోగ పడడానికి అవకాశం లేని ప్రాంతం అని తెలంగాణా ప్రాంతాన్ని కొంత నిర్లక్ష్యానికి గురి చేశారు. ఈ రోజు రాజశేఖర్ రెడ్డిగారు చేసే ప్రయత్నం పది పది హేను సంవత్సరాల క్రితం గత ప్రభుత్వం ప్రయత్నం చేసి ఉంటే ఈ రోజు ఆంధ్ర దేశ పరిస్థితులు వేరుగా ఉండేవి. రైతాంగంలో, ప్రొడక్టివిటీలో మన ఆర్థిక స్థోమత పెరిగి ఉంటే ఈ పరిస్థితి వేరుగా ఉండేది. తెలంగాణా ప్రాంతం వేరుగా ఉండాలని అనేక రకాల వాదనలు వస్తున్నాయి. అది ఒక బలమైన కోరికగా యుపి ఎలో చోటు చేసుకుంది. అన్ని పార్టీలు యుపిఎను బయట నుండి బలపరుస్తున్నాము. యుపిఎలో తెలంగాణా సమస్యను పెట్టారు. At appropriate time, with consensus it will be solved అని పెట్టించారు. రాష్ట్రప తిగారి ప్రసంగంలో చేర్పించారు. ప్రధానమంత్రిగారు చెప్పారు. Now, the situation has come. మా పార్టీ నిర్ణయం చేసింది. We have to think that this is appropriate time not for separation అని అన లేదు. మమ్ములను అడ్డు పెట్టుకొని లెఫ్ట్ పార్టీలు అడ్డు పడుతున్నాయని అక్కడక్కడ చెబుతున్నారు. ఈ కాన్‌సెన్సస్ రావడానికి అడ్డు పెట్టము. We have taken a political decision. అది మొన్న మేము భారత దేశ ప్రజలకు చెప్పాము. అప్రాప్రియేట్ టైమ్ అని we cannot prolong this issue. అంటే తెల్లవారే సరికి విడిపోము. దానిని సోనియాగాంధీగారి చేతిలో పెట్టాము. యుపిఎ సబ్‌కమిటీ వేశారు కాబట్టి ఈ ప్రభుత్వం ద్వారా పరిష్కారం చూపకపోతే అనవసరమైన ఆందోళనకు గురి అయ్యే పరిస్థితి వస్తుంది. ఆ పరిస్థితి రాకూడ దని తెలంగాణా కమిటీల మాదిరిగా రీజనల్ కమిటీలు అడిగాము. Telangana Regional Development Committee - డబ్బు ఖర్చు పెట్టడానికి , సంజాయిషీ చెప్పడానికి అన్ని ప్రాంతాలలో అటువంటి కమిటీలు వేయాలని అన్నాము. వీరికి అర్థం అయింది కాని ఎందుకు లేటు చేస్తున్నారు? లేటు చేయడం వల్ల, చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టుగా ఉంది. స్పెషల్ ప్యాకేజి అడిగాము. ఇప్పుడు అడగడం లేదు. It is left to the Government at the Centre and it is left to the Dr. Rajasekhara Reddy's Government in the State. మేము హంబుల్ రెక్వెస్ట్‌గా చెప్పాము. టైమ్ కన్స్యూమ్ అవుతుంటే వేరే అర్థాలు వస్తున్నాయి. ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి కావడానికి చాలా అవకాశాలున్నాయి. ఓఎన్‌జిసి, కెజి బేసిన్ వచ్చింది. నీళ్లు ఉన్నాయి. సముద్రాలు అక్కడే ఉన్నాయి. తెలంగాణాకు, రాయల సీమకు సముద్రాలు లేవు. ఆంధ్రప్రదేశ్ అంతా సమతుల్యతలో అభివృద్ధి చెందాలని కోరుకుందాము. సిద్దేశ్వరం ప్రాజెక్టు కట్టకున్నా మేము బాధపడ లేదు. గతంలో చారిత్రకంగా అన్ని పార్టీల వారు తప్పు చేయకపోతే ఇన్ని వందల టిఎమ్‌సిల నీరు గోదావరి, కృష్ణ నదుల ద్వారా సముద్రంలోకి పోకుండా చూస్తే బాగుండేది. ఎన్‌టి రామారావుగారు ఒక పద్ధతిలో చేయా లని అనుకున్నారు. తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి హేళన చేశారు. దానిని టేకప్ చేసినప్పుడు శ్రీమ తిఇందిరాగాంధీగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు. తమిళనాడు, మహారాష్ట్ర ప్రభుత్వం , మన ప్రభుత్వం వారు అంగీకరించి తలాకొంత టిఎమ్‌సి నీరు ఇవ్వడానికి , డబ్బు ఇవ్వడానికి ముందుకు వచ్చి ఫౌండేషన్ స్టోన్

వేయడం జరిగింది. ఇవన్నీ అగ్రిమెంట్‌లో భాగం కాదు. ఓపెనింగ్ ఛానెల్స్‌తో తీసుకువెళ్లడానికి తెలుగుగంగకు అవకాశం కల్పించారు. మద్రాసుకు రోజుకు 15 టిఎమ్‌సి నీళ్లు తీసుకువెళితే ఈ అవకాశాలు ఉండేవి కావు. కేంద్రంలో అది భాగం . ఎన్‌టి.రామారావుగారు దానవీరశూర కర్ణుడుగా అమోఘంగా నటించాడని అందరూ ప్రెయిజ్ చేశారు. He is an actor by himself. ఆంధ్ర దేశంలో తొమ్మిది నెలల్లో చారిత్రకంగా పార్టీ పెట్టే అవకాశం వచ్చింది. ఆయనతో హంద్రీనీవా, గాలేరు నగరి నేను కూడా తిరిగారు. గాలేరు ఎక్కడ ఉంది? గాలి లేదు, ఏరు లేదు. ఒక చోట చిన్న కాలువ చూపించి ఇదేనని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి నీళ్లు సముద్రంలోకి పోతున్నాయి. ఏ ప్రాంతం అయితే వెనుకబడి ఉందో ఆ ప్రాంతానికి నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇతర ఆయకట్టుకు నష్టం జరుగకుండా చూడాలి. ముందుగా నాగార్జున సాగర్‌కు నష్టం జరుగకుండా చూడాలి. పోతిరెడ్డిపాడుకు ఎంత నీరు వీలైతే అంత నీరు తీసుకువెళ్లనివ్వండి. పరీవాహక ప్రాంతం – there is some natural justice, which we have to observe. తెలంగాణా ప్రాంతంలో 66 ½ తెలంగాణా ప్రాంతంలో గోదావరి ప్రవహిస్తుంది. నిజామాబాద్ నుండి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ నుండి పాపి హిల్స్ కు అక్కడి నుండి గోదావరి జిల్లాలకు ప్రవహిస్తుంది. అక్కడ నుండి సముద్రంలో కలుస్తుంది. What to do with these places? దురదృష్టవశాత్తు, అదృష్ట వశాత్తు నీళ్లు క్రిందకు ఉన్నాయి, భూమి పైన ఉంది. సైన్సు చాలా అభివృద్ధి చెందింది. Some technique has to be developed. అంతరిక్షంలోకి వెళుతున్న రోజులలో లిఫ్ట్స్ ద్వారా త్వరత్వరగా రెక్టిఫై చేయడం మంచిది. దేవాదుల వెళ్లి వచ్చాము. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత దేవాదుల, తుపాకుల గూడెం వెళ్లి వచ్చాము. అది నక్సలైట్స్ ఉండే ఫారెస్ట్ ఏరియా. మేము వెళ్లిన రోజు దళాలున్నాయి. We went there and we saw it. ఇప్పటికీ నాకు తెలిసినంత వరకు రేపు సీజన్‌లో కూడా మీరు నీరు ఇవ్వలేరు.

మ. 12.50

నీళ్లు ఇవ్వాలి. It will take its own time. మధ్యలో ఫారెస్ట్ క్లియరెన్స్ రావాలి. అట్లాగే కల్వకుర్తి లేక ఇతర ప్రాజెక్టులు. ఇవ్వాళ ప్రాణహిత చేవెళ్ల అంటున్నాము. నిజంగానే గోదావరిలో నీళ్లు లేవు. ప్రాణహిత కలిసిన తరువాత నీళ్లు వచ్చాయి. మళ్లీ శబరి దగ్గర కలుస్తుంది. 252 టి.యం.సిల నీళ్లు శబరి నుండి వస్తాయి. ప్రాణాహిత దగ్గర నుండి 300 అండ్ ఆడ్ టి.ఎం.సిల నీళ్లు వస్తాయి. మిగిలిన చోట్ల నీళ్లు లేవు. ఈ ప్రాణహిత చేవెళ్ల I think several lifts - వస్తే మంచిదే. ఇది చాలా ఖర్చుతో కూడుకున్నది. దీనికి పవర్ కావాలి, డబ్బు కావాలి, సక్సెసీవ్‌గా వెంటబడి చేయించుకునే ప్రభుత్వం కావాలి. ఏమాత్రం ఇదైనా కూడా ఆ స్కీమ్ ముందుకు వెళ్లదు. ఆ స్కీమ్ సక్సెస్ కావాలని నేను నిండు మనస్సుతో కోరుకుంటున్నాను. వ్యవసాయానికి నీళ్లు అందించడానికి, సాగునీరు, త్రాగునీరు అందించడానికి త్వరితగతిన ఇన్వెస్ట్ చెయ్యాలని కోరుతున్నాను. తెలంగాణా ఇష్యూస్‌లో అపార్థాలకు తావు లేకుండా చూడాలని కోరుతున్నాను. మా మంచితనాన్ని, మా పట్టుదలని వారికి పదేపదే చెప్పి ఈ ప్రాధాన్యతా క్రమంలో తెలంగాణా ప్రాజెక్టులను కట్టడానికి ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను, చేస్తారని నేను అనుకుంటున్నాను. We will all try for that. ఈ రిలేషన్స్ ఉండడానికి ఏర్పాటు చేద్దాము. రాయలసీమకు నీళ్లు లేవు. Let us take Godavari Waters. కొంతమంది కడపలో వద్దని అంటున్నారు. కృష్ణా బేసిన్, గోదావరి బేసిన్ నుండి ఎన్ని నీళ్లు తీసుకెళ్లాలి? As far as my knowledge goes 80 టి.యం.సిల వాటర్ డైవర్ట్ చెయ్యాలి. Whenever you want to construct a barrage on River Godavari either at Polavaram or at different place 80 టి.ఎం.సిలకు మనం చెయ్యాలి. 80 టి.యం.సిలకు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? నాకు తెలిసినంతవరకూ సమస్య పరిష్కారం కాదు. ఇందులో 35 టి.యం.సిల నీళ్లు బయట రాష్ట్రాలకు వెళ్తుంది. 80 టి.యం.సిల నీళ్లు కాదు,

కొన్ని వందల టి.యం.సిలు నీళ్లు పోతాయి. కొంత నష్టం కూడా జరుగుతుంది. అందుకని, మనం ఈ నీళ్లను సద్వినియోగం చేసుకోడానికి ప్రయత్నం చెయ్యాలి. Every drop of water should be utilized properly to the needy. నేను ఇందాక చెప్పినట్లు, నేచురల్ జస్టిస్ ఉండాలి. ఎక్కడ పరీవాహక ప్రాంతం ఉందో అక్కడ దానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుంది. మా నీళ్లు ఎవరో ఎత్తుకొని వెళ్తున్నారు, నీళ్లు పోయేదటు అని అనుకుంటున్నాము. ఇలా కాకుండా వాటర్ ను సద్వినియోగం చెయ్యడానికి నిండు మనస్సుతో మా పార్టీ తరపున కోరుకుంటున్నాను. అట్లాగే, వీలైనంత ఎక్కువగా రాయలసీమ ప్రాంతానికి కూడా చెయ్యాలి.

MR. CHAIRMAN: Please try to conclude.

SRI PUVVADA NAGESHWARA RAO: I will try to limit myself and conclude. దీనిని కూడా మేము నిండు మనస్సుతో బలపరుస్తున్నాము.

సార్, హౌస్ కన్స్ట్రక్షన్స్, ఆరోగ్య శ్రీ పథకం, ఇందిరమ్మ పథకం ఇవన్నీ ఉన్నాయి. We will support them. ట్రూ స్పిరిట్‌తో వాటిని ఇంప్లిమెంట్ చేస్తే గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు లాభం కలుగుతుందని మనవి చేస్తున్నాను. నాకున్న సందేహాలను లేక నేను క్రిటికల్‌గా అబ్జర్వ్ చేసిన వాటిపై చెప్పవలసి ఉంది. మోడ్రనైజేషన్ కెనాల్స్‌పై రెండున్నర వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడతామని చెబుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ మోడ్రనైజ్ చెయ్యాలని చెబుతున్నారు. As early as possible, ఎందుకంటే ఆ కెనాల్స్ అన్నీ కొద్ది కాలం తరువాత శిథిలావస్తకు చేరుకుంటాయి. మళ్లీ కొత్త ప్రాజెక్టులు కట్టి కొత్త కెనాల్స్‌కి వెళ్లవలసిన పరిస్థితి వస్తుంది. అప్రాప్రియేట్ టైంలో రిపేర్స్ చెయ్యకపోతే ఉపయోగం లేదు. ఆ పెట్టుబడి కూడా త్వరితగతిన పెట్టాలని కోరుతున్నాము. దీనిని కూడా మేము నిండు మనస్సుతో బలపరుస్తున్నాను. లాస్ట్ టైం ఫ్లడ్స్ వచ్చినప్పుడు చూసాము. కొన్ని వందల ఎకరాల పంట, అట్లాగే చాలా ఇళ్లు కొట్టుకుపోయాయి. పేద వాళ్లు చాలా ఇబ్బంది పడ్డారు. ప్రత్యక్షంగా మేము కూడా అనుభవించాము. మా ఇల్లు పదహారు సార్లు గోదావరిలో మునిగిపోయింది. అయితే, పడిపోలేదు. It is a pucca building. ఇంటికి అభిషేకం అయ్యింది. ఈనాడు ఏవైతే పథకాలు పెట్టారో, వాటిని వీలైనంత త్వరగా చెయ్యాలని కోరుతున్నాను. నేను ఒకసారి ఆర్యాపురంలో చూసాను. అక్కడ ఏటి గట్లు తెగిపోయి రాజమండ్రిలోకి కూడా నీళ్లు ప్రవేశించాయి. తరువాత రిపేర్స్ చేశారు. ఈ విధంగా హోంలైఫ్‌కి, క్రోర్స్ అఫ్ ప్రాపర్టీస్‌కి డివాస్టేషన్ జరుగుతుంది. ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం మంచిదే. త్వరగా వాటికి అవకాశం కలిగించమని కోరుతున్నాను. అధ్యక్షా, గవర్నర్స్ అడ్రెస్ పై చాలా మంది మాట్లాడారు. శ్రీ పి. వి. నర్సింహారావు గారు 1991లో ఈ సంస్కరణలు ప్రవేశపెట్టినప్పుడు ఎకనామిక్ రిఫార్మ్స్ వెస్ట్ యురోపియన్ కంట్రీస్‌లో అయిన తరువాత ప్రపంచంలో చాలా మార్పులు వచ్చినతరువాత, ఈ గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ లలో ఎకనమిక్ రిఫార్మ్స్ పెట్టిన తరువాత రిఫార్మ్స్‌ను గుడ్డిగా అమలుపరిచారు. ఇక్కడ కూడా అమలుపరిచారు. చంద్రబాబు నాయుడు గారు అంతా తప్పు చేశారని నేను అనడం లేదు. That is the only way. ఏ ఇజం లేదు, టూరిజం అని అన్నారు. ఇప్పుడు what is happening? ఢిల్లీకి ఫ్రెండ్స్‌ని వెతుక్కోడానికివెళ్తున్నారు -- no, no what I have said is not correct. ప్రజలున్నారు కాబట్టి ఈ ప్రజలకు సామాన్య న్యాయం కావాలి. సోషల్ జస్టిస్, సోషల్ ఈక్వాలిటీ కావాలి. People will not relent on that. దాంట్లో రాజీ పడము. ఈక్వాలిటీ రావాలి. ప్రజలు ఈ రిజర్వేషన్స్‌ను ఎందుకు కోరుతున్నారు. ఈక్వాలిటీ కోసం జరిగే పోరాటం. మహిళలు ఎందుకు 33 పర్సెంట్ రిజర్వేషన్ కావాలని అడుగుతున్నారు. రేపు ఇంకా ఎక్కువ పర్సెంట్ కావాలని అడుగుతారు. ఇప్పుడు ప్రజలలో అణచబడిన కోరికలు బయటకి వస్తున్నాయి. ఆ ఈక్వాలిటీని సాధించడానికి మన ప్రయత్నాలు ఉండాలి. ఇది హ్యూమన్ ఫేస్‌తో జరగాలి.

ఇప్పటి దాకా ఏమి జరిగింది, మానవీయ దుక్కోణమే లేదు. ఏదైనా బాగు చెయ్యడానికి ప్రయత్నం చెయ్యాలి. ఫ్యాక్టరీని తెరిపించడానికి అవకాశం ఉంటే దానిని తెరిపించాలి. సమ్ రిపేర్స్, మోర్ ఇన్వెస్ట్‌మెంట్, మోడ్రనైజేషన్ ఇవన్నీ వేస్తా? పనికొచ్చే ఫ్యాక్టరీలను తీసుకొని వాటికి కావలసిన పెట్టుబడి పెట్టి whether it is Guntakal Spinning Mill, Azamzahi Mill or some other mill, which has been closed - అమ్మడం అనేది వద్దు. మన పూర్వీకులు ఆస్తులు క్రియేట్ చేశారు. ఉపయోగమైన మేరకు ప్రొడక్షన్‌లోకి తీసుకురావాలి. ఏమి ఉపయోగం లేకపోతే we will be one with you. దీనికి ఆ పార్టీ పేరు, ఈ పార్టీ పేరు అని కాకుండా ప్రొడక్టివిటీకి కావలసిన ఆలోచనలు జరగాలి. జరగకపోతే అపార్థాలకు దారి తీయగలదు. నిజాం సర్కారు తరువాత బస్సుల విషయంలో మన దగ్గర నేషనలైజ్ అయ్యింది. 1962 తరువాత ఆంధ్రప్రాంతంలో నేషనలైజ్ అయ్యింది. దానికోసం చిన్న స్ట్రిక్చర్స్ పాస్ చేసిన తరువాత సంజీవ రెడ్డి గారు రాజీనామా చేశారు. ఇది అందరికీ తెలుసు. It is a history. చిన్న విషయం మీద ఇది జరిగింది. ఏ ప్రాంతంలో ఇబ్బందులు పడుతున్నా we have to attend to it. అందుకని ఈ జరిగే మార్పులలో హ్యూమన్ ఫేస్‌కి కావలసిన పరిస్థితిని తీసుకురావాలి. ఎవరైతే అధునాతన సంస్కరణల ద్వారా అన్‌ఎంప్లాయ్‌మెంట్‌కి, ఇతర వాటికి అప్‌లిఫ్ట్ అయిపోయాయి. వాళ్లు ఉన్నటువంటి పరిస్థితి నుండి పక్కకు తొలగాలి. వాళ్లను స్టెబిలైజ్ చేసి, బ్రతకడానికి కావలసిన ఆలోచనలు చేస్తే మంచిదని భావిస్తున్నాను.

మ.1.00

అధ్యక్షా, కొత్తగా ఏటీఎం సెంటర్లు వచ్చినప్పుడు చాలా మంచి విషయమని అందరం అనుకున్నాము కానీ ఏటీఎం సెంటర్లలో ఫేక్ కరెన్సీ వస్తున్నది. ఈ టెక్నలాజికల్ రెవల్యూషన్‌లో అన్ని జరుగుతున్నాయి లేకపోతే ఫేక్ కరెన్సీ ఎట్లా వస్తుంది? What is happening. యూరో లాటరీ వచ్చిందని కోలా కృష్ణమోహన్ పది లక్షల రూపాయలు తెలుగుదేశం పార్టీకి విరాళం చంద్రబాబు నాయుడుగారికి ఇచ్చాడు. యూరో లాటరీ వచ్చిందని అందరికి ఒక లేఖ చూపించాడు. దీనిలో ఈవిల్స్ ఏమిటి? ఇప్పుడు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. కల్చర్ ఎలా డెవలప్ అవుతున్నదంటే which are going around Hyderabad and also in some parts of Andhra. కల్చర్ పెరుగుతుందని అంటున్నారు కానీ పెరగడంలేదు. నాకు తెలిసినంతవరకు వెస్టర్న్ కల్చర్‌లో ఉన్న మంచిని తీసుకోవలసిందే. సమానత్వం రావలసిందే. విశృఖలంగా తాగి తందనాలాడడమే ప్రధానమని, దానితోనే ఖజానాకు డబ్బు రావాలనే ఆలోచన మంచిది కాదు. రోశయ్యగారు ఇప్పుడు సభలో లేరు. ఎక్సైజ్ డిపార్టుమెంటునుంచి 5 వేల కోట్ల రూపాయల రాబడి వస్తుందని అంటున్నారు. బంగారు బాతును నేను కోయనని మంచికోసం ఉపయోగించుకుంటానని ఎన్టీ రామారావుగారు కూడా అన్నారు. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమంటే రెండవ వైపునుంచి విశృంఖలత్వంతో మన కల్చర్‌ను చెడగొట్టి, సంప్రదాయాలను చెడగొట్టి, అవసరంలేని ఇమిటేషన్‌కు పోయి చాలా కుటుంబాలు సర్వనాశనమైనాయి. ఆ విషయాన్ని మనం గమనిస్తూనే ఉన్నాం.

ప్రభుత్వానికి రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి రావలసిన డబ్బు సరిగా రావడంలేదు. హైదరాబాదు చుట్టుప్రక్కల ఎకరం కొన్ని కోట్ల రూపాయల ధర పలుకుతుంది. కొనుగోళ్లు జరిగినప్పుడు కొనుగోలు చేసిన ధరను బట్టి రెవెన్యూ ప్రభుత్వానికి రావడంలేదు. రిజిస్ట్రేషన్‌లో చూపిస్తున్న ధరకే స్టాంప్ డ్యూటీ చెల్లిస్తున్నారు కానీ వాస్తవంగా కొనుగోలు చేసిన ధరకు స్టాంప్ డ్యూటీ చెల్లించడంలేదు. ప్రస్తుతం బ్లాక్ మనీ మార్కెట్‌ను ముంచెత్తుతున్నది. Is the money coming to the Government? ఈ పరిస్థితిని ముగించడానికి వీలుంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే భయం వేస్తున్నది. భవిష్యత్తులో మనం ఎన్నికలలో పాల్గొనడానికి

అవకాశముంటుందా అని నాకు సందేహం వస్తుంది. This aspect all of us దీనికి ఫలానావారు కారణమని నేను చెప్పడంలేదు.

మిస్టర్ ఛైర్మన్: మీరు చెప్పిన సమయం పూర్తయింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, గమనిస్తున్నాను. ఒక చిన్న ఉద్యోగి అయిన చెన్నయ్య అనే వ్యక్తి దగ్గర 70 లక్షల రూపాయల ఆస్తులున్నాయి. Corruption is growing. Corruption is rampant. It is growing day by day. కంటిన్యుయస్‌గా వస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాతే కాదు. ఇప్పుడున్న ప్రభుత్వంలో కూడా corruption is going on. దీనిని ఆపాలి. దీనిని ఆపేందుకు బ్రేకులు వేయాలి. విజిలెన్స్ విభాగాలు మరింత అప్రమత్తంగా పనిచేయగలిగితే, మరింత సూపర్‌వైజ్ చేయగలిగితే కొద్దిగానైనా ఫలితాలు మన సమాజానికి రావడానికి అవకాశముంటుంది. సమాజం అభివృద్ధి చెందే క్రమంలో మీకు చారిత్రక బాధ్యత ఆంధ్ర దేశ ప్రజలు అప్పచెప్పారు. ఈ బాధ్యతలను సక్రమంగా మీరు నిర్వర్తించాలి. ప్రజలను సమదృష్టితో చూడాలి. వారి పూర్తి బాధ్యత మీ చేతులో, మా చేతుల్లో ఉందని నేను అనుకోవడంలేదు. It all depends upon so many other factors, but whatever it is. మన చరిత్రను మనం లిఖించుకోవాలి. ప్రతి మనిషి ఒక చరిత్రను లిఖించుకోవడానికి అవకాశముంది. ప్రభుత్వానికి, రాజశేఖరరెడ్డిగారికి నా మనవేమంటే మరింత కష్టపడైనా సరే అనుకొన్న పనులు సాధించాలి. ఈ సందర్భంలో విమర్శలు వస్తుంటాయి. పది మంచి పనులు చేసినప్పుడు ఒక తప్పు జరుగుతుంది. పనులేమీ చేయనప్పుడు తప్పులు జరగవు. What is the use? అందుకని పనులు చేయండి. విమర్శలు వస్తే సద్విమర్శగా తీసుకోండి. ఒక్కొక్కప్పుడు తిట్లు కూడా దీవెనలుగా భావించవచ్చు. కొంతమంది తిడుతుంటారు కావున వాటిని కుడా దీవెనలుగా తీసుకోండి.

కొందరు తొందరగా అధికారంలోకి రావడానికి చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. I don't think it will have any productive use. నేను మీకు చెప్పగలిగిన మేరకు చెబుతాము. నేను మొన్న కూడా చెప్పాను. We should not enter into the Well. We should not create any disturbance inside the House. ప్రొసీజర్ ప్రకారం జరగాల్సిందే. చేతనైతే ఇక్కడనుంచే వాదిస్తాం . మిమ్మల్ని ఒప్పించి, మెప్పించి పది నిమిషాలు ఎక్కువసేపు మాట్లాడే ప్రయత్నం చేస్తాం .

CHAIRMAN: Today the will of the House will prevail.

Sri P.Nageswara Rao: It will prevail. We all will co-operate. ఏ ఉద్దేశంతో ఈ సభను పునరుద్ధరించడం జరిగిందో ఆ మేరకు సద్వినియోగం చేయడానికి ప్రయత్నిద్దాం. రెండు సభలను బాగా నిర్వహించి రాష్ట్రం గురించి ప్రయత్నం చేయమని గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా కోరారు. దానిని జయప్రదం చేయడానికి మా వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిసాం . మేం నిర్మాణాత్మకమైన సలహాలు ఇస్తాం . ఒకవేళ ఎక్కడైనా పొరపాటు జరిగితే అరమరికలు లేకుండా పొరపాటు మావైపునుంచి జరిగిందని, మేమిలా భావిస్తున్నామని, ఇక్కడ ఇలా జరిగిందని, ఇక్కడ lethargy ఉందని, కరప్షన్ ఉందని చెబుతాము. పనులు సక్రమంగా జరగడంలేదని చెప్పి, దానిలో మంచి ఉందని తీసుకోమని చెబుతాము. ఒకవేళ చెడు ఉంటే మాకు కూడా తెలియజేయండి. What you said is not correct or wrong information. We will try to get corrected also. ప్రజాస్వామ్యం అలా అభివృద్ధి చెందడానికి ప్రయత్నం చేద్దాం . ప్రజాస్వామ్య

విలువలు పెరగాలి. గత శాసనమండలిలో అప్పుడు పెద్దలు ప్రసంగించే సమయంలో మేం గంటల తరబడి వినేవారం . పుచ్చలపల్లి సుందరయ్యగారు రెండు గంటలు మాట్లాడితే వినేవారం . తెన్నేటి విశ్వనాథంగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, తరిమెల నాగిరెడ్డిగారు, అలాంటి చాలామంది పెద్దలు ఈ సభలో మాట్లాడారు. అధ్యక్షస్థానంలో ఉన్న పెద్దలు కూడా చాలా మంది విలువైన సలహాలు ఇచ్చారు. రోశయ్యగారి విమర్శ సర్కాస్టిక్‌గా ఉంటుంది. ఏదైనా Contribution given by him has been put in Governor's Address. 17 years he has contributed. Contributed negatively also. ఈ సభలో 17 సంవత్సరాలు సభ్యులుగా ఉండి వారు కొంత కంట్రిబ్యూట్ చేశారు. వారికి కోసం వచ్చింది. నేను చెప్పిన మూడు ఆరులను నిన్న ఎవరో గుర్తు చేస్తున్నారు. రాజశేఖరరెడ్డిగారు కూడా ఆరే కదా అన్నారు. అదేమో సృష్టించింది. ఈ ఆరు ఏమో క్రియేటివ్. This is creative. That is destructive. It is right. Let it be adopted in Andhra Pradesh. ఈ సభను పునరుద్ధరించడం మంచి సాంప్రదాయం . ఇక్కడ ప్రజాస్వామ్యం పరిఢవిల్లి, రాష్ట్ర ప్రయోజనాలకు మంచి జరగాలి. మంచి చేయాలి. తప్పు చేయలేదు. ఈ సభ వృథా కాదు. పనిలేక ఇక్కడ ఉద్యోగాల కోసం రాలేదు. We are all with purpose and the Parties select. Everything will be all right. We will co-operate with the Chair and also with the Ruling Party and we will give constructive suggestions. We hope everything will be also we will cooperate with the chair and also with the ruling party in construction. ఒకవేళ ఏమైనా లోపాలుంటే సరిచేసుకోవడానికి ప్రయత్నం చేస్తాం . Every day is a learning day for us. Nobody is above board. సంపూర్ణమైన నాలెడ్జి మీకు, నాకూ ఉందని నేను అనుకోవడంలేదు. నా కోరిక కూడా రావాలనే. ఈ సభలో కొత్త సభ్యులు కూడా వచ్చారు. పెద్దల సభ నుంచి మంచిని శాసనసభకు పంపించాలని పదే పదే నన్ను చాలా మంది సభ్యులు అడుగుతున్నారు. శాసనసభలో ఏదో జరిగి వాయిదా పడింది కావున ఇక్కడనుంచి మంచి మెసేజ్ అక్కడకు పోవాలి. శాసనసభను గౌరవిద్దాం, వారు కూడా మన సోదరులే. ఇక్కడ అంశాలను, విషయాలను బాగా చర్చించాలి. ఈ సభ బడ్జెట్ సమావేశాలకు ముందే వచ్చి ఉంటే బాగుండేది. It is only Governor's Address for two days. Everybody will get ten minutes or half an hour. రెండు రోజుల్లో అయ్యేది కాదు. దీర్ఘకాలం ఈ సభ ఉంటే మరింత మంది పెద్దలు ఈ సభలోకి వచ్చి భావి తరాలవారికి ప్రజాస్వామ్యం, అభివృద్ధి, రాష్ట్ర పురోభివృద్ధికి ఈ సభ తన పాత్రను తాను నిర్వహించితే చారిత్రాత్మక మార్పు జరిగి రాష్ట్రానికి ఉపయోగపడుతుందని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మ 1.10

చైర్మన్:- మాక్జిమమ్ టెన్ మినిట్స్ టైమ్ ఇస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు:- అధ్యక్షా, మీరు పది నిముషాలు అంటున్నారు. కొద్దిగా సమయం అదనంగా ఇవ్వండి. పాయింట్స్ మాట్లాడతాను. ఒక విజ్ఞప్తి ఏమంటే మొదలు మాట్లాడిన వారికి సమయం ఎక్కువ అయ్యి, తరువాత మాట్లాడేవారికి అసలు సమయం లేని పరిస్థితి అయితే ఇబ్బంది అవుతుంది. టైమ్ పెట్టండి. ఎవరికైనా టైమ్ పెట్టండి. టైమ్ ఫాలో అయితే అన్ని రకాలుగా ఉపయోగం జరుగుతుంది. నా రిక్వెస్ట్ ఏమంటే – మేము సద్విమర్శలే చేస్తాము. మేము సుందరయ్య గారి వారసులం. తప్పనిసరిగా సద్విమర్శలే చేస్తాము. అదే సందర్భంలో నా విజ్ఞప్తి ఏమంటే అధికార పక్షానికి కొద్దిగా టైమ్ అటూ, ఇటూ ఇచ్చినా ప్రతిపక్షాలకు మాత్రం న్యాయమైన టైమ్ ఇవ్వాలని నా విజ్ఞప్తి. మా రాఘవ రెడ్డి గారు చెబుతుంటారు. మీరు పాజ్ చేసి చూస్తుంటారు. పాట తీసివేయకండి. పాట ఉంచి చూడమని చెబుతుంటారు. మీరు ఆ విధంగా ఉంచాలని నా

విజ్ఞప్తి. ఇంకో విషయం ఏమంటే ఇది పెద్దల సభ. పెద్దల సభ అని పత్రికలలో వార్తలు వస్తు న్నటువంటి సందర్భం. పెద్దల సభగానే ఉండాలని కోరుకుంటున్నాము. ఆ విధంగానే మాకు ఉన్నటువంటి అభిప్రాయం తెలియజేస్తున్నాను. ఇటీవలనే శాసనసభలోనే గవర్నరుగారి ప్రసంగం జరిగింది. దాని మీద చర్చ కూడా జరి గింది. ఆ చర్చ సందర్భంగా మా పార్టీకి సంబంధించిన నాయకులు చాలా సవరణలు కూడా ప్రతిపాదించారు. ఆ సవరణలు పరిశీలించకుండానే యధాతథంగా గవర్నరు గారి ప్రసంగం ఉన్నదని మాకు ఉన్న అభిప్రాయం. నేను కూడా కొన్ని సవరణలు ప్రతిపాదిస్తున్నాను. ఆ కాపీ కూడా తమకు ఇవ్వడం జరిగింది. ఆ సవరణలు దృ ష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను. చాలా అంశాలు గవర్నరుగారి ప్రసంగంలో ఉన్నాయి. అందులో 26 ముఖ్యమైన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. అన్ని సమస్యలు మీ దృష్టికి తీసుకురాలేము. కొన్ని విషయాలు మాత్రం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా తాగునీరు. సాగునీరు. ఈ తాగునీరు, సాగునీరుకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం స్పందన బాగానే ఉంది. కానీ ఆశించిన విధంగా లేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా జల యజ్ఞం. ఈ జల యజ్ఞం విషయంలో ఒక స్పష్టమైన విధానం ఉంటే మన రాష్ట్రంలో సమస్యలు లేకుండా ఉండడానికి అవ కాశం ఉంది. మా పార్టీ అనేక సందర్భాలలో వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పటికి కూడా దురదృష్టకరమైన అంశం. ఒక స్పష్టమైన జల విధానం ప్రకటించడం లేదు. అందువల్ల ఈ రాష్ట్రంలో చాలా సమస్యలు వస్తు న్నాయి. పోతిరెడ్డిపాడు, పోలవరం, పులిచింతల ఇవన్ని ఉన్నాయి. ఇలాంటి సమస్యల వల్ల ప్రాంతీయ తత్వం, వివక్షత లాంటి అంశాలు రావడానికి అవకాశం వస్తుంది. ఇప్పటికైనా స్పష్టమైన జల విధానం ఈ ప్రభుత్వం ప్రక టించాలని నేను కోరుతున్నాను. సంవత్సరానికి 12 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామని చెబుతున్నారు, చాలా సంతోషం. కాని, చెబుతున్న దానికి ఆచరణకు చాలా వ్యత్యాసం ఉంది. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలి. ఉదాహరణకు మా నల్గొండ జిల్లాలో శ్రీశైలం కెనాల్‌కు సంబంధించి 2,813 కోట్ల రూపాయలు కేటాయిస్తామని అన్నారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయ్యింది. ఇప్పటికీ అ,అల దగ్గరే ఉన్నది. 5 సంవత్సరాలలో 2,813 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలంటే ఇప్పటికీ రెండేళ్లయ్యింది. మిగతా మూడు సంవత్సరాలలో ఖర్చు పెట్టా లంటే అయ్యే పనా? అంటే, ఆచరణకు చెప్పే దానికి, చాలా వ్యత్యాసం ఉంది. అదే విధంగా ఉదాహరణకు మా నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ సమస్య చాలా తీవ్రంగా ఉంది. మూడు సంవత్సరాలలో మంచినీళ్లు అందిస్తామని చెప్పారు. ఇప్పటికీ 42 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి మూడు సంవత్సరాలు అయ్యింది. అదే విధంగా హైదరాబాదుకు మంచినీళ్లు తీసుకురావడానికి 1100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రెండు సంవత్సరాలలో నీళ్లు తీసుకురావడం జరిగింది. ఈ వివక్షత జరుగుతోంది. మా నల్గొండ జిల్లాలో సకాలంలో డబ్బు ఇచ్చి సకా లంలో కార్యక్రమాలు పూర్తి చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా భూయజ్ఞం. ఈ భూయజ్ఞానికి సంబంధించిన విషయం కూడా ఆ విధంగానే ఉంది. దానిలో అసైన్డ్‌కు సంబంధించిన భూములు, వివిధ రకాల ప్రభుత్వ భూములున్నాయి. మా జిల్లాలో సుమారు ఒక లక్షా డబ్బై ఆరు వేల ఏడు వందల యాభై ఎకరాల భూమి ఉంది. ఈ భూములన్నిటినీ ప్రభుత్వం బయ టకు తీసుకొచ్చి పేదలకు పంపిణీ చేస్తామని చెప్పారు. మూడు నెలల సమయం ఇస్తామని చెప్పారు, ఇప్పటివ రకూ ఈ భూములు బయటకి రాలేదు. దానికి ఆధారాలు రాలేదు. అవి ఎప్పటికి వస్తాయన్నది ప్రశ్నార్థకంగా ఉంది. ముఖ్యమంత్రి గారు తమ భూములను పేదలకు పంపిణీ చేసి అదే విధంగా ప్రభుత్వానికి స్వాధీనం చేసిన పరిస్థితి ఉంది. వారి మాదిరిగానే మిగతా జిల్లాలలో ప్రజాప్రతినిధులుగా ఉన్నటువంటి వారు ముఖ్యంగా

అధికార పక్షానికి సంబంధించినవారు వారి భూములను కూడా స్వాధీనం చేసి ఆదర్శంగా నిలిస్తే మంచిది. ఉదాహరణకు మా జిల్లాలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి స్వాధీనంలో రెండు ఎకరాలు కుంట శిఖం భూమి ఉంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: సభలోలేని సభ్యుల గురించి ప్రస్తావన చెయ్యడానికి ముందుగా పర్మిషన్ తీసుకోవాలి. సభలో లేని వారి గురించి ఇక్కడ చెప్పకూడదు.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, లేకున్నా చెప్పడానికి అభ్యంతరం లేదు. ఇలాంటివి తమరికి వివరంగా తెలియజెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఏదైనా ఆచరణకి, చెప్పేదానికి తేడా ఉన్నదని మాకున్నటువంటి అభిప్రాయం. ఈ విషయం కూడా ప్రభుత్వ పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టారు.ఆరోగ్యం హాస్పిటల్‌కి సంబంధించింది. నాకున్నటువంటి అభిప్రాయం ప్రకారం ఇప్పటికే ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో మందులు లేవు, డాక్టర్లు లేరు, అనేక రకాలుగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాటికి మందులు ఇచ్చి, డాక్టర్లను వేసి వేకెన్సీలున్నచోట ఫిలప్ చేస్తే ఎంతో ఉపయోగపడుతుంది. ఆ విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలని మాకున్న అభిప్రాయం. అదే విధంగా చేనేతకు సంబంధించి, ఇతర చేతి వృత్తులకు సంబంధించి అనేక విషయాలు తెలియజేశాము. చేతి వృత్తులకు సంబంధించి వారి కొనుగోలు శక్తి పెంచే విధంగా వ్యవహరించాలి. ముఖ్యంగా చేనేత రంగానికి, వారి కూలీ గడవకుండా ఉండడం మూలంగా ఇతర కూలీ పనులకు పోయే పరిస్థితి దాపురిస్తుంది. పెద్దలు రోశయ్య గారికి ఈ విషయంలో చాలా అనుభవం ఉంది. దీనికి సంబంధించిన విషయం వారు టైం ఇస్తే, మరింతగా వారికి తెలియజేస్తాను. ఇవ్వాళ చేనేత రంగానికి సంబంధించి అదే విధంగా రజక, గీత, మత్స్య, గొర్రెల మేకల పెంపకందార్లు ఈ విధంగా అనేక చిన్నచిన్నవృత్తులకు *సంబంధిం ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. సంక్షేమాన్ని కట్ చేస్తున్నారు. కేవలం పేరు చెప్పడం తప్ప ఆచరణలో అమలుజరగడం లేదని మాకున్న అభిప్రాయం. అదే విధంగా మైనారిటీలకు సంబంధించిన విషయాలలో కూడా* ఒకరకమైన ఫండ్‌ను మరొక రకంగా డైవర్ట్ చేసి పేరు మార్పిడి తప్ప ఆచరణలో సక్రమంగా లేదని మాకున్న అభిప్రాయం. దళితుల విషయంలో కుల వివక్షత వ్యతిరేక పోరాటం వారు పోరాటం చేశారు. మా రాఘవరెడ్డి గారు నిరవధిక నిరాహారదీక్ష చేశారు. ప్రభుత్వం దానికి కొన్ని హామీలు ఇచ్చింది. ఆ హామీలు అమలుచెయ్యడానికి ప్రయత్నించాలని కోరుతున్నాము.

ఇంకొక ముఖ్యమైన విషయం ఇందిరమ్మ ఆదర్శ గ్రామలని చెప్పారు. చాలా సంతోషం. పెన్షన్స్, ఇళ్లు ఇస్తున్నారు. పెన్షన్స్ కొంచెం ఉపయోగకరంగా ఉన్న మాట వాస్తవం. ఇప్పుడు ఇళ్లు కడుతున్నారు. కాని, ఇళ్లు కట్టే దగ్గర ఉదాహరణకు మా జిల్లాలో 1,05,985 ఇళ్లు మంజూరైతే ఇప్పటికీ 12,789 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. అంటే పది శాతం కూడా పూర్తి కాని పరిస్థితి ఉంది. కారణం ఏమిటంటే, 32 వేల చిల్లర మన గవర్నమెంట్ ఇస్తుంది. 25 వేలు, మూడు వేల మెయింటనెన్స్ , మూడు వేల చిల్లర జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఇస్తున్నారు.

మ. 1.20

రు. 31 వేల చిల్లర యిస్తున్నారు. కానీ దీనికి సిమెంట్, సీకులు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఎవరు ఇల్లు కట్టుకునే పరిస్థితి లేదు. డబ్బు వున్న వారు కడుతున్నారు తప్ప మామూలు వారు కట్టే పరిస్థితి లేదు. ఈ డబ్బుకు కేవలం బేస్‌మెంట్ లెవెల్‌వరకే కట్టే పరిస్థితి వుంది. ఇటీవల రాష్ట్రపతి గారు మాట్లాడుతూ సుమారు

లక్ష రూపాయలు యిస్తే తప్ప ఇల్లు కట్టడం సాధ్యం కాదని చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వం ఇంటి కొరకు యిస్తున్న డబ్బు సరిపోదు. లక్ష రూపాయలు యిస్తే తప్ప న్యాయం జరగదు. అంతే కాకుండా ఇళ్లు సకాలంలో పూర్తి కావాలి. ఇళ్ల నిర్మాణం కొరకు అదనంగా డబ్బు మంజూరు అవసరం అనేది మా అభిప్రాయం .

( 'ఈ డబ్బుతో కట్టడం సాధ్యపడుతుంది' అంటూ అధికార పక్ష సభ్యుని నుండి కామెంట్ )
ప్రభుత్వం అనుకుంటే ఏదయినా సాధ్యపడుతుంది. జలయజ్ఞానికి లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం యివ్వగలదు. పేదల విషయంలోనే మీకు డబ్బు సమస్య వస్తున్నది.

( ' గత ప్రభుత్వం ఎంత యిచ్చింది' అంటూ అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్ )
గత ప్రభుత్వం ఎంత యిచ్చిందనేది వేరే విషయం . పేదలకు మరింత న్యాయం జరగాలి. రు. 200 చొప్పున పెన్షన్స్ యిస్తున్నారు. నేను ఈమధ్య కాలంలో కొన్ని ప్రాంతాలు పోయాను. వికలాంగులకు కూడా అదే రు. 200 పెన్షన్ యిస్తున్నారు. వికలాంగులు తమకు రు. 500కు పెన్షన్ పెంచవలసిందిగా కోరుతున్నారు.

( ' గతంలో రు. 50 మాత్రమే యిచ్చేవారు' అని అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్స్)
గతంలో రు. 50 యిచ్చారా, రు. 75 యిచ్చారా అనేది సమస్య కాదు. మీరు మంచి చేస్తే మీకు మంచి పేరు వస్తుంది. చెడు చేస్తే చెడు పేరు వస్తుంది. వారు మంచి చేయలేదు కనుకనే మీరు అధికారానికి వచ్చారు. మీరు మంచి చేస్తే ప్రజలు సంతోషపడతారు. వారు యివ్వలేదు, మేము యిచ్చాము అంటే ఎలా? ఇది గౌరవప్రదమైన చర్చ కాదు. పేదలకు యింకా ఏమి మేళ్లు చేయగలమనేది ఆలోచించండి. రిజర్వేషన్స్ సమస్య యిప్పటివరకు వుండవలసిన అంశం కాదు. రిజర్వేషన్స్ యొక్క ఫలితాన్ని అనుభవించే శక్తి ఈ ప్రజలకు రాకపోతే ఎవరూ ఏమి చేయలేరు. రు. 30 వేలతో గృహ నిర్మాణం సాధ్యం కాకపోవచ్చు. అందరి కొనుగోలు శక్తి పెరగవలసిన అవసరం వుంది. ఈ విషయాలన్నింటిలో ప్రభుత్వం సహాయం చేయాలి. దీన్ని సద్విమర్శగా తీసుకొని ఆచరణసాధ్యమైనవి చేయండి. ఇంకా చాలా అంశాలు వున్నాయి. పెద్దలు సమయం కేటాయించారు కాబట్టి అధ్యక్షుల వారికి నమస్కరిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్: పి. సుధాకర్ రెడ్డిగారూ, మాట్లాడండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, నాపేరు పొంగులేటి సుధాకర్ రెడ్డి. పి. సుధాకర్ రెడ్డి పేరుతో మరొక సభ్యుడు వున్నారు.

( ' ఏ సుధాకర్ రెడ్డి పేరుతో పిలిచినా మీరే పలకండి ' అంటూ అధికార పార్టీ సభ్యుని నుండి కామెంట్ )
అధ్యక్షా, 22 సంవత్సరాల తరువాత ఈ శాసన పరిషత్ పునఃప్రారంభమైనది. 1958లో స్వర్గీయ మాడపాటి హనుమంతరావు లాంటి వుద్దండుడు అధ్యక్ష స్థానంలో కూర్చున్న నేపథ్యంలో , 22 సంవత్సరాల గ్యాప్ తరువాత , నిన్న పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పినట్లుగా , ముగ్గురు ' ఆర్ ' ల వల్ల ఈ సభ రద్దయిన నేపథ్యంలో , ఒక ' ఆర్ ' రోశయ్య గారు మంచి స్పిరిట్‌తో, మా అందరికీ ఆదర్శంగా బాగా మాట్లాడతారనే దృష్టితో మిగతా రెండు ' ఆర్‌లు ' కలిసి రద్దు చేశారనే కార్యక్రమం తప్ప, ఎగయిన్ రామేశ్వర్ ఠాకూర్ గారు, వై.యస్. రాజశేఖర రెడ్డి గారు, రోశయ్య గారు, అంటే మరలా మూడు 'ఆర్'లతో , యిప్పుడు

సదుద్దేశంతో , డెమొక్రసీలో ఒక ప్రక్రియగా రాజ్యాంగం పొందుపరచినటువంటి ఒక విధానంలో భాగంగా ఈ శాసన పరిషత్ ఏర్పాటయిన నేపథ్యంలో చైర్మన్‌గా వున్న మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. శాసనమండలి సభ్యులైన నిష్ణాతులు, రాజనీతిజ్ఞులు, సోషల్ వర్కర్స్ అందరికీ నా శుభాకాంక్షలు. ఈ శాసనమండలిని మరియు శాసనసభను వుద్దేశించి గవర్నర్ గారు రాజ్యాంగపరంగా ఉభయ సభలను వుద్దేశించి నిన్న ప్రసంగం చేసిన నేపథ్యంలో ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకునిగా వుంటూ, తొమ్మిది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా వున్న పెద్దలు తన సహజ బుద్ధితో ప్రత్యేక కార్యక్రమానికి రాకుండా సభా మర్యాదలను, డెమొక్రసీని అగౌరవపరచి, ప్రజల ఒత్తిడితోనో, పార్టీ ఒత్తిడితోనో నిన్న రాజ్యాంగపరంగా గవర్నర్‌గారు యిచ్చిన ప్రసంగం పైన మరలా అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో రికార్డును స్ట్రెయిట్ చేస్తూ వున్నాను. శాసనమండలిలోని అందరు సభ్యుల తరఫున ఆ వ్యక్తికి ' సర్వజిత్ ' నామ సంవత్సరంలో శుభం జరగాలని, అదే విధంగా మీకు , మాకు, అందరికి శుభం చేకూరాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అలాంటి వారికి, యిక్కడి నుండి పోయిన వారికి మంచి బుద్ధిని కలుగజేసి , మనందరికి, పెద్దల సభకు గౌరవం కలిగేటట్లు అర్థవంతంగా, సమర్థవంతంగా రాష్ట్ర నిర్మాణానికి, సమగ్ర రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకుంటారని మొట్టమొదటగా కోరుకుంటున్నాను. భగవంతుని దయవల్ల ఈ సభకు వన్నె రావాలని, మంచి జరగాలని కోరుకుంటున్నాను. మేధావులైన రామయ్య గారు, నాగేశ్వరరావు లాంటి పెద్దలెందరో ఈ సభలో వున్నారు. మా కాంగ్రెస్ తరఫున మాణిక్‌రావు గారు, గోవర్ధన్ గారు, జానీ గారు, పాలడుగు గారు యింకా చాలా మంది వున్నారు. గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి కొరకు, హరితాంధ్ర ప్రదేశ్ నిర్మాణం కొరకు , విలువలకు త్యాగానికి మారు పేరు అయిన సోనియా గాంధీ నాయకత్వంలో యుపిఏ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అదనంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తున్నాను. ' వై ' అంటే యూత్‌ఫుల్, ' యస్ ' అంటే సక్సెస్‌ఫుల్ అయిన డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో విజయవంతంగా మూడు సంవత్సరాలు ముగించుకోబోతున్నాము. మే 14 తేదీకి సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు సూచికల నేపథ్యంలో పని చేస్తున్న ఈ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మనందరికి మంచి జరగాలని, బిలో పావర్టీ లైన్ ( బిపియల్) వున్న వారందరికి మేలు జరగాలని అన్ని రకాలుగా వైద్యం, జలయజ్ఞం, పావలావడ్డీకి రుణాలు, ఇందిరమ్మ కార్యక్రమం, యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఆదర్శప్రాయమైన యిరిగేషన్, పేదల, బలహీన వర్గాల సంక్షేమం, విద్యార్థుల సంక్షేమం, విద్య, వైద్యం, గిరిజన సంక్షేమం, హరిజనులు, మైనారిటీలు, అన్ని వర్గాల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు నిజంగా ముదావహం . కానీ దురదృష్ట వశాత్తు వ్యవసాయమే దండుగ అన్న వ్యక్తికి , డిగ్రీలే దండుగ అన్న వ్యక్తికి , కేవలం రాజకీయ దుగ్ధతో , ఈర్ష్య, అసూయలతో, రాజకీయ లబ్ది పొందడం కోసం ఈ చట్టసభలను ఉపయోగించుకుంటూ , పబ్లిసిటీ కొరకు పాకులాడుతున్నారు. ' పేదవారి కోరకు మేము పుట్టాము' అని పలకడం శోచనీయం . పార్టీని స్థాపించిన వ్యక్తి, పార్టీ వ్యవస్థాపకుడు ' అవినీతికి కేరాఫ్ 'అని చెప్పిన వ్యక్తి,, పార్టీ వ్యవస్థాపకుడు పైనుండి చూస్తున్న పరిస్థితిలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా , రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవడానికి, నిర్మాణాత్మక పాత్రవహించడానికి ముందుకురావడం లేదు. సద్విమర్శలు చేయడంలో ప్రధాన ప్రతిపక్షం విఫలం అయింది. ఆంధ్రప్రదేశ్ అనే వటవృక్షం మీద కూర్చుని, నీరుపోసి, ఎరువు వేసి, తగిన ఫలితం పొందవలసిన తరుణంలో , ఆ చెట్టుపై కూర్చొని, చెట్టు నీడన వుండి ఆ చెట్టు కొమ్మలనే గొడ్డలితో నరికే ప్రయత్నం చేస్తున్న సభ్యులకు నేను శాసనమండలి మాధ్యమం ద్వారా అప్పీలు చేస్తున్నాను ఇప్పటి నుండయినా కలిసి రండి. ప్రాజెక్టుల మీద పక్క రాష్ట్రాల నుండి కంప్లయింట్స్‌యివ్వడం కాదు. ఖమ్మం జిల్లాలోని దుమ్ముగూడెం దుమ్ము దులిపి 'రాజీవ్ సాగర్ ' పేరుతో పని చేస్తున్నారు. ముఖ్యమంత్రి రాజుశేఖర

రెడ్డి జలయజ్ఞం పేరుతో బ్రహ్మాండమైన కార్యక్రమం చేస్తున్నారు. పనులు జరుగుతున్నాయి. కరకట్టల నిర్మాణం జరుగుతోంది. గోదావరి బ్యాంక్ దగ్గర పోలవరం , పులిచింతల యివన్నీ కార్యరూపంలోకి వచ్చాయి. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో కోటి ఎకరాల భూమిని సాగులోకి తెచ్చే లక్ష్యంతో, అచంచల విశ్వాసంతో, ధైర్యంతో ముందుకుపోతున్న ఈ పరిస్థితుల్లో , ఈ ప్రభుత్వంపై అవాకులు చవాకులు మాట్లాడుతూ తమ పబ్బం గడుపుకోవడానికి చూడడం అనేది శోచనీయం . ' ఇందిరమ్మ కార్యక్రమం' చాలా మంచి కార్యక్రమం . ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ యిన్ రూరల్ ఏరియాస్ అండ్ మోడ్రనైజేషన్ ఆఫ్ మునిసిపల్ ఏరియాస్, చాలా మంచి కార్యక్రమం . ఇది దేశం మొత్తం మీదనే మొట్టమొదటి కార్యక్రమం . రెవిన్యూ లోటు పెంచకుండా నాణ్యంగా, భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ రాష్ట్రంగా వుందంటే అందుకు ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి, ప్రభుత్వానికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈరోజు ఫ్యాబ్ సిటీ లాంటి కార్యక్రమాలు, ఇంటర్‌నేషనల్ సిటీ, ఎన్నో ప్రాజెక్టులు , పరిశ్రమలు మన రాష్ట్రంలో వస్తున్నాయి. అందరూ కలిసి రండి. ఈనాడు ' ప్రాణహిత చేవెళ్ల' వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. వెనుకబడిన రాయలసీమ, వెనుకబడిన తెలంగాణా ప్రాంతాలలో అభివృద్ధి శాఖను ఏర్పాటు చేసి , శాంతభద్రతలను అదుపు చేసి, శభాష్ అనిపించుకొని, అవినీతిశక్తులను కంట్రోల్ చేసి భారతదేశం మొత్తం మీదనే భారతదేశం యొక్క పోలీస్ విధానం, హోంశాఖ విధానం మేలైనదని కేంద్రం పరిగణిస్తూ వుందంటే అది ఆదర్శనీయం కాదా అని అడుగుతున్నాను. గవర్నర్ గారి ప్రసంగం ' కొత్త సీసాలో పాత సారా ' అనడం అనేది కేవలం విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నట్లుగా వుందని మనవి చేస్తున్నాను.

మ.1.30

మీ మాధ్యమం నుండి తెలియచేస్తున్నాను. ఈ రోజు నేను ప్రభుత్వానికి కూడా అప్పీల్ చేస్తున్నాను. మీరు అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. స్టూడెంట్స్‌కు సంబంధించి ఓ.బి.సి. లకు 27 శాతం కోటా అమలు చేయాలని సోనియా గాంధీ నాయకత్వంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించినప్పటికీ, కోర్టు అడ్డంకి వల్ల ఈరోజున అది ఇంప్లిమెంట్ కాకుండా పోతున్నది. కోర్టులంటే నాకు కూడా గౌరవం ఉంది. న్యాయవ్యవస్థ మీద గౌరవం ఉంది. కాని చట్ట సభలు చేసిన నిర్ణయాన్ని అమలు చేయడంలో కోర్టు అడ్డంకిగా మారిన నేపథ్యంలో దాన్ని వ్యతిరేకించే కార్యక్రమాలకు నేను కూడా సంఘీభావం వ్యక్తం చేస్తున్నాను. అదే విధంగా ఈరోజు ఈ సభలో మైనార్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం ప్రవేశపెట్టబడింది. నిజంగా ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారికి హ్యాట్సాఫ్ తెలియచేస్తున్నాను. భారతదేశంలోనే మొట్టమొదటగా మన రాష్ట్రంలో మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించడం జరుగుతోంది. నేను అనేక కార్యక్రమాల నిమిత్తం దేశ వ్యాప్తంగా పర్యటించే సందర్భంలో యు.పి.లో ముస్లింలు అడుగుతున్నారు రిజర్వేషన్ కావాలని, బీహార్‌లో అడుగుతున్నారు, గుజరాత్‌లో అడుగుతున్నారు. కాని ఇక్కడ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించే నిమిత్తం తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మరొక్కసారి నేను మనవి చేసేదేమిటంటే, ఇందాక మన మిత్రులు గొడవ చేసింది కేవలం పబ్లిసిటీ కొరకు చేసిన గొడవే. ఓబిసిలు అంటే మాకే ప్రేమ ఉంది, అసలు బి.సి.ల కొరకే మేము పుట్టామనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. అలా కాకుండా చిత్తశుద్ధితో మీరు రండి. ఈ రోజు ప్రభుత్వం చేసింది. యు.పి.ఏ. ప్రభుత్వం ఈ రోజు కోటా ఇచ్చింది. ఈరోజు మీరు కేవలం మొసలి కన్నీరు కారిస్తే సరిపోదు. సభా మర్యాద పాటించకుండా, ఛైర్‌ను ధిక్కరించే కార్యక్రమానికి పాల్పడటం చాలా దురదృష్టకరమైన సంఘటన. నాగేశ్వర్‌గారు, చుక్కా రామయ్య వంటి పెద్దలు అప్పీలు చేసినా, వినలేదు. సరే నేను తిరిగి దాంట్లో పోను. ఏది

ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళ్లుతున్నది. అందులో భాగంగా భూయజ్ఞ కార్యక్రమం కూడా ఒకటి. వారు ఈవేళ 1300 ఎకరాల భూమిని పేదలకు పంచారు. ఈవేళ పిల్లికి బిచ్చం కూడా పెట్టని పరిస్థితుల్లో , ఎకరం ఇవ్వాలన్నా ఆలోచించే పరిస్థితుల్లో , వేల కోట్ల రూ.ల ఆస్థులు ఉన్న వ్యక్తులు కూడా తమ భూముల్ని పంచడానికి ముందుకు రాని పరిస్థితుల్లో , ఇవ్వాళ ల్యాండ్ అసైన్‌మెంట్ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ కూడా తీసుకుని వచ్చి, ఇందిరా ప్రభ కార్యక్రమం ద్వారా 1300 ఎకరాల భూమిని ఇవ్వడానికి ముందుకు వచ్చిన మన ప్రజా ముఖ్యమంత్రిగారి యొక్క చర్యను నిజంగా ఈ సభ ద్వారా వారికి అభినందనలు తెలియచేస్తున్నాను.....

(కాంగ్రెస్ పక్ష సభ్యులు హర్షధ్వానాలు తెలియచేశారు)

భూములు లేని పేద వాళ్లందరికీ ఇందిరా ప్రభ కార్యక్రమం ద్వారా భూములు కల్గిన వారందరూ స్వాధీనం చేయవలసిందిగా ఇంతకు ముందే మిత్రులు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. ఏదేమైనా సరే ఈర్ష్యతో అందరూ ఒకటై, ఈ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని రావాలనే ఏకైక లక్ష్యంతో targetted గా ఇన్‌ఫర్మేషన్ వ్యవస్థలు, శక్తులు, వ్యక్తులు తమ ప్రసార మాధ్యమాల ద్వారా తప్పుడు స్టోరీలు పెట్టి అపవాదు పాల్జేయాలని చూస్తున్నారు. ఇంతకు ముందే వారు చెప్పినట్లుగా చిత్తశుద్ధితో పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే శ్రీరామ రక్ష, వాళ్లే దేవుళ్లు. వారి పరిపాలనలో మూడు తుఫానులు, ఆరు వర్షాలుగా, అంటే మంచి ఉద్దేశ్యంతో చెపుతున్నాను, రాష్ట్రం సశ్యశ్యామలంగా ఉన్న పరిస్థితులు ఉంటే, గత ప్రభుత్వ హయాంలో మూడు కరవులు ఆరు అతి పెద్ద తుఫాన్లుగా, ......

(శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ నుండి సూచన)

దానికి కొంచెం సవరణ చేస్తున్నాను. గొడ్డు వచ్చిన వేళ , బిడ్డ వచ్చిన వేళ అన్నట్లు, గతంలో ఉన్న పరిస్థితుల్ని, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్ని ప్రజలు చూస్తున్నారు. ఏది ఏమైనా ప్రజలే దేవుళ్లు, న్యాయ నిర్ణేతలు కాబట్టి, ప్రజా కార్యక్రమాల్లో ప్రజా ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేయడంలో ముందుకు పోతున్నది.

రోశయ్యగారి మాధ్యమం నుండి ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా అనేక సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. సంక్షేమ శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. నీటి నిర్వహణ అంత సక్రమంగా లేదు. కాబట్టి నీటి నిర్వహణ కొరకు చెక్ కమిటీలు పెట్టండి. అనేక హాస్టళ్లో నీటి కాలుష్యం, ఆహార కాలుష్యం జరుగుతున్నది. ఇటీవలే కొన్ని చోట్ల జరిగాయి. వాటి మీద తగు చర్యలు తీసుకోవాలి. స్కాలర్‌షిప్పుల కేటాయింపుల్ని గణనీయంగా పెంచింది ఈ ప్రభుత్వం. ఎన్ఎస్‌యూఐ బ్యాంక్ గ్రౌండ్‌తో నేను వచ్చాను. యూత్ కాంగ్రెస్ నేపథ్యంతో వచ్చిన వాడిని. కాబట్టి విద్యార్థి కమ్యూనిటీ తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతాభివందనాలు తెలియచేస్తున్నాను. మరొక్కసారి, 27 శాతం ఓబిసి కోటా ఏదయితే ఉందో, కోర్టు నిర్ణయం వల్ల దాన్ని అమలు చేయడంలో ఇబ్బంది ఉన్నట్లయితే, అవసరమైతే మరొక్కసారి పార్లమెంట్‌లో అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చే అవకాశం ఉంటే, దాని గురించి ఆలోచించాలని కోరుకుంటున్నాను.

ఎక్కువ సమయం తీసుకోకుండా ఈ చట్ట సభలో మొట్టమొదటిసారిగా ఉపన్యాసం ఇవ్వడానికి అవకాశం కల్గించిన ప్రతి ఒక్కరికి నేను కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సత్యనారాయణరావుగారి ప్రోద్బలంతో ఆరోజున ఎన్.ఎస్.యూ.ఐ.లో చేరి, మరి ఈ రోజు ఈ చట్ట సభలో కూర్చొనే అవకాశం కల్పించిన

రాజశేఖర్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అదే విధంగా మీరందరూ ఈ చట్ట సభకు ఎన్నికయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. శాసనమండలి ఎప్పటికీ ఉంటుంది. ఈ విషయాన్ని బయట ఉన్న వారికి కూడా తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ ముగిస్తున్నాను. జైహింద్.

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 a.m. on Monday, the 09th April 2007.

(The House then adjourned at 1.35 p.m. to meet again at 10.00 a.m. on Monday, the 09th April, 2007)